




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 187 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ గురువారం 13 మార్చి 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :187 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA THU 13 MARCH 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


# ఎప్పుడూ మహిళల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని లక్ష్యమన్న సీఎం
- డ్వాక్రా మహిళలకు రూ.65 వేల కోట్ల రుణాలు అందిస్తామని వెల్లడి
- మహిళా భద్రతకు శక్తి యాప్, 164 శక్తి టీమ్స్ ఏర్పాటు చేస్తున్నట్టు వివరణ



పెన్ పవర్ డెస్క్:మహిళా సాధికారతతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యమని... టీడీపీది, మహిళలది అన్నాచెల్లెళ్ల బంధం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శాసనసభలో మహిళా సాధికారతపై ఆయన మాట్లాడుతూ, టీడీపీ ఆవిర్భావం నుంచే మహిళాభ్యున్నతికి కృషి జరిగిందని, నిన్న, నేడు, రేపు ఎల్లప్పుడూ వారి అభివృద్ధికి కట్టుబడి ఉంటామని ఉద్ఘాటించారు. గతంలో ఎన్టీఆర్ మహిళలకు ఆస్తి హక్కు కల్పించారని, తాను డ్వాక్రా సంఘాలను స్థాపించి వారి ఆర్థికాభివృద్ధికి బాటలు వేశామని చంద్రబాబు గుర్తు చేశారు. రానున్న సంవత్సరంలో లక్షా 75 వేల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ప్రపంచం నాగరికత వైపు పయనిస్తున్నా, నేటికీ మహిళలపై వివక్ష కొనసాగడం బాధాకరమని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళాభ్యున్నతికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆదర్శంగా నిలవాలని, రాజకీయాల్లో ప్రజలకు జవాబుదారీగా ఉండాలని సూచించారు.అమరావతి నేడు నిలబడి ఉందంటే అది మహిళలు చూపిన చొరవ వల్లే సాధ్యమైందని చంద్రబాబు అన్నారు. 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాల భూమిని రాజధాని కోసం స్వచ్ఛందంగా ఇచ్చారని గుర్తు చేశారు. మూడు రాజధానుల పేరుతో గత ప్రభుత్వం మూడు ముక్కలాట ఆడిందని, అమరావతి కోసం భూములిచ్చిన రైతులను అవహేళన చేసిందని విమర్శించారు. ఐదేళ్లపాటు అమరావతి మహిళలు వీరవనితల్లా పోరాడారని, వారి ఇళ్లపై డ్రోన్‌లు ఎగరవేసి పైశాచికానందం పొందారని ధ్వజమెత్తారు.మహిళలను విద్యాపరంగా ప్రోత్సహించేందుకు ఎన్టీఆర్ 1983లో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశారని, ప్రతి కిలోమీటరుకు ప్రాథమిక పాఠశాల, ప్రతి మూడు కిలోమీటర్లకు అప్పర్ ప్రైమరీ, ప్రతి ఐదు కిలోమీటర్లకు హైస్కూల్, మండలానికి ఒక జూనియర్ కాలేజీ, ప్రతి డివిజన్‌కు ఇంజినీరింగ్ కాలేజీ, ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశామని చంద్రబాబు వివరించారు. 1995లో తాను ముఖ్యమంత్రి అయ్యాక విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు పెట్టాలని నిర్ణయించానని గుర్తు చేశారు. ఆడపిల్ల పుడితే మహాలక్ష్మిగా భావించి రూ.5 వేలు బ్యాంకులో డిపాజిట్ చేసి,

వివరాలు 2లో..

## చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి పోలీసుల నోటీసులు



- ఎన్నికల సమయంలో కోడ్ ఉల్లంఘన కేసులు
- యర్రగొండపాలెం ఆర్వో శ్రీలేఖను బెదిరించిన కేసు కూడా
- ఒంగోలు వైసీపీ కార్యాలయంలో నోటీసులు అందించిన పోలీసులు

పెన్ పవర్ డెస్క్:వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఎన్నికల సమయంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని ఐదు కేసులు నమోదయ్యాయి. ఈ కేసులకు సంబంధించి చెవిరెడ్డికి నోటీసులు ఇచ్చారు. 2024 ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంట్

వివరాలు 2లో..

## ప్రతి కార్యకర్తకి అండగా ఉంటా

### వైసీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జగన్

- కన్నుమూసి తెరిచేలోగా ఏడాది గడిచిపోయిందన్న జగన్
- ప్రతిపక్షంలో కూర్చోవడం వైసీపీకి కొత్తకాదని వ్యాఖ్య
- ప్రజల గొంతుకగా వైసీపీ పోరాడుతుందన్న జగన్



పెన్ పవర్ డెస్క్:కన్నుమూసి తెరిచేలోగా ఏడాది సమయం గడిచిపోయిందని... మరో మూడు, నాలుగేళ్లు గడిస్తే మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ అధినేత జగన్ అన్నారు. ప్రతిపక్షంలో కూర్చోవడం వైసీపీకి కొత్తకాదని... గతంలో పదేళ్లు ప్రతిపక్షంలో ఉన్నామని తెలిపారు. వైసీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జెండాను జగన్ ఆవిష్కరించారు. అనంతరం పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజల కష్టాల నుంచి పుట్టిన పార్టీ వైసీపీ అని జగన్ అన్నారు. వైసీపీ ఆవిర్భవించి 15 ఏళ్లు అవుతోందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాలను అక్కున చేర్చుకున్నామని చెప్పారు. వైసీపీ చెప్పిందంటే... తప్పకుండా చేస్తుందనే నమ్మకం ప్రజల్లో ఉందని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని విమర్శించారు. ప్రజల గొంతుకగా వైసీపీ పోరాడుతుందని చెప్పారు. వసతి దీవెనకు ఏడాదికి రూ. 1,100 కోట్లు, ఫీజు రీయింబర్స్ మెంట్ కు రూ. 2,800 కోట్లు కావాలని... అయితే కూటమి ప్రభుత్వం గత ఏడాది కేవలం

వివరాలు 2లో..

## మే నుంచి 'తల్లికి వందనం'.. ఎంతమంది పిల్లలున్నా అకౌంట్లోకి డబ్బులు




పెన్ పవర్ డెస్క్: 'తల్లికి వందనం' పథకం అమలుపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. మే నెలలో 'తల్లికి వందనం' ప్రారంభిస్తామని, ఎంతమంది పిల్లలున్నా పథకం వర్తిస్తుందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సంతాన ఉత్పత్తిని పెంచాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఎన్ని కాన్పులకైనా ప్రసూతి సెలవులు ఇస్తామని, ఈ నెలలో పీ4 విధానం ప్రారంభిస్తామని -తెలిపారు. పేదరికాన్ని తగ్గిస్తూ సమాజ నిర్మాణం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పుకొచ్చారు. డ్వాక్రా మహిళలను పారిశ్రామిక వేత్తలుగా చేస్తామని, మహిళల భద్రత కోసం శక్తి యాప్ తీసుకొచ్చామని ఏపీ సీఎం చంద్రబాబు గుర్తుచేశారు.

వివరాలు 2లో..

## మారిషస్ దేశ అత్యున్నత పురస్కారం అందుకున్న ప్రధాని మోదీ

- మారిషస్ లో ప్రధాని మోదీ పర్యటన
- అత్యున్నత జాతీయ పురస్కారం అందించి మోదీని గౌరవించిన మారిషస్ ప్రభుత్వం
- ఇది 140 కోట్ల మంది భారతీయులకు లభించిన గౌరవమన్న మోదీ



వివరాలు 2లో..

## ఏపీ హైకోర్టులో కొడాలి నానికి స్వల్ప ఊరట

- గత ప్రభుత్వం హయాంలో చంద్రబాబు, లోకేశ్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ నానిపై ఫిర్యాదు
- విశాఖ త్రీ టౌన్ పీఎస్ లో కేసు నమోదు
- కేసు కొట్టివేయాలంటూ హైకోర్టులో కొడాలి నాని క్వాష్ పిటిషన్
- విచారణ చేపట్టిన న్యాయస్థానం




పెన్ పవర్ డెస్క్:కూటమి ప్రభుత్వం వచ్చాక వివిధ కేసులు ఎదుర్కొంటున్న వైసీపీ నేతలు అరెస్ట్ భయంతో కోర్టులను ఆశ్రయిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు, నారా లోకేశ్ లపై సోషల్ మీడియాలో

వివరాలు 2లో..

## నన్ను ఎంతో అవమానించారు... కష్టపెట్టారు... వారిని పక్కన పెట్టకపోతే జగన్ కు భవిష్యత్తు ఉండదు



- చుట్టూ ఉన్న కోటరీతో జగన్ నష్టపోతున్నారన్న విజయసాయిరెడ్డి
- మళ్లీ వైసీపీలో చేరనని స్పష్టీకరణ
- విరిగిన మనసు మళ్లీ అతుక్కోదని వ్యాఖ్య
- వైసీపీలోనే ఉండాలని జగన్ కోరినా ఒప్పుకోలేదన్న విజయసాయి
- జగన్ బాగుండాలనే తాను కోరుకుంటున్నానని వ్యాఖ్య

వివరాలు 2లో..

## మోహన్ బాబు గురించి వస్తున్న వార్తల్లో నిజం లేదు

### సినీ నటి సౌందర్య భర్త

- సౌందర్య ఆస్తులను మోహన్ బాబు స్వాధీనం చేసుకోలేదన్న రఘు
- తమ మధ్య ఎలాంటి ఆస్తి లావాదేవీలు లేవని వెల్లడి
- ఇప్పటికీ ఆయనతో తమకు మంచి స్నేహం ఉందని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:సినీ నటి సౌందర్యకు సంబంధించి నటుడు మోహన్ బాబుపై పలు వార్తలు ఇటీవలి కాలంలో తెరపైకి వస్తున్నాయి. సౌందర్య మరణం ప్రమాదవశాత్తు జరిగింది కాదని... ఆమెను పక్కాగా ప్లాన్ చేసి చంపేశారంటూ ఖమ్మం జిల్లాకు చెందిన ఒక వ్యక్తి ఇటీవల నిరసనకు దిగారు. మోహన్ బాబుపై సంచలన

వివరాలు 2లో..

## జనసేన ఆవిర్భావ సభకు నామకరణం చేసిన పవన్...

- మార్చి 14న జనసేన పార్టీ ఆవిర్భావ సభ
- పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ వద్ద సభ
- భారీ ఏర్పాట్లు చేస్తున్న జనసేన




పెన్ పవర్ డెస్క్:ఈ నెల 14న జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభకు 'జయకేతనం' అని పార్టీ అధినేత పవన్ కల్యాణ్ నామకరణం చేశారు. ఈ విషయాన్ని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడ వద్ద జనసేన పార్టీ నిర్వహిస్తున్న 'జయకేతనం' సభ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని

వివరాలు 2లో..

## టీచర్లకు ఇక యాప్ ల భారం ఉండదు

- ఉపాధ్యాయులపై కేసుల ఎత్తివేతకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని వెల్లడి
- 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారన్న లోకేశ్
- జీవో 117 రద్దుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పష్టీకరణ
- ఏప్రిల్ 24 తరువాత కొత్త ఫీజు రీయింబర్స్ మెంట్ విధానం అమలు



పెన్ పవర్ డెస్క్:రాష్ట్ర విద్యా వ్యవస్థలో సంస్కరణలపై శాసనమండలిలో స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ చర్చలో భాగంగా విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సమాధానమిచ్చారు. ఇకపై ఏపీలో టీచర్లకు యాప్ ల భారం ఉండదని

వివరాలు 2లో..

## ఏపీ హైకోర్టులో పోసానికి ఎదురుదెబ్బ




- పోసానిపై సీఐడీ పీటీ వారెంట్
- పీటీ వారెంట్ కొట్టేయాలంటూ హైకోర్టులో పోసాని లంచ్ మోషన్ పిటిషన్
- పోసాని లంచ్ మోషన్ పిటిషన్ కొట్టివేసిన న్యాయస్థానం

వివరాలు 2లో..

## తెలంగాణలో మండే ఎండలు... అవసరం అయితేనే జనం బయటకు రండి..!



పెన్ పవర్ డెస్క్: మార్చి 13 నుంచి తెలంగాణలో ఎండలు కాక పుట్టించనున్నాయి. వేడి గాలులతో, వడగాల్పులతో వాతావరణం మార్చిలోనే మే నెల ఎండలను తలపించనుంది. హైదరాబాద్ నగరంలో పగటి పూట ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల నుంచి 41 డిగ్రీల వరకూ నమోదు కానున్నాయి. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి, యాదాద్రి, మెదక్, సిద్దిపేట్, సిరిసిల్ల, కామారెడ్డి, జనగామ, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట

వివరాలు 2లో..

# జనసేన ఆవిర్భావ సభకు నామకరణం చేసిన పవన్...

- మొదటి పేజి తరువాయి

నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి జనసైనికులు, వీర మహిళలు తరలిరానున్నారని... ఇతర రాష్ట్రాల నుంచి కూడా జనసైనికులు, ముఖ్యంగా తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడుల నుంచి సైతం పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జరిగే ఈ సభ స్థానిక చరిత్ర, సంస్కృతికి అద్దం పట్టేలా ఉంటుందని మనోహర్ తెలిపారు. ఈ ప్రాంతానికి విశేష సేవలందించిన మహానుభావులను స్మరించుకునే విధంగా మూడు ముఖద్వారాలకు వారి పేర్లు పెట్టామని ఆయన వెల్లడించారు. తొలి ద్వారానికి పిఠాపురం మహారాజు శ్రీ రాజా సూర్యరావు బహదూర్ పేరు పెట్టామని తెలిపారు. ఆయన విద్యాభివృద్ధికి, సేవా కార్యక్రమాలకు ఎనలేని కృషి చేశారని వివరించారు. రెండవ ద్వారానికి రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులకు సహాయం చేసిన డొక్కా సీతమ్మ పేరు పెట్టామని వెల్లడించారు. ఇక మూడవ ద్వారానికి విద్యాసంస్థలు స్థాపించి చరిత్ర సృష్టించిన మల్లాది సత్యలింగం నాయకర్ పేరు పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ ముగ్గురు మహానుభావులు ఆయా ప్రాంతాలకు చేసిన సేవలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తిని భావితరాలకు అందించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు మనోహర్ పేర్కొన్నారు. భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు జనసేనకు అఖండ విజయాన్ని అందించారని మనోహర్ అన్నారు. పోటీ చేసిన ప్రతి స్థానంలో జనసేన విజయం సాధించిందని, ఇది జనసైనికులు, వీర మహిళలు, నాయకుల నిస్వార్థ సేవలకు ఫలితమని ఆయన కొనియాడారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని, పవన్ కళ్యాణ్ గారికి కృతజ్ఞతలు తెలుపుతూ, పిఠాపురం ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసేందుకు ఈ సభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మార్చి 14న జరిగే ఈ సభలో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఉంటాయని ఆయన వివరించారు.

## ఎడిటర్ వ్యూ

# సురక్షిత మంచినీరు ఎండమావేనా

భూమి మీద వృక్షాలు, జంతువులు మానవాళి మనుగడకు, వాటి పెరుగుదలకు గాలి తరువాత ముఖ్యమైనది నీరు. ఇది ప్రకృతి సమస్త జీవులకు ప్రసాదించిన ఒక అపురూపమైన పదార్థం. ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు నీరు ప్రాణాధారం. తొలి జీవిపుట్టుక నీటితోనే జరిగింది. తాగునీరు అరుదైన వస్తువుగా మారింది. గ్రామాల్లో, పట్టణాల్లో నివసించే కోట్లాది ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేసే ప్రక్రియ సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నాయి పలు దేశాలు. అధిక జనాభా కలిగిన భారతదేశం కూడా స్వచ్ఛమైన తాగు నీరు అందించలేకపోవడంతో అతిపెద్ద సమస్యగా రూపుదాల్చింది.దేశంలోని 80% జనాభా మంచినీళ్ల రూపంలో విషం తాగుతున్నారు. ఆ విషయాన్ని ఇండియన్ పార్లమెంట్ సాక్షిగా బయటపెట్టారు. దిగ్భ్రాంతి కలిగించేలా రాజ్యసభ చెప్పిన లెక్కల ప్రకారం దాదాపు భారతదేశ జనాభా విషపూరిత మంచినీళు తాగుతున్నారు. అన్ని రాష్ట్రాల్లోని భూగర్భ జలాల్లో విషపూరిత లోహాలు అధికంగా ఉన్నట్లు వెల్లడించింది. దేశజనాభాలో 80 శాతానికి పైగా ప్రజలు భూమినుండి నీటిని పొందుతున్నారు. భూగర్భ జలాల్లో ప్రమాదకర లోహాలు నిర్దేశిత ప్రమాణాన్ని మించి ఉన్న నీళ్లను తాగుతున్నారని జల్‌శక్తి మంత్రిత్వ శాఖ చెబుతోంది. తాగునీటి వనరులు కలుషితమై ఉన్న నివాస ప్రాంతాల సంఖ్యను రాజ్యసభ బయటపెట్టింది.ఆ నివేదిక ప్రకారం 671 ప్రాంతాలు ఫ్లోరైడ్, 814 ప్రాంతాలు ఆర్సెనిక్, 14,079 ప్రాంతాలు ఇనుము, 9,930 ప్రాంతాలు లవణీయత, 517 ప్రాంతాలు నైట్రేట్, 111 ప్రాంతాలు భారీ లోహాలతోఉన్న భూగర్భజలాలు ఉన్నాయని వివరించింది. భూగర్భ జలాల్లోని విషం నగరాల కంటే గ్రామాలలో చాలా తీవ్రంగా ఉంది. గ్రామాల్లో తాగునీటికి ప్రధాన వనరులు. చేతి పంపులు, బావులు, నదులు లేదా చెరువులు. సాధారణంగా గ్రామాల్లో ఈ నీటిని శుభ్రం చేయడానికి మార్గంలేదు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు విషపూరితమైన నీటిని తాగాల్సి వస్తోందని రాజ్యసభ వెల్లడించింది. ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్‌ను ఆగస్టు 2019లో ప్రారంభించినట్లు లోక్‌సభకు తెలిపింది. దీని కింద 2024 నాటికి ప్రతి గ్రామీణ ఇంటికి కుళాయిల ద్వారా తాగునీరు సరఫరా చేయాలి. ప్రభుత్వం ఇచ్చిన డేటా ప్రకారం ఇప్పటివరకు 9.81 కోట్ల కుటుంబాలకు కుళాయి నీటిని సరఫరా చేస్తున్నారు. ఇది కాకుండా, అమృత్ 2.0 పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 2021లో ప్రారంభించింది. దీనికింద వచ్చే 5 సంవత్సరాలలో అంటే 2026 నాటికి అన్ని నగరాలకు కుళాయి నీటిని సరఫరా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారని రాజ్యసభ వేదికగా ప్రభుత్వం చెబుతోంది. నీరు రాష్ట్రానికి సంబంధించిన అంశమని, ప్రజలకు తాగునీరు అందించాల్సిన బాధ్యత రాష్ట్రాలదేనని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు వేదికగా తెలపడం గమనార్హం. అయితే కేంద్ర ప్రభుత్వం కూడా స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు అనేక పథకాలు అమలు చేస్తోందని వివరించింది.దేశవ్యాప్తంగా జనాభా తాగుతున్న విషపూరిత మంచి నీళ్ల గురించి రాజ్యసభ వేదికగా కేంద్రం చెప్పిన అంశాలు: 25 రాష్ట్రాల్లోని 209 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో లీటరుకు 0.01 మి.గ్రా కంటే ఎక్కువ ఆర్సెనిక్ ఉంటుంది. 29 రాష్ట్రాల్లోని 491 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో ఐరన్ లీటరుకు 1 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 11 రాష్ట్రాల్లోని 29 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో కాడ్మియం లీటరుకు 0.003 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 16 రాష్ట్రాల్లోని 62 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో క్రోమియం లీటరుకు 0.05 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 18 రాష్ట్రాల్లోని 152 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో యురేనియం లీటరుకు 0.03 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. ఒక వ్యక్తి ప్రతిరోజూ సగటున 3 లీటర్ల నీరు తాగుతాడని సాధారణంగా నమ్ముతారు. ప్రభుత్వ పత్రాల ప్రకారం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ కనీసం 2 లీటర్ల నీరు తాగాలి. మీరు ప్రతిరోజూ 2 లీటర్ల నీరు తాగితే, కొంత మొత్తంలో విషం శరీరంలోకి ప్రవేశిస్తుంది. భూగర్భ జలాల్లోని ఆర్సెనిక్, ఇనుము, సీసం, కాడ్మియం, క్రోమియం, యురేనియం నిర్దేశిత ప్రమాణం కంటే ఎక్కువగా ఉండటం వల్ల మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. అధిక ఆర్సెనిక్ అంటే చర్మవ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అధిక ఇనుము అల్జీమర్స్, పార్కిన్సన్స్ వంటి నాడీ వ్యవస్థకు సంబంధించిన వ్యాధులను సూచిస్తుంది. నీటిలో అధిక మొత్తంలో సీసం మన నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. అధిక స్థాయి కాడ్మియం మూత్రపిండాల వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుందిఅధిక మొత్తంలో క్రోమియం చిన్న ప్రేగులలో వ్యాపించే హైపర్ప్లాసియాకు కారణమవుతుంది, ఇది కణితుల ప్రమాదాన్ని పెంచుతుంది. తాగే నీటిలో యురేనియం అధికంగా ఉండటం వల్ల కిడ్నీవ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. మొత్తం మీద విషపూరిత మంచినీళ్లు తాగుతూ దేశజనాభా అనారోగ్యానికి గురవుతున్నారు. ఫలితంగా అనారోగ్య భారత్ దిశగా పాలకులు దేశాన్ని తీసుకెళుతున్న పరిస్థితి నెలకొంది. అరవై శాతం దేశజనాభా నీళ్లు లేక నానాయాతనలు పడుతున్నారని, ప్యూరిఫైడ్ వాటర్ అందక ఏటా దాదాపు రెండు లక్షల మంది చనిపోతున్నారని గతంలో నీతిఆయోగ్ వెల్లడించింది. 2030 నాటికి ఇప్పుడు ఉన్న నీటికి రెండింతల డిమాండ్ అవసరమవుతుందని అంచనా వేసింది.2030 నాటికి దేశ జనాభాలో 40 శాతం మందికి గొంతు తడుపుకోవడానికి నీళ్లే దొరకని పరిస్థితి వస్తుందని 'కాంపోజిట్ వాటర్ మేనేజ్‌మెంట్ ఇండెక్స్ (సిడబ్ల్యుఎంఐ)' రిపోర్ట్ కూడా గతంలో వెల్లడించింది. మూడేళ్ల క్రితం నాటి నివేదిక ప్రకారం నీళ్లకు సంబంధించి దేశం డేంజర్ జోన్‌లో ఉంది. ఈ సంక్షోభం నుంచి బయటపడటానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరింది. యుద్ధప్రాతిపదికన వాటర్ రిసోర్సెస్ మేనేజ్‌మెంట్‌ను పక్కాగా అమలు చేయాలని సూచించింది. మంచినీళ్లు దొరక్కపోవడంతో చాలా మంది కలుషిత నీళ్లనే తమకు తెలిసిన పద్ధతిలో శుద్ధి చేసుకుని తాగుతున్నారు. దీంతో ప్రతి ఏడాది రెండు లక్షల మంది కలుషిత నీళ్లు తాగి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. అడుగంటిపోతున్న గ్రౌండ్ వాటర్‌ను సిడబ్ల్యుఎంఐ సీరియస్‌గా తీసుకుంది. గ్రౌండ్ వాటర్‌ను అదే విధంగా వ్యవసాయానికి అవసరమైన నీళ్లను పెంచుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది.

# నన్ను ఎంతో అవమానించారు... కష్టపెట్టారు... వారిని పక్కన పెట్టకపోతే జగన్ కు భవిష్యత్తు ఉండదు

**పెన్ పవర్ డెస్క్:** కాకినాడ పోర్టు వాటాలను బలవంతంగా బదిలీ చేయించుకున్నారన్న కేసులో నిందితుడిగా ఉన్న మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి సీఐడీ విచారణ ముగిసింది. విచారణ అనంతరం ఆయన మీడియాలో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీలో ఎదగడానికి తనను కొందరు కిందకు లాగారని ఆయన అన్నారు. వైసీపీ అధినేత జగన్ చుట్టూ ఉన్న కోటరీ కారణంగా ఆయనకు తీవ్ర నష్టం జరుగుతోందని చెప్పారు. కోటరీ నుంచి బయటకు రాకపోతే జగన్ కు రాజకీయ భవిష్యత్తు ఉండదని అన్నారు.తన మనసులో జగన్ కు సుస్థిరమైన స్థానం ఉందని విజయసాయి చెప్పారు. జగన్ మనసులో మాత్రం తనకు స్థానం లేదని... అందుకే తాను పార్టీ నుంచి బయటకు వచ్చేశానని తెలిపారు. కోటరీ వల్లే తాను జగన్ కు దూరమయ్యానని చెప్పారు. కోటరీ మాటలు వినొద్దని జగన్ కు స్పష్టంగా చెప్పానని తెలిపారు. భవిష్యత్తుల్లో మళ్లీ వైసీపీలో చేరే అవకాశమే లేదని స్పష్టం చేశారు. విరిగిపోయిన మనసు మళ్లీ అతుక్కోదని అన్నారు. ఏ పార్టీలో చేరాలనేదానిపై తాను ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు.

నాయకుడు అనేవాడు చెప్పుడు మాటలు వినకూడదని విజయసాయి అన్నారు. చెప్పుడు మాటలు వింటే... ఆ నాయకుడే కాదు... ప్రజలు, పార్టీ కూడా నష్టపోకతప్పదని చెప్పారు. తనకు, జగన్ మధ్య కొందరు విభేదాలు సృష్టించారని తెలిపారు. కోటరీకి అనుకూలంగా ఉంటేనే జగన్ వద్దకు తీసుకెళతారని చెప్పారు. జగన్ వద్దకు ఎవరినైనా తీసుకెళ్లాలంటే... కోటరీకి లాభం చేకూర్చాల్సి ఉంటుందని తెలిపారు. జగన్ బాగుండాలనే పార్టీ నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా తాను కోరుకుంటున్నానని అన్నారు. కోటరీ నుంచి బయట పడకపోతే జగన్ భవిష్యత్తు కష్టంగా ఉంటుందని చెప్పారు. "సార్... మీ మనసులో నాకు స్థానం లేదు. మీ మనసులో స్థానం లేనప్పుడు నేను పార్టీలో ఉండలేను. ఎవరు నిజాలు చెబుతున్నారో... ఎవరు అబద్ధాలు చెబుతున్నారో అర్థం చేసుకోండి. కోటరీ నుంచి బయటపడండి" అని జగన్ తో తాను మాట్లాడినప్పుడు ఆయనకు స్పష్టంగా చెప్పానని విజయసాయి తెలిపారు. పార్టీలో తనకు ఎన్నో పదవులు ఇచ్చారని... దీన్ని తాను కాదనడంలేదని చెప్పారు. కానీ, తనను ఎన్నో విధాలుగా అవమానించారని, కష్టపెట్టారని... తన మనసు విరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో ఉండాలని జగన్ తనను కోరినప్పటికీ తాను ఒప్పుకోలేదని చెప్పారు.

# ఏపీ హైకోర్టులో పోసానికి ఎదురుదెబ్బ

**పెన్ పవర్ డెస్క్:** సీఐడీ పీటీ వారెంట్‌కు బ్రేక్ వేయాలన్న పోసాని కృష్ణమురళి ప్రయత్నం విఫలమైంది. ఆయన దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్ ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. సీఐడీ పీటీ వారెంట్ ను రద్దు చేయాలన్న ఆయన విజ్ఞప్తిని ఉన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. హైకోర్టు నిర్ణయంతో పోసాని తీవ్ర నిరాశకు గురయ్యారు. పోసానిని ఇప్పటికే పీటీ వారెంట్‌పై కర్నూలులో అదుపులోకి తీసుకున్నామని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు తెలియజేశారు. ఆయన్ని మంగళగిరి మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచేందుకు కర్నూలు నుంచి తీసుకువస్తున్నట్టు పీపీ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఇరువైపులా వాదనలు విన్న న్యాయమూర్తి పోసాని పిటిషన్‌ను కొట్టివేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

# మోహన్ బాబు గురించి వస్తున్న వార్తల్లో నిజం లేదు

- మొదటి పేజి తరువాయి

ఆరోపణలు చేశారు. దీనికి సంబంధించి ఫిర్యాదు కూడా చేశారు. హైదరాబాద్ జల్ పల్లిలో ఉన్న ఫామ్ హౌస్ ని కూడా తన అదుపులో ఉంచుకుని మోహన్ బాబు అనుభవిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సౌందర్య భర్త రఘు స్పందించారు. హైదరాబాద్ లోని ఒక ప్రాపర్టీ గురించి మోహన్ బాబు పేరును అనవసరంగా ప్రస్తావిస్తున్నారని రఘు చెప్పారు. ఆ వార్తలన్నీ అవాస్తవాలేనని అన్నారు. తన భార్య సౌందర్య ఆస్తులను మోహన్ బాబు చట్ట విరుద్ధంగా స్వాధీనం చేసుకోలేదని చెప్పారు. మోహన్ బాబుకు, తమకు మధ్య ఎలాంటి ఆస్తి లావాదేవీలు లేవని అన్నారు. తన భార్య, అత్త, బావమరిది ఆయనతో మంచిగా ఉండేవారని తెలిపారు. సౌందర్య మరణించిన తర్వాత కూడా... ఆయనతో తమకు మంచి స్నేహం ఉందని చెప్పారు. మోహన్ బాబుపై అసత్య వార్తలు వస్తున్న నేపథ్యంలోనే తాను అసలు విషయాలు ఏమిటో చెప్పాలనుకున్నానని తెలిపారు. ఇలాంటి తప్పుడు కథనాలను ప్రచురించవద్దని కోరారు. సాఫ్ట్ వేర్ ఇంజినీర్ గా పని చేస్తున్న రఘును 2003లో సౌందర్య పెళ్లి చేసుకున్నారు. 2004లో హెలికాప్టర్ ప్రమాదంలో ఆమె దుర్మరణం చెందారు. 2004 లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ తరపున సౌందర్య ప్రచారం చేశారు. ఎన్నికల ప్రచారం కోసం బెంగళూరు నుంచి కరీంనగర్ కు బయల్దేరిన వెంటనే హెలికాప్టర్ క్రాష్ అయింది. ఈ ప్రమాదంలో ఆమె సజీవదహనం అయ్యారు.

# ఎప్పుడూ మహిళల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- మొదటి పేజి తరువాయి

18 ఏళ్ల తర్వాత ఆ డబ్బులను కానుకగా ఇచ్చామని తెలిపారు. 8, 9, 10 తరగతి విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశామని, ప్రతిభా భారతికి స్పీకర్‌గా అవకాశం ఇచ్చి మహిళలందరినీ గౌరవించామని అన్నారు. ప్రస్తుతం దేశ రాష్ట్రపతి, ఆర్థిక మంత్రి మహిళలేనని, తమ ప్రభుత్వంలో ముగ్గురు మహిళా మంత్రులు ఉన్నారని, 175 ఎమ్మెల్యే స్థానాల్లో 21 మంది మహిళా ఎమ్మెల్యేలు ఉన్నారని పేర్కొన్నారు.ఎన్టీఆర్ 8 శాతంతో మొదలుపెట్టిన మహిళా రిజర్వేషన్లను తాను 33 శాతానికి చేర్చానని, ఇటీవల చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం లభించిందని చంద్రబాబు అన్నారు. రిజర్వేషన్లు అమలైతే చట్టసభకు 75 మంది మహిళా ఎమ్మెల్యేలు ఉంటారని తెలిపారు. కట్టెల పొయ్యిపై తన తల్లి పడుతున్న కష్టం చూసి దీపం పథకం తెచ్చానని, దేశంలో అత్యధికంగా 65 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఇచ్చామని, దీపం 2 కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు.

పసుపు కుంకుమ కింద ఒక్కో డ్వాక్రా మహిళకు రూ. 10 వేల చొప్పున రూ.9,689 అందించామని, స్త్రీ నిధి కింద రూ. 4,440 కోట్ల ఆర్థిక సాయం చేశామని గుర్తు చేశారు. తల్లిబిడ్డా ఎక్స్‌ప్రెస్, ఎన్టీఆర్ బేబీ కిట్స్, తల్లికి వందనం, అన్న అమృత హస్తం, బాలామృతం, బాలికలకు రక్ష, పెళ్లికానుక, గిరి గోరుముద్దలు, ఫుడ్ బాస్కెట్, మహిళలకు 11 రకాల ఉచిత వైద్య పరీక్షలు, మహిళల గౌరవాన్ని కాపాడేందుకు మరుగుదొడ్లు, సామూహిక శ్రీమంతాలు నిర్వహించామని తెలిపారు.

2014–2019 మధ్య డ్వాక్రా మహిళలకు రూ. 8,500 కోట్లు రుణమాఫీ చేశామని, ఈ 9 నెలల్లో 7,338 స్వయం సహాయక సంఘాలను, 18 జిల్లా అర్బన్ సమాఖ్యలను ఏర్పాటు చేశామని చంద్రబాబు అన్నారు. 4,91,221 మంది డ్వాక్రా గ్రూపులకు రూ.4,217 కోట్ల స్త్రీ నిధి రుణాలు ఇచ్చామని, బ్యాంకు లింకేజీ ద్వారా 51 లక్షల మందికి గ్రామీణ ప్రాంతాల్లో రూ.29,486 కోట్లు, పట్టణ ప్రాంతాల్లో రూ. ఒక లక్షా 4 వేల 578 కోట్లు, మెప్మా గ్రూపులకు రూ. 13,860 కోట్లు ఇచ్చామని చెప్పారు.

వచ్చే ఏడాదికి 15 వేల కోట్ల రుణాలు అందించడం లక్ష్యంగా పెట్టుకున్నామని, సెర్ప్ కింద డ్వాక్రాలో గ్రామీణ ప్రాంతాల్లో 8 లక్షల 48 వేల 497 సంఘాలు ఉండగా, వీటిలో 88 లక్షల 31 వేల 116 మంది సభ్యులు ఉన్నారని, వారంతా రూ. 33 వేల 942 కోట్లు రుణాలు తీసుకున్నారని, వచ్చే ఏడాదికి రూ. 50 వేల కోట్లు రుణాలు టార్గెట్ పెట్టుకున్నామని తెలిపారు. సఖి నివాస్ కింద 23 వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లు ఏర్పాటు చేశామని, 4,500మంది అందులో నివాసం ఉంటున్నారని, పబ్లిక్ ప్లేస్‌లలో 304 బేబీ ఫీడింగ్ సెంటర్లు ఏర్పాటు చేశామని, 5 లక్షల 544 మందికి బాల సంజీవని పథకం ద్వారా లబ్ధి చేకూరుస్తున్నామని చంద్రబాబు అన్నారు. ఎన్టీఆర్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ద్వారా కుట్టు మిషన్లు, బ్యూటీ థెరపీ, నర్సింగ్, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ట్రైనింగ్ ఇస్తున్నామని చెప్పారు.63 లక్షల 36 వేల 932 మందికి పెన్షన్లు ఇస్తుండగా, అందులో 50 శాతంపైగా మహిళలేనని తెలిపారు. 37 లక్షల 39 వేల 522 మంది మహిళలు పెన్షన్లు అందుకుంటున్నారని, ఒక్క మహిళలకే పెన్షన్ల కింద నెలకు రూ.1,543 కోట్లు ఖర్చు చేస్తున్నామని అన్నారు. లక్షా 77 వేల 523 మంది ఒంటరి మహిళలకు పెన్షన్లు ఇస్తున్నామని, గతంలో ఎవ్వరూ ఇలా ఇవ్వలేదని, భర్త చనిపోతే వితంతు పెన్షన్ అందేది కాదని, ఒంటరి మహిళలకు అండగా నిలబడాలనే ఉద్దేశంతో వితంతు పెన్షన్లు ప్రవేశపెట్టామని తెలిపారు.మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారుచేసేందుకు 24 సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నామని, వ్యవసాయ, వ్యవసాయేతర ఉత్పత్తులపై డ్వాక్రా మహిళలకు శిక్షణ ఇవ్వడానికి ఒప్పందం జరిగిందని, అమూల్ వలే మహిళలు తయారుచేసే ఉత్పత్తులకు ఒక బ్రాండ్ తీసుకొచ్చి ప్రమోట్ చేస్తే అంతర్జాతీయంగా మంచి పేరు వస్తుందని చంద్రబాబు అన్నారు. మన ఆడబిడ్డలు తయారుచేసే ఉత్పత్తులు ప్రపంచంలోని అన్ని మార్కెట్లలో పెడతామని, బనానా ఫైబర్ తో బ్యాగులు, శారీస్, బొమ్మలు తయారు చేస్తున్నారని, గుర్రపు డెక్కతో కూడా బ్యాగులు తయారు చేస్తూ సంపద సృష్టిస్తున్నారని తెలిపారు.ర్యాపిడోతో ఒప్పందం చేసుకున్నామని, వెయ్యి ఎలక్ట్రిక్ వాహనాలను మహిళలే నడపనున్నారని, దీని ద్వారా మహిళలకు అదనపు ఆదాయం వస్తుందని, హెూమ్ ట్రయాంగిల్ యాప్ ద్వారా మహిళలకు ఆన్ లైన్ ట్రైనింగ్ ఇప్పిస్తామని, నేషనల్ అప్రెన్ షిప్ స్కీమ్ కింద 25 వేలమందికి ఎంపిక చేసి శిక్షణ ఇప్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, అలీప్ సంస్థ విజయవాడ, అనాకపల్లి, కుప్పంలో ఇండస్ట్రియల్ పార్క్ పెట్టనున్నారని, లక్షా 50 వేల మందికి కుట్టుమిషన్లు ఇప్పిస్తున్నామని అన్నారు.చివరగా, మహిళా భద్రత, హక్కులు, గౌరవానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, మారుమూల పల్లెలో ఉండే ఆడబిడ్డ పట్టణాలకు వచ్చి గౌరవంగా ఉద్యోగం చేసుకునేలా చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

# టీచర్లకు ఇక యాప్ ల భారం ఉండదు

- మొదటి పేజి తరువాయి

స్పష్టం చేశారు. ఉధ్యాయులపై గతంలో పెట్టిన కేసులను ఎత్తివేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం విద్యాశాఖను నిర్లక్ష్యం చేసిందని, దాని ఫలితంగానే విద్యార్థులు నైపుణ్యాలను కోల్పోయారని ఆరోపించారు. ప్రస్తుతం ఉన్న సమస్యలను పరిష్కరించి, రాబోయే నాలుగేళ్లలో విద్యావ్యవస్థను గాడిలో పెట్టడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని, దీనికి ప్రధాన కారణం జీవో 117 అని లోకేశ్ పేర్కొన్నారు. ఈ జీవో కారణంగానే అనేక పాఠశాలలు మూతపడ్డాయని, సింగిల్ టీచర్ పాఠశాలల సంఖ్య పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, గత ప్రభుత్వం రికార్డులను తారుమారు చేసిందని, డ్రాప్ బాక్స్ వ్యవస్థ ద్వారా లక్షల మంది విద్యార్థుల వివరాలను తప్పుగా చూపించారని ఆరోపించారు. దీనివల్ల డ్రాపౌట్ రేటు 12.5%కి పెరిగిందని తెలిపారు. నాడు-నేడు కార్యక్రమం కింద చేపట్టిన పనులకు నిధులు విడుదల చేస్తామని, పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. ఆక్స్ ఫర్డ్ డిక్షనరీ, నోట్ బుక్స్, చిక్కీలు, గుడ్లు వంటి వాటిపై గత ప్రభుత్వం నాయకుల ఫోటోలు వేసుకుందని విమర్శించారు. ప్రస్తుతం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో స్కూల్ కిట్లు అందిస్తున్నామని, వాటిపై ఎలాంటి రాజకీయ రంగులు, నాయకుల ఫోటోలు ఉండవని స్పష్టం చేశారు. పాఠశాలల్లో పిల్లల పుస్తకాల బరువు తగ్గించడానికి చర్యలు తీసుకుంటున్నామని, సెమిస్టర్ విధానంలో మొదటి సెమిస్టర్ కు రెండు పుస్తకాలు, రెండో సెమిస్టర్ కు రెండు పుస్తకాలు చొప్పున అందిస్తామని తెలిపారు. సీబీఎస్ఈ విధానాన్ని అమలు చేయడానికి ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తామని వెల్లడించారు. టోఫెల్ విధానం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని, ఐబీ స్కూల్స్ కోసం గత ప్రభుత్వం రూ.5 కోట్లు వృథా చేసిందని ఆరోపించారు. ఉన్నత విద్యారంగంలోనూ సంస్కరణలు తీసుకురావడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని లోకేశ్ పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 3,282 పోస్టులను భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, త్వరలోనే రిక్రూట్ మెంట్ ప్రక్రియను ప్రారంభిస్తామని తెలిపారు. విశ్వవిద్యాలయాలకు ఒక యూనిఫైడ్ చట్టం తీసుకువస్తామని, తద్వారా వాటి కార్యకలాపాల్లో మరింత పారదర్శకత ఉంటుందని చెప్పారు. నూతన విద్యా విధానంలో భాగంగా డీప్ టెక్ యూనివర్సిటీ, ఇండియన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్, స్పోర్ట్స్ యూనివర్సిటీలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. చివరగా, విద్యావ్యవస్థలో మార్పులు తీసుకురావడానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు అందరూ సహకరించాలని మంత్రి లోకేశ్ కోరారు.

# చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి పోలీసుల నోటీసులు

- మొదటి పేజి తరువాయి

స్థానం నుంచి చెవిరెడ్డి పోటీ చేశారు.

ఎన్నికల సమయంలో ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని ఎర్రగొండపాలెంలో మూడు కేసులు, పెద్దారవీడు, దోర్నాలలో ఒక్కొక్క కేసు నమోదయ్యాయి. ఒంగోలు వైసీపీ కార్యాలయంలో చెవిరెడ్డికి పోలీసులు నోటీసులు అందించారు. ఈ కేసుల్లో యర్రగొండపాలెం ఆర్వో శ్రీలేఖను బెదిరించిన కేసు కూడా ఉంది.

# మే నుంచి 'తల్లికి వందనం'.. ఎంతమంది పిల్లలున్నా అకౌంట్లోకి డబ్బులు

- మొదటి పేజి తరువాయి

2024 ఏపీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో బాబు ష్యూరిటీ–భవిష్యత్తు గ్యారెంటీ పేరుతో బాబు సూపర్ 6ను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ 'తల్లికి వందనం' పథకం కూడా సూపర్ సిక్స్?లో ఒకటి కావడం గమనార్హం. ఈ పథకం ఇప్పటికీ అమలు చేయకపోవడంపై కూటమి ప్రభుత్వంపై వైసీపీ తీవ్ర విమర్శలు చేసింది. విద్యార్థుల తల్లులను బాబు ప్రభుత్వం మోసం చేసిందని, బూటకపు హామీలతో కూటమి పార్టీలు అధికారం దక్కించుకున్నాయని వైసీపీ నుంచి విమర్శలు వ్యక్తమయ్యాయి.

మే నెలలో 'తల్లికి వందనం' ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించడంతో అమలుపై ఏపీ రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతూ ఉంటే.. అంతమంది పిల్లలకు సంవత్సరానికి తలో రూ.15 వేలు ఇస్తామని బాబు సూపర్ సిక్స్?లో ప్రముఖంగా ప్రస్తావించిన సంగతి తెలిసిందే. ఏపీలో కూటమి అధికారంలోకి రావడంలో ఈ హామీ కూడా కీలక పాత్ర పోషించింది.

## మారిషస్ దేశ అత్యున్నత పురస్కారం

# అందుకున్న ప్రధాని మోదీ

**పెన్ పవర్ డెస్క్:** ప్రధాని నరేంద్ర మోదీ మారిషస్ పర్యటన కొనసాగుతోంది. మోదీకి మారిషస్ దేశ అత్యున్నత జాతీయ పురస్కారం ప్రదానం చేశారు. ఈ విశిష్ట పురస్కారాన్ని తాను వినమ్రంగా స్వీకరిస్తున్నానని, మారిషస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని మోదీ పేర్కొన్నారు. మారిషస్ సోదర సోదరీమణులందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అంటూ సందేశం ఇచ్చారు. ఇది నా ఒక్కడికి లభించిన పురస్కారంగా భావించడంలేదని, 140 కోట్ల మంది భారతీయులకు లభించిన గౌరవంగా భావిస్తున్నానని మోదీ పేర్కొన్నారు. కాగా, మారిషస్ రాజధాని పోర్ట్ లూయిస్ లో మోదీకి నిన్న ఘన స్వాగతం లభించింది. మారిషస్ ప్రధాని నవీన్ రామ్ గులామ్ స్వయంగా ఎయిర్ పోర్టుకు వచ్చి భారత ప్రధానికి స్వాగతం పలకడం విశేషం.

# ప్రతి కార్యకర్తకి అండగా ఉంటా

- మొదటి పేజి తరువాయి

రూ. 700 కోట్లు విడుదల చేసి చేతులు దులుపుకుందని మండిపడ్డారు. పిల్లలకు కేటాయింపులు చేయాల్సింది పోయి వారిని ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో ఏ పార్టీ చేయనంత సంక్షేమం, అభివృద్ధిని వైసీపీ ప్రభుత్వం అందించిందని అన్నారు. ఈరోజు నిర్వహిస్తున్న పోరుబాటలో పాల్గొంటున్న యువత, వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని చెప్పారు. ఇన్నేళ్లుగా వైసీపీతో కలిసి నడుస్తున్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# ఏపీ హైకోర్టులో కొడాలి నానికి స్వల్ప ఊరట

- మొదటి పేజి తరువాయి

అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఫిర్యాదు మేరకు గత నవంబరులో మాజీ ఎమ్మెల్యే కొడాలి నానిపై విశాఖ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. అయితే, ఈ కేసును కొట్టి వేయాలంటూ కొడాలి నాని ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ఆ మేరకు క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం కొడాలి నానికి స్వల్ప ఊరటనిచ్చింది. తొందరపాటు చర్యలు వద్దని, 35(3) సెక్షన్ కింద నోటీసులు ఇచ్చి వివరాలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది.

## తెలంగాణలో మండే ఎండలు...

# అవసరం అయితేనే జనం బయటకు రండి..!

- మొదటి పేజి తరువాయి

జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల నుంచి 41 డిగ్రీల వరకూ నమోదు కానుంది.ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నారాయణ్ పేట్, వనపర్తి, గద్వాల్ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 41 డిగ్రీల నుంచి 43 డిగ్రీల సెల్సియస్ వరకూ నమోదవుతుందని వాతావరణ శాఖ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎండలు మండుతున్నాయి. వేసవికాలం ప్రారంభమైన మొదట్లోనే టెంపరేచర్ 40 డిగ్రీలకు చేరువలో ఉంది. మరో రెండు నెలలు వేసవి కాలం ఉండడంతో ప్రస్తుత ఉష్ణోగతలను చూసి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. గతేడాదితో పోలిస్తే ఈసారి ఎండలు ఎక్కువగా ఉంటాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. గత మూడునాలుగు రోజుల నుంచి సూర్యాపేట జిల్లాలో నాలుగు ప్రాంతాల్లో 38 డిగ్రీలకు పైగా, 10 ప్రాంతాల్లో 37 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు వర్షాభావ పరిస్థితుల కారణంగా బోరుబావుల్లో నీరు తగ్గిపోయి పంటలు ఎండిపోతున్నాయి.ఏప్రిల్, మే నెలల్లో సాధారణంగా 35 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. కానీ మార్చి రెండో వారంలోనే 35 డిగ్రీలకు చేరుకొని ఆ తర్వాత 40కి అటు ఇటుగా నమోదవుతుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మార్చి 4న 39.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అంతకుముందు వారం రోజులుగా సాధారణ ఉష్ణోగ్రతలు ఉన్నాయి. ఈనెల 1న 33 డిగ్రీలు, 2న 35 డిగ్రీలు, 3న మరో రెండు డిగ్రీలు పెరిగి 37కు చేరింది. ఈనెల 4న ఏకంగా 39.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. బుధవారం నాలుగు మండలాల్లో 38.03 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఈ ఎండాలను చూస్తున్న జనం రానున్న రోజుల్లో ఎలా ఉంటుందోనని భయపడుతున్నారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు



# అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాల కోసం అదనపు ఆర్ధిక సహాయం.

## కలెక్టర్ షన్మోహన్ సగిలి

**కాకినాడ.పెన్ పవర్ మార్చి 12 :**బుధవారం కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి,జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా తో కలిసి గృహ నిర్మాణ పథకంపై సమీక్షించారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2029 నాటికి అందరికీ ఇళ్ళు నిర్మించాలనే ధృఢ నిశ్చయంతో అసంపూర్తి ఇళ్ల నిర్మాణాల పూర్తికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి తెలిపారు. పీఎంఏవై గ్రామీణ్ 1.0, పి ఎం ఏ వై అర్బన్ 1.0 లో ఇళ్ళు మంజూరై. ఇంకనూ వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలకు యూనిట్ విలువకు అదనంగా ఆర్ధిక సహాయం అందించాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఉత్తర్వులు జివో నెం.9 తేది 10.03.2025 విడుదల చేయడమైనదన్నారు.జిల్లాలో దాదాపు 7,108 మంది బీసీ, ఎస్సీ, ఎస్టీల గృహాలు వివిధ దశలలో నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. బి.సి. లు 4,852, ఎస్సీలు 2,131, ఎస్టీలు 125 మంది, లబ్ధిదారులు ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. గృహనిర్మాణం పూర్తికి యూనిట్ విలువ రూ.1.80 లక్షలకు అదనంగా ఎస్సీలు, బీసీలు అందరికీ రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు, పివిటిజి(ఆదివాసి గిరిజనులకు) లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అదనంగా అందిస్తుందని తెలిపారు. అయితే వీటి నిర్మాణాలను ఏప్రిల్ 2025 లోగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణం పూర్తి చేసుకొనే దశల వారీగా అదనపు మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాకు నేరుగా జమ చేస్తారన్నారు. ఈ మేరకు లబ్ధిదారులు ఇల్లు పూర్తి చేసుకోవడానికి తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని హౌసింగ్ పీడీ ఎన్ వి వి .సత్యనారాయణను కలెక్టర్ ఆదేశించారు. అలాగే గృహ నిర్మాణ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డు ఎమెనిటిస్, ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు ఈ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేసి లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకునేలా సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవడంలో నిధుల మంజూరు కొరకు ఏమైన సమస్యలు ఉన్న యెడల సంబంధిత మండల గృహ నిర్మాణ కార్యాలయం, ఎంపిడివో, మున్సిపల్ కమీషనర్లను సంప్రధించాలన్నారు. కావున లబ్ధిదారులు అందరు ప్రభుత్వం అందిస్తున్న ఈ అదనపు ఆర్థిక లబ్ది సదవకాశాన్ని వినియోగించుకొని తమ సొంత ఇంటి కల సాకారం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సహాయం మంజూరి విషయాన్ని శాసనసభ్యులు , ప్రజాప్రతినిధులకు వివరంగా తెలియజేయాలని ఆయన ఆదేశించారు. ఈ నెల 18 నుండి 25 వరకు ప్రతి లబ్ధిదారుని ఇంటికి వెళ్లి వారు ఇళ్లు నిర్మించుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.ఈ నెల 20 వ తేదీ లోగా లబ్ధిదారులకు ఎఫ్టిఓ జనరేట్ చేయాలని ఆయన ఆదేశించారు. దీనిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని హౌసింగ్ పిడి ఎన్వివి సత్యనారాయణ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె .వెంకట్రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎండిఓ లు, తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారాయణను కలిసిన పిల్లి దంపతులు



**కాకినాడ.పెన్ పవర్ మార్చి 12 :**విజయవాడలోని సిఆర్డిఏ కార్యాలయంలో కాకినాడ జిల్లా ఇన్చార్జి మంత్రి నారాయణను "పిల్లి" దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి నియోజక అభివృద్ధి పనులపై చర్చించి నిధులు కేటాయించాలని కోరారు.అనంతరం టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ ను విజయవాడలోని వారి క్యాంప్ కార్యాలయంలో "పిల్లి" దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి నియోజక వర్గ సమస్యలపై చర్చించి తెదేపా కార్యకర్తలకు అండగా నిలవాలని, వారికి ప్రాముఖ్యత కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, నియోజక అభివృద్ధికి,పార్టీ బలోపేతానికి చర్యలు చేపట్టాలని కోరారు.అనంతరం విజయవాడలోని టిడిపి కేంద్ర పార్టీ కార్యాలయంలో కాకినాడ రూరల్ నియోజకవర్గంలోని ముఖ్యనేతలు, క్లస్టర్ లు, మాజీ సర్పంచ్ లు,మాజీ జడ్పీటీసీ, మాజీ ఎంపీటీసీల, వార్డు మెంబర్లు, గ్రామ కమిటీ ప్రెసిడెంట్లుతో సమావేశం ఏర్పాటు చేసి నియోజక వర్గంలో వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కేంద్ర కార్యాలయ పరిశీలన సభ్యులకు, నియోజక అబ్జర్వర్ కుడిపూడి సత్తిబాబు దృష్టికి తీసుకువెళ్లారు.



# నియోజక అభివృద్ధికి నిధులు మంజూరు చెయ్యండి

### కార్యకర్తలకు ప్రాధాన్యత కల్పించే విధంగా చర్యలు తీసుకోండి

### సీఎం ను కోరిన కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే "పిల్లి" దంపతులు

**కాకినాడ.పెన్ పవర్ మార్చి 12 :**

రోడ్లు, బ్రిడ్జి ల నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించి నియోజక అభివృద్ధికి చేయూతనివ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి దంపతులు కోరారు.

అసెంబ్లీ ఆవరణలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించి రోడ్లు, కమ్యూనిటీ హాల్ లు,లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు,

2014-19 మధ్య నిర్మాణం మొదలై గత ప్రభుత్వం లో అసంపూర్తిగా నిలిచిపోయినకొంగోడు,గంగనాపల్లి బ్రిడ్జి,పరకాలువ బ్రిడ్జి, కొంగోడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన నిధుల మెమొరాండం ను సీఎం కు అందజేశారు. నియోజక వర్గంలో తెదేపా కార్యకర్తలు నిరాశలో ఉన్నారని..వారుఎదుర్కొంటున్న సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్ళారు.

ఇందుకు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు సంబంధిత మంత్రులు,అధికారులను పిలిచి..

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఏ ఒక్కరూ బాధపడినా సహించేది లేదని.. రోడ్లు , బ్రిడ్జిలు, కమ్యూనిటీ హాల్ లు నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# రేపే జనసేనపార్టీ ఆవిర్భావ సభ

### జనసేన జయకేతనం పోస్టర్ ఆవిష్కరణ



**కాకినాడ.పెన్ పవర్ మార్చి 12 :** ఈ నెల 14న శుక్రవారం జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభకు జయకేతనం అని పార్టీ అధినేత పవన్ కల్యాణ్ నామకరణం చేశారు.ఈ విషయాన్ని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ బుధవారం కాకినాడలోని జనసేన కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి వెల్లడించారు. పిఠాపురంలోని చిత్రాడ గ్రామం వద్ద జనసేన పార్టీ నిర్వహిస్తున్న జయకేతనం సభ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని నాదెండ్ల మనోహర్ తెలిపారు.

ఈ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి జనసైనికులు, వీర మహిళలు తరలిరానున్నారని ఇంకా ఇతర రాష్ట్రాల నుంచి కూడా జనసైనికులు, ముఖ్యంగా తెలంగాణ,కర్ణాటక,మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల నుంచి సైతం పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జరిగే ఈ సభ స్థానిక చరిత్ర, సంస్కృతికి అద్దం పట్టేలా ఉంటుందని మనోహర్ తెలిపారు.

ఈ ప్రాంతానికి విశేష సేవలందించిన మహానుభావులను స్మరించుకునే విధంగా మూడు ముఖద్వారాలకు వారి పేర్లు పెట్టామన్నారు.తొలి ద్వారానికి పిఠాపురం మహారాజు శ్రీ రాజా సూర్యరావు బహదూర్ పేరు పెట్టామని తెలిపారు.ఆయన విద్యాభివృద్ధికి,సేవా కార్యక్రమాలకు ఎనలేని కృషి చేశారని వివరించారు.రెండవ ద్వారానికి రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులకు సహాయం చేసిన డొక్కా సీతమ్మ పేరు పెట్టామని వెల్లడించారు.ఇక మూడవ ద్వారానికి విద్యాసంస్థలు స్థాపించి చరిత్ర సృష్టించిన
మల్లాడి సత్యలింగ నాయకర్ పేరు పెడతామన్నారు.ఈ ముగ్గురు మహానుభావులు ఆయా ప్రాంతాలకు చేసిన సేవలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తిని భావితరాలకు అందించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు మనోహర్ పేర్కొన్నారు.భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు జనసేనకు అఖండ విజయాన్ని అందించారని మనోహర్ అన్నారు.పోటీ చేసిన ప్రతి స్థానంలో జనసేన విజయం సాధించిందని ఇది జనసైనికులు, వీర మహిళలు,నాయకుల నిస్వార్ధ సేవలకు ఫలితమని ఆయన కొనియాడారు.మార్చి 14న జరిగే ఈ సభలో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఉంటాయని మనోహర్ వివరించారు. అనంతరం జయకేతనం పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ అధ్యక్షుడు తోట సుధీర్, ఎమ్మెల్సీ పి హరి ప్రసాద్,ఎమ్మెల్యేలు పంతం వెంకటేశ్వరరావు (నానాజీ), బత్తుల బలరామకృష్ణ,గిడ్డి సత్యనారాయణ,మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, తలాటం సత్య జన సైనికులు నాయకులు పాల్గొన్నారు.

# అర్జీదారుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకుని ఆన్లైన్లో అప్లోడ్ చేయాలి




### కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ.పెన్ పవర్ మార్చి 12 :**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో దరఖాస్తు చేసిన అర్జీదారుల నుంచి నేరుగా ఫీడ్ బ్యాక్ తీసుకుని ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. బుధవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా అధికారులు,రెవెన్యూ డివిజనల్ అధికారులు, మండల రెవెన్యూ అధికారులు,ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో సమస్యను ఏ విధంగా పరిష్కరించారు,లబ్ధిదారుడు సంతృప్తి చెందడా లేదా అనే విషయాన్ని అర్జీదారుల నుంచి నేరుగా అభిప్రాయ సేకరణ చేయాలన్నారు. ఫీడ్ బ్యాక్ నివేదికలు సూచించిన అన్ని అంశాలను ఫిర్యాదారుని అడిగి వారి అభిప్రాయాలను నమోదు చేసి ఆన్ లైన్ లో అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో 16 విధాలుగా దరఖాస్తు చేసుకోవచ్చని వాటి అన్నిటిని కూడా గ్రామ/వార్డు సిబ్బంది వారి లాగిన్ లోకి వచ్చిన ప్రతి దరఖాస్తుదారునికి ఫోన్ చేసి వారి వద్ద నుంచి సమయం తీసుకుని వారు ఇచ్చిన సమయానికి వెళ్లి వారి వద్ద నుంచి అభిప్రాయాలను తీసుకొని ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని ఆయన సూచించారు. ఈ విధానంపై జిల్లా స్థాయి అధికారులు, ఆర్డీవోలు, ఇతర క్షేత్రస్థాయి అధికారులు పూర్తిస్థాయి అవగాహన కల్పించు కోవాలని ఆయన సూచించారు . సోమ, మంగళవారాల్లో డివిజన్ స్థాయిలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో ప్రజాభిప్రాయ సేకరణ ఏవిధంగా చేయాలి అనేదానిపై వర్క్ షాపులు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.మండల స్థాయి అధికారులు గ్రామ స్థాయిలో పనిచేసే అధికారులకు పూర్తిస్థాయిలో అర్థం అయ్యేవిధంగా వారికి క్షుణ్ణంగా ఒక సచివాలయంలో కూర్చొని వారికి వివరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు .సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, డీఆర్వో జె.వెంకట్రావు, జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరం మండలం లో వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిన వైసిపి శ్రేణులు.

**బదిరెడ్డి గోవింద్ ఆధ్వర్యంలో నేటి యువత బాట పోరుకి ముద్రగడ చెంతకు భారీ ర్యాలీగా కార్లతో కాకినాడ బహిరంగ సభ కు బయలుదేరిన వైసీపీ శ్రేణులు.**



**ఏలేశ్వరం, పెన్ పవర్, మార్చి 12:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పార్టీని స్థాపించి 14 వసంతాలు పూర్తి చేసుకుని 15వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఏలేశ్వరంలో యువ నాయకుడు బదిరెడ్డి సతీష్ గోవింద్ ఆధ్వర్యంలో టౌన్ పార్టీ అధ్యక్షులు శిడగం వెంకటేశ్వరరావు అధ్యక్షతన స్థానికంగా బుధవారం ఏర్పాటు చేసిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా వైయస్ రాజశేఖర్రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మండల పరిధిలోని యర్రవరం గ్రామంలో ప్రసన్నాంజనేయ స్వామిగుడి వద్ద స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించిన అనంతరం, వైసిపి ఇంచార్జి ముద్రగడ గిరిబాబు పిలుపు మేరకు కాకినాడలో తలపెట్టిన వైయస్సార్సిపి యువత పోరు కార్యక్రమానికి కార్ల ర్యాలీతో బయలుదేరి వైసిపి శ్రేణులు తరలి వెళ్లాయి. ఈ సందర్భంగా నాయకులు శిడగం వెంకటేశ్వరరావు,బదిరెడ్డి గోవింద్ మాట్లాడుతూ

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల కష్టాలను చూసి విని పుట్టిన పార్టీ అని,జగనన్న తన సుదీర్ఘ పాదయాత్రలో ప్రజల కష్టాలు చూసి విని నేను విన్నాను నేను ఉన్నాను అని భరోసా ప్రజలకు కల్పిస్తూ,ప్రజలకు అండగా వైసీపీ పార్టీని స్థాపించి ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని,ప్రభుత్వం ఏర్పడిన రోజు నుండి ప్రజల సంక్షేమం,అభివృద్ధి ధేయంగా పాలన సాగిస్తూ పార్టీని 14 సంవత్సరాలు నడిపి నేడు 15 వ వసంతంలోకి విజయవంతంగా అడుగుపెడుతున్నారు అన్నారు. నేటి ఎన్డీఏ భాగస్వామి పక్షాలైన కూటమి ప్రభుత్వం పాలనతో విసుగు చెంది రాబోయే రోజుల్లో మరల జగన్మోహన్రెడ్డిని ముఖ్యమంత్రి చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమాలలో నాయకులు జువ్విన వీర్రాజు,బదిరెడ్డి వెంకన్న బాబు, ,సఖిరెడ్డి బుజ్జి,వాడపల్లి శ్రీను,పసల ఏసు బాబు, దేగల చంద్రమౌళి, గొంతిన సురేష్ ,దేగల చంద్రమౌళి గొంతిరెడ్డి సతీష్,వీరంరెడ్డి రామకృష్ణ,శ్రవణ్,లోగీసు శేఖర్,ఈపి రాము,నియోజకవర్గ వ్యాప్తంగాఉన్నవైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధి తెలుగుదేశంతోనే సాధ్యం... అమరాది వెంకట్రావు

- స్వయం ఉపాధి ద్వారా మహిళలకు లబ్ధి
- ఉచితంగా శిక్షణా, కుట్టుమిషన్ ల పంపిణీ





**ప్రత్తిపాడు, పెన్ పవర్, మార్చి 12 :** మహిళా సాధికారతే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని మండల పార్టీ అధ్యక్షులు అమరాది వెంకట్రావు అన్నారు. ప్రత్తిపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మహిళలకు స్వయం ఉపాధి పథకం కింద మహిళలకు టైలరింగ్ లో శిక్షణ ఇచ్చి వారికి సర్టిఫికెట్ ద్వారా ఆర్థిక స్వావలంబన కలిగే విధంగా చేయటమే కాకుండా, మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలన్నదే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన మహిళలు 50 సంవత్సరాలు లోపు వరకు ఈ ఉచిత శిక్షణకు అర్హులని తెలిపారు. మండల కేంద్రాల్లో త్వరలో ప్రారంభమయ్యే ఈ శిక్షణను ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొమ్ముల కన్నబాబు, ఇల్ల అప్పారావు, తూము కొండబాబు, దాకారపు కృష్ణ, భగవాన్,దాట్ల కృష్ణరాజు, బొల్లు కొండబాబు,రావూరి తాతాజీ,సింగిడి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## తన కుమారుడు మరణానికి కారణమైన వ్యక్తిపై చర్యలు తీసుకోండి





**వై రామవరం,పెన్ పవర్,మార్చ్ 12 :** తన కుమారుడు మరణానికి కారణమైన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని పెద్ద ఊలేంపాడు గ్రామానికి చెందిన కర్ర నాగదేవి రంపచోడవరం డిఎస్పీకి మంగళవారం సాయంత్రం ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఫిర్యాదులో ఆమె తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 8వ తేదీన రాత్రి 8:30 గంటలకు నా భర్త, కుమారుడు మోటార్ సైకిల్ పై వస్తున్నారని ఆమె అన్నారు. చిన్న ఊలెంపాడు జంక్షన్ దాటిన తర్వాత, ఎదురుగా చవిటి దిబ్బల గ్రామానికి చెందిన ఒలిరెడ్డి మాధవ బైక్ తో ఢీ కొట్టారని తెలిపింది. ఈ ప్రమాదంలో తన కుమారుడు కర్ర జస్విక్ రెడ్డి (4) ప్రమాద సంఘటనలో మరణించాడని తెలిపారు. సంఘటన స్థలం నుంచి నా భర్త కర్ర స్వామి రెడ్డి, కుమారుడు జస్విక్ రెడ్డి లను వేరొక మోటార్ సైకిల్ పై మాధవ అనే వ్యక్తి ఇంటికి పంపించాడని తెలిపారు. యాక్సిడెంట్ చేసిన మాధవ బైకును రేగడిపాలెంలో దాచేసారని అన్నారు. యాక్సిడెంట్ అయిన విషయం పెద్ద ఊళ్ళెంపాడు గ్రామానికి చెందిన రాయవరపు లక్ష్మణరావు ఆదివారం ఉదయం వైరామవరం ఎస్సై కి తెలియజేయడం జరిగిందన్నారు. ఆదివారం ఉదయం 11 గంటల వరకు ఎస్ ఐ వస్తారని చూసి దహన సంస్కారం చేయించామన్నారు. మతిస్థిమితం కోల్పోయి అపస్మారక స్థితిలో ఉన్న నా భర్తతో వై రామవరం పోలీస్ స్టేషన్ లో భయభ్రాంతులకు గురిచేసి తెల్ల కాగితం పై సంతకం చేయించుకున్నారని తెలిపారు. నా కుమారుని మరణానికి కారణమైన సదరు వ్యక్తిపై చర్యలు తీసుకుని నా కుటుంబానికి న్యాయం చేయాలని కర్ర నాగదేవి డి.ఎస్.పి కి ఇచ్చిన ఫిర్యాదులు పేర్కొన్నారు.

## అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసం పరితపించే నాయకుడు జగన్...ముద్రగడ గిరిబాబు




- ప్రత్తిపాడులో ఘనంగా వైసీపీ 15వ ఆవిర్భావ వేడుకలు
- జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేసిన గిరిబాబు




**ప్రత్తిపాడు, పెన్ పవర్, మార్చి 12 :** ప్రత్తిపాడులోని గ్రామ పంచాయతీ ఎదురుగా ఉన్న వై ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద ఘనంగా పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నియోజకవర్గ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు ఆధ్వర్యంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి సీనియర్ వైసిపి నాయకులు ముద్రగడ పద్మనాభం హాజరయ్యారు. వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను గిరిబాబు ఆవిష్కరించి, స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి కేట్ కట్ చేసి పార్టీ శ్రేణులకు తినిపిస్తు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరికీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ 15 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెంట నడిచిన పార్టీ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తు, రాష్ట్రంలో అన్ని వర్గాలు సంతోషంగా ఉండాలన్నదే వైఎస్ఆర్సీపీ లక్ష్యమని, అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసం పరితపించే నాయకుడు వైఎస్ జగన్మోహన్రెడ్డి అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైయస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులు రైతు సేవా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎం ఏ ఓ బి జ్యోతి.





**ఏలేశ్వరం, పెన్ పవర్ , మార్చ్ 12:** మండలంలో ప్రతి రైతు సేవా కేంద్రాలను సద్వినియోగం చేసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎం ఏ ఓ బి జ్యోతి బుధవారం పిలుపునిచ్చారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి బి.జ్యోతి ఆధ్వర్యంలో రబీ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి(బుజ్జి) శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రస్తుతం దాల్వా సాగు కోత దశకు చేరుకున్నందున ధాన్యం కొనుగోలు సిబ్బంది అందరూ రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించి ప్రతీ రైతూ కనీస మద్దతు ధర పొందే విధంగా సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమానికి ఎం.ఎస్.ఒ జి.రవి , సివిల్ సప్లై డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ ఎస్.దుర్గాప్రసాద్, టెక్నికల్ అసిస్టెంట్ సివిల్ సప్లై పి. నాగ ప్రసాద్ , అన్ని గ్రామాల వి.ఆర్.ఓ లు , రైతు సేవా కేంద్రాల ఇంచార్జులు, ధాన్యం కొనుగోలు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## జనసేన ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయండి

**జనసేన పార్టీసీనియర్ నాయకుడు గడగొట్టి ప్రశాంత్ కుమార్, జనసేన పార్టీ మండల ఇంచార్జ్ మట్ట వెంకటేశ్వరరావు**





**సీతానగరం, పెన్ పవర్, మార్చి:12:** ఈనెల 14వ తేదీ పిఠాపురం జరిగే జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని జనసేన సీనియర్ నాయకుడు గడగొట్టి ప్రశాంత్ కుమార్ పిలుపునిచ్చారు,

పిఠాపురం చిత్రడ వద్ద ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్వహించ తలపెట్టిన సభను విజయవంతం చేయాలని కోరారు, ఈ సందర్భంగా ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ప్రతి జన సైనికుడు రెట్టించిన ఉత్సాహంతో సానుభూతి పరులను సమన్వయం చేసుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ ఆధ్వర్యంలో సుమారు 15 వేల మంది వివిధ వాహనాలపై సభకు బయలుదేరి వెళ్లడం జరుగుతుంది అన్నారు ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు కార్యకర్తలు, విజయవంతం చేయడంలో సహకరించాలని కోరారు. మండల ఇంచార్జ్ మట్ట వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అత్యధికంగా అవిర్భావ సభకు హాజరై జిల్లా సత్తాను చాటుదామని అన్నారు. అనంతరం ఆవిర్భావ దినోత్సవ సమావేశంలో జనసేన నాయకులు, మండల నాయకులు వీర మహిళలు సభను విజయవంతం చేయాలని కోరారు.

## నూకాంబికా అమ్మవారి ఆలయంలో పదవ తరగతి విద్యార్థుల ప్రత్యేక పూజలు



**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 12:** పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరుకుంటూ కొత్తూరు సెంటర్ శ్రీ విద్యా పబ్లిక్ స్కూల్ పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు బుధవారం చింతలూరు శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో రాబోయే పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మంచి మార్కులు సాధించాలని కోరుకున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బొబ్బా ఆదినారాయణ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఐటి సోదాలపై స్పందించిన 3ఎఫ్ ఇండస్ట్రీస్ యాజమాన్యం



**స్టాఫ్ రిపోర్టర్, తాడేపల్లిగూడెం మార్చి 12:** ముంబై పార్లె ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనిలో ఐటి సోదాలు జరిగాయని, ముంబై పార్లె ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కొన్ని సంవత్సరాలుగా 3 ఎఫ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ నుంచి రైఫెండ్ పామాయిల్ కొనుగోలు చేస్తున్నారు. ముంబై పార్లె ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఐటి సోదాల్లో భాగంగా ఆ కంపెనీ లావాదేవీలపై ఆరా తీశారని, ఐటీ అధికారులకు అన్ని విధాల సహకరించామని, కొందరు 3 ఎఫ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ పై అసత్య ఆరోపణలు చేస్తున్నాయి అని అన్నారు. ఆ సంస్థ జనరల్ మేనేజర్/ హెచ్.ఆర్, జె. జనార్ధన్, మరియు జనరల్ మేనేజర్ అకౌంట్స్, ఎమ్.ఎస్ వేణుగోపాల్ .

## తాళం వేసిన ఇంట్లో చోరీ





**సీతానగరం, పెన్ పవర్, మార్చి:12:** తాళం వేసిన ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడిన సంఘటన సీతానగరం మండలంలోని రఘుదేవపురం గ్రామపంచాయతీ పరిధిలో ఎస్సీ కాలనీలో ముత్తుపు రాంబాబు అనే వ్యక్తి నివాసంలో భార్య తన తాటాకు ఇంటికి తాళం వేసి కూలి పనికి వెళ్లడంతో ఇంటిదగ్గర ఎవరు లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తి గోడ దూకి ఇంట్లో ఉన్న బీరువా పగలగొట్టి కాసు గోల్డ్ చైన్ నాలుగు జతల చెవి దిద్దులు మొత్తం నాలుగు కాసుల బంగారం వస్తువులను దొంగలించారు. బాధితులు 112 కి కాల్ చేయగా రాజమహేంద్రవరం నుంచి క్లూస్ టీం సీతానగరం పోలీసులు వచ్చి దర్యాప్తు చేపట్టారు,

## జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ రావు





**రాజవొమ్మంగి పెన్ పవర్ మార్చి 12:** రాజవొమ్మంగి మండలంలోని రాజవొమ్మంగి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను అకస్మాత్తుగా సందర్శించిన అల్లూరి సీతారామరాజు జిల్లా. పాడేరు, విద్యశాఖ అధికారి బ్రహ్మాజీరావు పదో తరగతి విద్యార్థుల పరీక్షల బాగా రాసి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులతో మాట్లాడారు అలాగే మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థినీ విద్యార్థుల ప్రశాంతమైన వాతావరణంలో 10వ తరగతి పరీక్షలు రాసే విధంగా ఉపాధ్యాయుల చర్యలు తీసుకోవాలని విద్యార్థులకు వచ్చిన ప్రతి సబ్జెక్టు వివరంగా వారికి అర్థమయ్యే రీతిలో వారికి బోధించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం





**కాజులూరు, పెన్‌పవర్, మార్చి 12:** రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం అన్నారు. మంత్రి సుభాష్ అసెంబ్లీ సమావేశాల్లో ఉన్నందున ఆయన ఆదేశాల మేరకు గ్రామాల అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కాజులూరు మండల పరిధిలోని గొల్లపాలెం గ్రామంలో సర్పంచ్ పోతురాజు ప్రసన్న మౌనిక ఆధ్వర్యంలోనిర్వహించిన మన గ్రామం - మన మంత్రి కార్యక్రమానికి వాసంశెట్టి సత్యం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ప్రజాసమస్యలను పరిష్కరించేదుకు రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు -మన ఎమ్మెల్యే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. దేశానికి పల్లెలే పట్టుకొమ్మలని, గ్రామాల అభివృద్ధి తోనే దేశాభివృద్ధి ముడిపడి ఉందని సత్యం అన్నారు. గ్రామాల్లో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరించి ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పాలన సాగు తుందన్నారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న సమస్యలను ఆయన గ్రామస్తులను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. పలువురు స్థానికులు మాట్లాడుతూ గ్రామంలో వేసవిలో త్రాగు,నీటికి ఇబ్బంది పడుతున్నామని, అలాగే శివారు ఆయకట్టుకు సాగునీటి ఎద్దడి కూడా ఉందని పలువురు రైతులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అలాగే అర్హులైన వారికి పింఛన్లు, వ్యక్తిగత కుళాయిలు మంజూరు చేయాలని, రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఆయనకు వివరించారు. త్రాగునీటికి సంబంధించి ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు వివరిస్తూ గొల్లపాలెం గ్రామానికి త్రాగునీరు కోసం జల జీవన్ మిషన్ ద్వారా రూ.1.30 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని వివరించారు. ట్యాంకు నిర్మాణం పూర్తి చేసి ప్రస్తుతం 430 కుళాయిలు వేసామని, రెండున్నర కిలోమీటర్లు మేర పైప్ లైన్ వేయాల్సి ఉందని, పనులు వేగవంతం చేసి సమస్య వీలైనంత తొందరగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. గ్రామస్తులు తెలిపిన సమస్యలన్నిటిని మంత్రి సుభాష్ దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కారం అయ్యేందుకు కృషిచేయడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. రైతాంగానికి నీటి ఎద్దడి లేకుండా తక్షణ చర్యలు ప్రారంభించాలంటూ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి ముందు ఆయన గొల్లపాలెం ధనమ్మతల్లి ఆయలయాన్ని సందర్శించారు. అనంతరం గ్రామ పంచాయతీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరుకాగా, గ్రామ సర్పంచ్ పోతురాజు ప్రసన్న మౌనిక, కూటమి నాయకులు గుబ్బల ఏసురాజు, చుండ్రు వీర్రాజు చౌదరి పంచాయతీ సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం పలువురు కూటమి నాయకులు శాలువాతో సత్యంను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జె. రాంబాబు, తహశీల్దార్ జి.ఆర్.ఠాగూర్, హౌసింగ్ ఏఈ శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శి కె.వి.రవి ప్రసాద్, ఆర్.ఐ వేగేశ్వరరావు, శాఖలకు చెందిన పలువురు అధికారులు, కూటమి నాయకులు తోట కృష్ణ, దేగల సతీష్, మాధవరపు శ్రీరామమూర్తి, పేపకాయల బాబ్జీ, అంగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్సుమెంట్ ను ప్రభుత్వం నీరు గారుస్తుంది.....








- ముదునూరి మురళీ కృష్ణంరాజు
- 30 కార్లతో ర్యాలీగా యువత పోరులో పాల్గొన్న ముదునూరి అనుచరులు
- ఫీజు బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్

**ప్రత్తిపాడు, పెన్ పవర్, మార్చి 12 :** కూటమి ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు భృతి చెల్లిస్తామని హామీ ఇచ్చిందని, ఇంతవరకూ ఆ ఊసే లేదని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నాయకుడు ముదునూరి మురళీ కృష్ణంరాజు విమర్శించారు. సమున్నత ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం నీరుగారుస్తోందని, బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ ఏడాది తల్లికి వందనంను ఎగ్గొట్టారని, వచ్చే ఏడాది నుంచి ఇస్తామని చెబుతున్నారని మండిపడ్డారు. వైసీపీ హయాంలో విద్యారంగం ఎంతో పటిష్టంగా తయారైందని చెప్పుకొచ్చారు. కాకినాడలో వైసీపీ ఆధ్వర్యంలో 'యువత పోరు' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు దాడిశెట్టి రాజా ఆధ్వర్యంలో పాల్గొనడం జరిగిందని ముదునూరి తెలిపారు. 'యువత పోరు' కార్యక్రమంలో ముదునూరి మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూడా ప్రభుత్వం ప్రైవేటీకరిస్తోంది. నిరుద్యోగులకు భృతి చెల్లిస్తామని హామీ ఇచ్చారు, ఇంతవరకూ ఆ ఊసే లేదు. ఈ ఏడాది తల్లికి వందనాన్ని ఎగ్గొట్టారు, వచ్చే ఏడాది నుంచి ఇస్తామని చెబుతున్నారు. బడ్జెట్లో రూ.8 వేల కోట్లను మాత్రమే కేటాయించారు. ఈ పథకానికి రూ.16వేల కోట్ల నిధులు అవసరమవుతాయి. విద్యా రంగాన్ని సీఎం చంద్రబాబు దెబ్బ తీస్తున్నారు. వైసీపీ హయాంలో విద్యారంగం ఎంతో పటిష్టంగా తయారైంది. నాడు-నేడుతో పాఠశాలలకు కొత్త రూపును మాజీ సీఎం వైఎస్ జగన్ తీసుకువచ్చారు' అని అన్నారు.

# గీత కార్మికులకు ఉచిత ఇన్సూరెన్స్ పత్రాలు పంపిణి



జై గౌడ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంక రామకృష్ణ గౌడ ఆధ్వర్యంలో





**ఆత్రేయపురం పెన్ పవర్ మార్చి 12 :** ఆంధ్ర రాష్ట్రంలో గీత కార్మికులు తాడిచెట్టు మీద నుండి పడి చనిపోతే వారి కుటుంబాన్ని ఆదుకునే ప్రభుత్వం లేదు. ఎన్నికల సమయంలో వారి లబ్ధి కోసం వాగ్దానాలు ఇవ్వడమే తప్ప నెరవేర్చిన దాఖలాలు లేవు. ఈ కులవృత్తి ఎన్నో కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. ఆకాశానికి ఎగ పాగుతూ తాడిచెట్టు ఇచ్చే కల్లులు తీసుకున్ని తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఆ ఇంటి యజమాని చనిపోతే ఆ కుటుంబానికి దిక్కులేని పరిస్థితి. గీత కార్మికుల కుటుంబాల ఆవేదనను దృష్టిలో ఉంచుకొని గీత కార్మికులకు ఇన్సూరెన్స్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర జై గౌడ సేన అధ్యక్షులు మోర్ల ఏడుకొండలు పిలుపునివ్వడంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వెలిచేరు గ్రామ శివారు యూ జి పాలెం ఉదలమ్మ కమ్యూనిటీ హాలులో రాష్ట్ర జై గౌడ సేన ప్రధాన కార్యదర్శి వంక రామకృష్ణ గౌడ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మిద్దె ఆదినారాయణ, కొత్తపేట ఎంపీపీ, మార్గాన్ని గంగాధర్ రావు, కొత్తపేట బిజెపి కన్వీనర్, అయినవిల్లి సత్తిబాబు గౌడ, నంగెడ్డ రంగారావు గౌడ పాల్గొన్నారు. ముందుగా బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం సమావేశంలో గౌడ పెద్దలు మాట్లాడుతూ గీత కార్మికులకు ఇన్సూరెన్స్ చేయించడం ఇది ఒక మంచి శుభపరిణామం అని, వంకా రామకృష్ణ గౌడ్, తన సొంత డబ్బులతో 150 మంది గీత కార్మికులకు ఇన్సూరెన్స్ చేయించడం జై గౌడ సేన వర్కింగ్ ప్రెసిడెంట్ నంగెడ్డ రంగారావు గౌడ ప్రోత్సాహంతో ఇంతవరకు ఈ కార్యక్రమం వచ్చిందని కొత్తపేట నియోజకవర్గంలో ఉన్న గౌడ పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి గీత కార్మికుల సద్వినియోగం చేసుకోవాలని ఈ ఇన్సూరెన్స్ ద్వారా కుటుంబ యజమానికి ప్రమాదం జరిగితే ఆ కుటుంబానికి 5 లక్షల నగదు రూపంలో ఇంటి వద్దకు వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా జై గౌడ సేన అధ్యక్షులు తొంట సుబ్రమణ్యం గౌడ, గ్రామ సర్పంచ్ వేముల శ్రీనివాస్, ఎంపీటీసీ మట్ట లక్ష్మీ బుజ్జి, ఆత్రేయపురం మండల టి ఎన్ టి యు సి అధ్యక్షులు గుడేల నాగేంద్ర గౌడ , అయినం నాగరాజు పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# రాజవొమ్మంగి లో ఫోక్సో కేసు నమోదు సిఐ, సన్యాసినాయుడు

**రాజవొమ్మంగి పెన్ పవర్ మార్చ్12:** రాజవొమ్మంగి స్థానిక పోలీస్ స్టేషన్లో ప్రేమ పేరుతో మైనర్ బాలికను మోసం చేసిన వ్యక్తి పై పోక్సో కేసు నమోదు చేసినట్లు స్థానిక సీఐ, సన్యాసినాయుడు మీడియాకు తెలిపారు . మైనర్ బాలిక తల్లి ఫిర్యాదు మేరకు రాజవొమ్మంగి గ్రామానికి చెందిన మైనర్ బాలిక ఇంటర్మీడియట్ చదువుతుంది ప్రేమ పేరుతో చిత్తరపు రాంబాబు, అనే వ్యక్తి మాయమాటలు చెప్పి మైనర్ బాలికని లోబరుచుకున్నాడు పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడు అందుకే పోలీసులను ఆశ్రయించానని మైనర్ బాలిక తల్లి ఫిర్యాదులో ఈ విధంగా పేర్కొంది సీఐ, సన్యాసి నాయుడు రాంబాబు అనే వ్యక్తిపై ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మీడియాకు వెల్లడించారు.



# యువ పోరు కు.తరలి వెళ్ళిన వైసిపి శ్రేణులు.



**మండపేట. పెన్ పవర్. మార్చి 12:** వైసిపి ఆధ్వర్యంలో అమలాపురం లో బుధవారం నిర్వహించిన యువ పోరు నిరసన కార్యక్రమం కు మండపేట నుండి వైసిపి శ్రేణులు అభిమానులు తరలి వెళ్ళారు. మండపేట నియోజక వర్గ వైసిపి ఇన్ ఛార్జ్,ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు విజయవాడ లో అధినేత జగన్మోహన్ రెడ్డి తో కలిసి నిరసన లో పాల్గొన్నారు. కాగా
ఫీజు రీయింబర్స్మెంట్, నిరుద్యోగ భృతి,మెడికల్ కాలేజ్ లు ప్రైవేటీకరణ పై కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని నిరసిస్తూ తలపెట్టిన యువత పోరు కార్యక్రమంలో మండపేట మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి పాల్గొన్నారు. మండపేట పట్టణ వైఎస్ఆర్సీపీ కార్యాలయం నుండి నాయకులు,కార్యకర్తల తో కలిసి ర్యాలీగా వెళ్ళారు.మాజీ ఎమ్మెల్యేలు చిర్ల జగ్గిరెడ్డి,పినిపే విశ్వరూప్,మండపేట నియోజకవర్గ నాయకులు కర్రి పాపారాయుడు లతో కలిసి కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి కూటమి ప్రభుత్వంగా ఏర్పడి 9నెలలు అయిన ఇప్పటి వరకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోనూ సరైన కేటాయింపులు చేయకుండా చంద్రబాబు రాష్ట్ర ప్రజలను దారుణంగా మోసం చేశారన్నారు.దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టి ఎంతో మంది పేద విద్యార్థులు ఉన్నత చదువులు అందేలా చేశారన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి సీఎం అయ్యాక మరో అడుగు ముందుకు వేసి వసతిదీవెన పథకం కింద హాస్టల్ ఖర్చులు అందజేశారన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఫీజు రీయింబర్స్మెంట్ పథకానికి తూట్లు పొడిచారని ఆరోపించారు.ఫీజుల కోసం కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నారన్నారు. విద్యార్థులు తమ చదువులు మధ్యలోనే ఆపేసి పనులకు వెళ్లే పరిస్థితి ఏర్పడుతుందన్నారు.ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి, 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన హామీలు నిలబెట్టుకోవాలన్నారు.ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే భవిష్యత్తు లో తమ నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వం లో మరిన్ని ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కపిలేశ్వరపురం ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి,నౌడు వెంకటరమణ,కౌన్సిలర్లు మందపల్లి రవి,మాజీ ఏ.ఎం.సీ చైర్మన్లు సిరిపురపు శ్రీను, నక్కా సింహాచలం, వైఎస్ఆర్సీపీ నాయకులు దూలం వెంకన్నబాబు,సాధనాల శివ భగవాన్,యర్రగుంట అయ్యప్ప,జొన్నపల్లి సత్తిబాబు, పలివేల సుధాకర్, కొనల బోస్,వెలగల సత్యనారాయణ రెడ్డి, పలివెల మధు, కుడుపూడి రాంబాబు,వంగా శ్రీను,పాలంగి కిషోర్, పోలిశెట్టి గణేష్,అబ్బిరెడ్డి వీర్రాజు,యర్రంశెట్టి నాగేశ్వరరావు, పసలపూడి సత్తిబాబు,పసలపూడి శ్రీనివాస్,రుద్రక్షుల చిన్న వీర్రాజు,కట్టా మురళీ, కుక్కల రాంబాబు,పిప్పర సంపత్ రావు,మరివాడ సూరిబాబు,జిత్తుగ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పేదల కోసం ఉద్భవించిన పార్టీ వైఎస్ఆర్ పార్టీ

- విద్యా,వైద్యం,సంక్షేమం అందించడం వైసీపీ కే సాధ్యం



**కూనవరం,పెన్ పవర్,మార్చి 12.**వైయస్సార్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రంలో మండల కార్యదర్శి ఆలూరి కోటయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఎంపీపీ పాయం రంగమ్మ,జడ్పిటిసి గుజ్జా విజయ,రాష్ట్ర నాయకులు ఆవుల మరియాదాసు మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ పేదలను ఉన్నత స్థితిలో నిలుపుటకు ఆవిర్భవించిందని అన్నారు.రాష్ట్రంలో ఉన్న పేద,మధ్యతరగతి కుటుంబానికి నేరుగా సంక్షేమ పథకాలను,ప్రతి ఒక్కరికి విద్య,వైద్యం అందించిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డికి మాత్రమే సాధ్యమని అన్నారు.పార్టీ స్థాపించి 15వ సంవత్సరంలోకి అడుగుపెట్టిందని,ఎన్నో ఒడిదుడుకులను అధిగమించి ప్రజల మనసులో నిలిచిందని అన్నారు.అనంతరం వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి,పార్టీ జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో దీకొండ గంగాధర్,అరవ రామారావు, అభిరామ్,గుజ్జా బాబు,భరత మూర్తి,నోముల సత్యనారాయణ,పారి హనుమంతరావు,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుది దశకు చేరుకున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్లు

- గ్రౌండ్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు
- వాడరేవు లోవరాజు వర్మ



**కాకినాడ.పెన్ పవర్ మార్చి 12** :జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్లు తదిదశకు చేరుకున్నాయని గ్రౌండ్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు
వాడరేవు లోవరాజు వర్మ తెలిపారు.మార్చి 14 న జరగబోయే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభకు ఏర్పాట్లు పరిశీలించి తుది దశకు చేరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సభను కనీ విని ఎరగని రీతిలో జరిపేందుకు పార్టీ వర్గాలు కసరత్తు చేస్తున్నాయని అన్నారు. ఈ సభకు వచ్చే వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తమ అధినేత పవన్ కళ్యాణ్ రావడంతో ఈ సభకు ప్రత్యేకత సంతరించుకుందని ఇప్పటికే పండగ వాతావరణం నెలకొందని అభిమానులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు నాయకులు ఎంతో ఆసక్తితో ఈ సంబరంలో భాగస్వామ్యంలో అవడానికి ఉత్సాహంగా వేచి చూస్తున్నారని ఆయన తెలిపారు. సభా ప్రాంగణంలో ఎక్కడ అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా ఎక్కడికక్కడ బారికేడ్లను ఏర్పాటు చేసామని జనసైనికులు వాలంటీర్లుగా ఉండి అన్ని ఏర్పాట్లు చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు.ఈ సభ ప్రారంభం నుండి ముగిసే వరకు ప్రతి ఒక్క కార్యకర్త నాయకుడు క్రమశిక్షణ కలిగిన సైనికుల వలె పనిచేసి సభ విజయవంతం చేయడానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

# పేదల పక్షాన పోరాటం.

- వైసిపి తోనే సంక్షేమ పాలన సాధ్యం.
- మండపేట లో వైసిపి ఆవిర్భావ దినోత్సవం.



**మండపేట. పెన్ పవర్.మార్చి12:**పేదల పక్షాన నిలిచి పోరాటం చేసే ఏకైక పార్టీ తమదని మండపేట పురపాలక సంఘం చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి పేర్కొన్నారు.
పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు కలిసి పార్టీ జెండాను చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి, రాష్ట్ర కార్యదర్శి కర్రీ పాపా రాయుడు, వే గుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి లు ఆవిష్కరించారు. రాష్ట్రంలో అన్ని వర్గాలు సంతోషంగా ఉండాలన్నదే వైసీపీ లక్ష్యమని చైర్ పర్సన్ పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, ప్రజల సమస్యల కోసం పోరాడే పార్టీ వైసీపీ అని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ జిల్లా అధ్యక్షుడు, సీనియర్ నేత వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి పేర్కొన్నారు. వైసీపీ 15వ ఆవిర్భావ వేడుకలు మండపేటలో టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగాయి. వైసీపీ కార్యాలయం వద్ద నిర్వహించిన వేడుకల్లో మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ దుర్గారాణి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడు, పట్టాభి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత వారు పార్టీ జెండాను ఆవిష్కరించారు. కేక్ కటింగ్ చేసి అభిమానులకు పంచారు. పట్టాభి మాట్లాడుతూ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అడుగు జాడల్లో పయనించి వచ్చే ఎన్నికల్లో సత్తా చాటాలన్నారు. ప్రజల కోసం పోరాడే పార్టీ వైసీపీ అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు పరిచే వరకూ ఈ నాలుగేళ్లు ప్రజల పక్షాన నిలబడి పోరాటం సాగిస్తామని అన్నారు. ఇప్పటికే విద్యుత్ సమస్యలపై తమ పార్టీ గతంలో గళం విప్పిందన్నారు. ఇప్పుడు యువత కిచ్చిన హామీలు నెరవేర్చాలని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో యువతపోరు బాట పట్టామన్నారు. కూటమి సర్కారు హామీల అమలులో ప్రజలను మోసగించిందని, వచ్చే ఎన్నికల్లో వైసీపీ అధికారం చేపట్టడం ఖాయమని ఆయన అభిలషించారు. ఈ కార్యక్రమంలో కపిలేశ్వరపురం జడ్పీటీసీ పుట్టపూడి వీర వెంకట సత్యనారాయణ( అబ్బు ), ఎంపీపీలు మేడిశెట్టి సత్యవేణి, నౌడు వెంకటరమణ, కౌన్సిలర్లు నీలం దుర్గమ్మ, జొన్నపల్లి విజయలక్ష్మి, పిల్లి శ్రీనివాస్, పోతంశెట్టి ప్రసాద్, మారిశెట్టి సత్యనారాయణ, మందపల్లి రవి, మెండు బాపిరాజు, నాయకులు దూలం వెంకన్నబాబు, గారపాటి అశోక్, పిల్లా వీరబాబు, సిరిపురపు శ్రీను, నక్కా సింహాచలం, పెంకే గంగాధర్, కొప్పిరెడ్డి పద్మావతి, పలివెల మధు, పంపన పద్మారావు, తాతపూడి రాజేష్, అబ్బిరెడ్డి వీర్రాజు, శెట్టి నాగేశ్వరరావు, పెంకే వెంకట్రావు, ముక్కపాటి కోటేశ్వరరావు, జొన్నపల్లి సత్తిబాబు, వెలగల సత్యనారాయణ రెడ్డి, టేకుముడి శ్రీను, కొడమంచిలి భాస్కరరావు, తణుకు అశోక్, శేకా సత్యనారాయణ, కోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారం ద్వారా ఆరోగ్యం.



మాజీ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్.

**మండపేట. పెన్ పవర్. మార్చు 12** :పోషక ఆహారం ద్వారా ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని మండపేట పురపాలక సంఘం మాజీ ఛైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్ పేర్కొన్నారు.శిశు మరణాలు లేకుండా తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉండేలా అవగాహన కల్పిస్తూ వారికి పోషకాహారం అందేలా చూడాల్సిన బాధ్యత ఆశ వర్కర్లు, అంగన్వాడి వర్కర్ల పై ఉందన్నారు. మండపేట కామాక్షి కళ్యాణ మండపంలో బుదవారం డాక్టర్ బి అర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఐజిడి కోఆర్డినేటర్ కె శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ కార్యక్రమం నిర్వహించారు. చుండ్రు శ్రీ వర ప్రకాష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, కిషోర్ బాలికలకు, పూర్తిస్థాయిలో అందిస్తుందన్నారు. వారికి ఆహారపు అలవాట్లలో అవగాహన కల్పించి అంగన్వాడి, ఆశా వర్కర్లు వారి ఆరోగ్య ఎదుగుదలకు తోడ్పడాలని ప్రకాష్ అన్నారు. ముఖ్యంగా శిశు మరణాలను అరికట్టాలని ఆయన కోరారు. అయోడిన్ లోపంతో ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐజిడి కో-ఆర్డినేటర్ కే శ్రీనివాస్ మాట్లాడుతూ మండపేట, రామచంద్రపురం, కపిలేశ్వరపురం మండలాలు, మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు రెండు రోజులు అవగాహన సదస్సు నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఈయన మాట్లాడుతూ అయోడిన్ లోపం వల్ల వచ్చే ఇబ్బందులు ఆశా వర్కర్లకు తెలియజేసినట్లు చెప్పారు. ముఖ్యంగా గర్భిణీలు, కౌమార దశలో ఉన్న పిల్లలు ఎటువంటి సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలో వివరించారు. వీరి ద్వారా గ్రామాలలో ప్రతి ఒక్కరికి అయోడిన్ లోపం వల్ల ఎటువంటి అనారోగ్యానికి గురవుతారో వారికి అవగాహన కల్పిస్తామన్నారు. మండపేట ప్రభుత్వ ఆసుపత్రి పీడియాట్రిక్ డాక్టర్ సతీష్ మాట్లాడుతూ కింద స్థాయి నుంచి ప్రభుత్వ ఆసుపత్రికి రోగులు రావడానికి ఆశా వర్కర్లు వారధి లాగా పని చేస్తారని ఆయన అన్నారు. కొంత మందిలో అయోడిన్ లోపం కనిపిస్తుందని దీనిని అధికమించేలా తీసుకోవలసిన జాగ్రత్తలను ఆశా వర్కర్లు ప్రజలకు వివరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బుంగ సంజయ్ మాదిగ, ఆర్ డబ్ల్యు సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాలే కీలకం.

- విద్యార్థి దశలో విజ్ఞానం అవసరం.
- టెన్త్ హల్ టికెట్లు పంపిణీ.



**మండపేట. పెన్ పవర్. మార్చి 12:**విద్యార్థి దశలో పదవ తరగతి పరీక్షలకు ఉన్న ప్రాధాన్యత కీలకమని మండపేట మండలం ఏడిద జడ్పీ హైస్కూల్ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు గెడ శ్రీనివాస్ పేర్కొన్నారు.
ఏడిద జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి విద్యార్థులకు బుదవారం హాల్ టికెట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గుణ్ణం శివభాస్కర్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయులు విద్యా కమిటీ ఎక్స్ అఫీషియో సభ్యులు గెడా శ్రీనివాస్ విద్యార్థులకు ప్రోత్సాహక తరగతులు నిర్వహించారు. విద్యార్థులు తొలి నుంచే నిర్ధారిత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని కోరారు. (గోల్ )ఆ లక్ష్యాన్ని సాధించడానికి ఇష్టపడి కష్టపడి చదువుకొని .ఆ లక్ష్యాన్ని సాధించాలన్నారు. తల్లిదండ్రులకు చదివిన పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని కోరారు. విద్యాదాత, ప్రముఖ పారిశ్రామిక వేత్త నామాల పురుషోత్తమ రావు 10లో ఫస్ట్ మార్క్ వచ్చిన వారికి ప్రతి సం. ఇచ్చే రు 2లక్షలు స్కాలర్ షిఫ్ తీసుకోవటానికి పోటీపడి చదవాలన్నారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి చదువుకున్న పాఠశాలకు అతిథిగా పిలవబడే స్థాయికి ఎదగాలని కోరారు.పాఠశాల పూర్వపు విద్యార్థి బోనగిరి పాపారావు ..సత్యవేణి దంపతులు ప్రతి సంవత్సరం టెన్త్ విద్యార్థులకు పరీక్షలు రాయటానికి ఉపయోగించే అట్ట పెన్ను పెన్సిల్ కంపర్స్ బాక్స్ వస్తువులను అందజేస్తున్నారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు బొబ్బ రామయ్యచౌదరి,గుణ్ణంపట్టాభి రామారావు, ,మెర్లసుధరాణి వేదుల శ్రీనివాస్,ఆమంచి సుందరమహాలక్ష్మి,కొప్పిశెట్టి ఈశ్వర్,నాగప్రభ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ వేలం పాటలు ఖరారు.

- గత ఏడాది కంటే రు 24 వేలు అధికం.
- వేలం దక్కించుకున్న చింతల.



**మండపేట. పెన్ పవర్.మార్చ్ 12** :మండపేట సర్దార్ వేగుళ్ళ వీర్రాజు మునిసిపల్ మార్కెట్ ఆశీల పాటలు బుదవారం మునిసిపల్ కమిషనర్ టివి రంగారావు ఆద్వర్యంలో ఆయన ఛాంబర్ లో నిర్వహించారు. మండపేట టౌన్ లోని మార్జిన్, మార్కెట్ లో ఫీజు లు వసూలు కోసం వేలం నిర్వహించారు. మండపేట కు చెందిన
చింతల శ్రీనివాస్ అత్యధికంగా రు 26. 50 లక్షలు కు పాట దక్కించుకున్నారు.
గత ఏడాది రూ 26. 26 లక్షలకు నంది కోళ్ల శ్రీనివాస్ దక్కించుకోగా ఈ ఏడాది చింతల శ్రీనివాస్ రూ 24 వేలు అధికంగా పాడి వేలం దక్కించుకున్నారు.చింతల శ్రీనివాస్ కు పోటీగా
బొడ్డు వెంకట లక్ష్మి రు 26.40 లక్షలు, శేషపల్లి రాజు రూ 26.30 లక్షలకు వేలం లో పాడారు. హెచ్చు పాట దారుడైన చింతల శ్రీనివాస్ కు పాట దక్కినట్లు కమిషనర్ టివి రంగారావు,అర్ వో జె వీ ఎస్ శాస్త్రి లు తెలిపారు.అలాగే
మేకల కబేళ నిర్వహణ పాట గత ఏడాది సయ్యద్ రహీల్ సుల్తానా రు 1. 03 లక్షలకు పాడు కున్నారు.ఈ ఏడాది మహమ్మద్ అతవు ర్ రెహమాన్ రూ 1. 12 లక్షలకు వేలం లో సొంతం చేసుకున్నారు. అర్ ఐ లు అందే శ్రీనివాస్, వీ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మునగడా మా భీమవరం గ్రామం...

-యాత్ర ద్వారా ప్రజలు ప్రభుత్వానికి సూటి ప్రశ్న



**కూనవరం,పెన్ పవర్,మార్చి 12.**నిర్వాసితుల తరఫున జన చైతన్య యాత్ర నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం నింపుతు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో యాత్ర కొనసాగింది.ఈ యాత్రలో భీమవరం గ్రామస్తులు తమ గోడు విన్నవించుకున్నారు.2022 గోదావరి వరదలకు గ్రామంలోని ప్రతి ఇల్లు మునిగిందని అయినా తమ గ్రామాన్ని ప్రభుత్వం మరియు అధికారులు ఆర్ అండ్ ఆర్ గ్రామంగా గుర్తించడంలేదని యాత్రలో తెలిపారు. భీమవరం గ్రామాన్ని కూడా 41 కాంటూరు లో చేర్చాలని విజ్ఞప్తి చేసారు.యాత్ర కొనసాగిన ప్రతి గ్రామంలోని నిర్వసితులు తమ గ్రామాలను 41కాంటూరు లో కలిపి నిర్వాసితులందరికి న్యాయం చేయాలని యాత్ర దృష్టికి తీసుకొచ్చారు.అయ్యవారిగూడెంలో ముంపుకి గిరి అవుతున్న భూములకు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసారు.ఈ యాత్ర ద్వారా ముంపుకు గురవుతున్న ప్రజలు ప్రభుత్వాని సూటిగా ప్రశ్నిస్తున్నారని సిపిఎం నాయకులు అన్నారు.ఈ కార్యక్రమం లోజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు,సున్నం రాజులు,సీపీఎం మండల కార్యదర్శి బాబు బొర్రయ్య, జిల్లా కమిటీ సభ్యులు పాయం సీతారామయ్య,పంకు సత్తిబాబు,పొడియం శ్రీరాంమూర్తి,కే సత్తిబాబు సర్పంచ్ బొగ్గా వెంకమ్మ,తాళ్లూరి శ్రీనివాసరావు,మడెం బాబు,సుమన్,దేవి,కుమారి, సత్యవతి,తదితరులు పాల్గొన్నారు.

# పేదరికం లేని సమాజం లక్ష్యంగా పీ4 సర్వే

- జిల్లా కలెక్టర్ సగిలి షాన్ మోహన్



కాకినాడ.పెన్.పవర్ మార్చి 12 :పేదరికం లేని సమాజ నిర్మాణం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్షిప్ (24) సర్వేకు రూపకల్పన చేయడం జరిగిందని. ఈ నెల 8 నుండి గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా సర్వే ప్రారంభించబడినదని జిల్లా కలెక్టర్ సగిలి షాన్ మోహన్ తెలిపారు. జిల్లాలోని ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు తమ పరిధిలోని గ్రామ లేదా వార్డు సచివాలయ సిబ్బందితో పీ4 సర్వే ను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించియున్నారు.54 పాలసీ పై ప్రజలు తమ విలువైన అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలియజేయాలని జిల్లా కలెక్టర్ సగిలి షాన్ మోహన్ కోరారు. ఈ నెల 25వ తేదీలోపు స్వర్ణ ఆంధ్రా లింక్ (https://swarnandhra.ap.gov.in/p4) మరియు %ఐ=% కోడ్ ద్వారా ప్రజలు తమ అభిప్రాయాలు తెలియజేయాలని కోరారు. కలెక్టరేట్ లో బుధవారం దీనికి సంబంధించిన గోడ పత్రికలను సంయుక్త కలక్టరు రాహుల్ మీనా, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు, సీపీవో పి. త్రినాధ,ముఖ్య కార్యనిర్వాహణ అధికారి, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ. వి.వి.వి.ఎస్. లక్ష్మణరావు, జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి జి. శ్రీనివాసరావు తదితరులతో కలిసి ఆవిష్కరించి యున్నారు. ప్రజలు, దాతలు, ప్రభుత్వ భాగస్వామ్యం (పి4) తో ప్రతి ఇంటికి అభివృద్ధి, ప్రతి జీవితానికి ప్రగతి చేకూరుతుందన్నారు.పేదల అవసరాలను గుర్తించి.. వారి సమగ్రాభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టుల రూపకల్పనకు ఈ సర్వే దోహదం చేస్తుందని. కుటుంబాలు ప్రస్తుతం అందుకుంటున్న పథకాలపై ఈ సర్వే ఎలాంటి ప్రభావం చూపదని స్పష్టం చేశారు. సర్వే ద్వారా సేకరించిన డేటా ఆధారంగా ఇంటి అవసరాలకు అనుగుణంగా సమర్థవంతమైన ప్రణాళికల రూపకల్పనకు వీలవుతుందన్నారు.ఈ సమాచారాన్ని కుటుంబాలకు వివరించి.. కుటుంబ వివరాలతో పాటు వివిధ సామాజిక, ఆర్థిక పరామితుల కచ్చితమైన సమాచారాన్ని యాప్ పొందుపరచాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కుటుంబాలకు ఏవైనా అపోహలు ఉంటే తొలగించి, సర్వేను పూర్తిచేయాల్సి ఉంటుందన్నారు. అన్ని సమన్వయ శాఖల సమష్టి భాగస్వామ్యంతో సర్వేను విజయవంతంగా పూర్తిచేసేందుకు క్షేత్రస్థాయి అధికారులు కృషిచేయాలని కలెక్టర్ సగిలి షాన్ మోహన్ పేర్కొన్నాడు.

## విద్యుత్ స్మార్ట్ మీటర్లను తిరస్కరించండి

- ప్రజా చైతన్య యాత్రలో సిపిఎం పిలుపు



కాకినాడ.పెన్ పవర్ మార్చి 12: ప్రజా సమస్యలను ప్రజల నుంచి తెలుసుకుని అవగాహన చేసుకోవడానికి, సమస్యల పరిష్కారానికి ప్రజా పోరాటాలు నిర్వహించడానికి రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం నిర్వహిస్తున్న ప్రజా చైతన్య యాత్ర కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెంలో గత రెండు రోజులుగా సాగుతుంది. ప్రజల నుండి అనేక సమస్యలు వెల్లువెత్తుతున్నాయి. వాటిని సీపీఎం నాయకులు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ముఖ్యంగా ఇంద్రపాలెంలో ఇప్పటికే వ్యాపార సంస్థలకు విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించారని వాటి ఉద్దేశం వాటి పనితీరు ప్రజలకు అవగాహన లేక తీవ్ర ఆందోళనకు గురౌతున్నారని తెలిపారు. డిపాజిట్లు పేరుతో భారాలు ప్రారంభమయ్యాయని భవిష్యత్తులో పెరిగే విద్యుత్ బిల్లుల భారాలు తట్టుకోలేమని ప్రజలు ఆందోళన వ్యకం చేస్తున్నారు.ఈ సందర్భంగా పార్టీ శాఖా కార్యదర్శి సిహెచ్ విజయ్ కుమార్ మట్లాడుతూ స్మార్ట్ మీటర్ల బిగింపు షాపులతో ప్రారంభమయ్యి తరువాత ఇళ్ళకు, వ్యవసాయ పంపుసెట్లకు బిగిస్తారని అయన తెలియజేశారు. మోడీ ప్రభుత్వం ఆదేశంతో రాష్ట ప్రభుత్వం అదానీతో కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా రాష్ట్ర వ్యాపితంగా 41 లక్షల 80వేల మీటర్లు బిగించబోతుందన్నారు. ఈ వ్యవహారమంతా ప్రభుత్వ విద్యుత్ శాఖకు సంబంధం లేకుండా అదానీ సంస్థకు అప్పగించడం భవిష్యత్ ప్రమాదాన్ని హెచ్చరించారు. దీనిపై అవగహన పెంచుకుని ప్రజలు వ్యతిరేకించాలని, స్మార్ట్ మీటర్ల బిగింపును అంగీకరించవద్దని విజయ్ కుమార్ పిలుపు ఇచ్చారు.

ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొనే అనేక సమస్యలను యాత్ర బృందానికి వారు తెలియ జేశారు. ఇంద్రపాలెంలో నీటి సమస్య దారుణంగా ఉందని పంచాయితీ సరఫరా చేస్తున్న నీటిని ఎవరూ తాగడం లేదని, వాడకం నీటిగా మాత్రమే ఉపయోగిస్తున్నామన్నారు. త్రాగునీరు కాకినాడ నుండి డబ్బులకు కొని తెచ్చుకుంటున్నామని తెలియజేసారు. శానిటేషన్ సమస్య తీవ్రంగా ఉండి దోమలు బెడద భరించరానిదిగా ఉందని ఆవేదన చెందుతున్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ అమలు జరగక విద్యార్దులు, తల్లి తండ్రులు ఇబ్బందులు పడుతున్నారు. టెర్మ్ ఫీజులు కట్టించుకోవడం, సర్టిఫికెట్లు కాలేజీలో ఇవ్వడం లేదన్నారు. డ్వాక్రా పేరుతో తీసుకుంటున్న రుణాలకు వడ్డీలు పెరిగి పోతున్నాయని, దొంగతనాలు కూడా పెరిగాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కారించాలని కోరుతున్నారు. ఈ సమస్యలపై సంబందిత అధికారులను కలిసి వినతులు ఇస్తామని తెలియజేశారు.ఈ యాత్రలో పార్టీ నాయకులు సిహెచ్. అజయ్ కుమార్, పెద్దింశెట్టి రామకృష్ణ, టి రాజా, సూర్యం, వాసంశెట్టి చంద్రరావు, అనంత, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్డ్ ప్రాంతంలో గిరిజనేతరులకు ఇళ్ల నిర్మాణం చట్ట విరుద్ధం...

ఆదివాసీ జేఏసీ నాయకులు తెల్లం శేఖర్ డిమాండ్.



దేవీపట్నం,పెన్ పవర్,మార్చి 12: మండలంలో ఇందుకూరు-1లో జరిగిన సమావేశంలో ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ... నిన్న జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాల్లో రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవీ షెడ్యూల్డ్ ప్రాంతంలో 1952 నుండి నివాసముంటున్న గిరిజనేతరులకు పక్క గృహాలు మంజూరు చేయాలన్న వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఆదివాసీ పోరాట యోధులు పోరాటాలు ఫలితంగా వచ్చిన షెడ్యూల్డ్ ప్రాంతంలో 1917,1959,1970 భూ బదలాయింపు చట్టాలకు విరుద్ధంగా పెసా చట్టాలకు విరుద్ధంగా గిరిజనేతరులు శాశ్వత నివాసాలు ఏర్పరచుకోకూడదన్న నిబంధన ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవీకి గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు.ఉదాహరణకు పోలవరం జాతీయ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణం కారణంగా ముంపుకు గురైన గిరిజనేతరలకు షెడ్యూల్ ప్రాంతం ఏజెన్సీ మన్యంలో శాశ్వత పక్క గృహాలు నిర్మించకుండా ప్రభుత్వమే మైదాన ప్రాంతంలో ఉన్న గోకవరం మండలం,కృష్ణుని పాలెం పంచాయితీలో పక్కా శాశ్వత గృహాలు నిర్మించారన్న సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు.ఇప్పటికైనా రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవీ ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీలో గిరిజనేతరులకు అనుకూలంగా పక్కా శాశ్వత గృహాలు షెడ్యూల్డ్ ప్రాంతంలో నిర్మించాలన్న వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలన్నారు.లేదంటే భవిష్యత్తులో ఆదివాసి ప్రజానీకమే ఓటుతో తగిన బుద్ధి చెబుతారన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర,ఆదివాసీ జేఏసీ మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు,ఆదివాసీ మహాసభ ఆర్గనైజర్ అరగంటి వీరభద్ర రెడ్డి,కుంజం వెంకటరమణ,అరగంటి నాగిరెడ్డి,కుళ్ల రామిరెడ్డి,కుళ్ల చిరంజీవి రెడ్డి,కుళ్ల చిట్టబ్బాయి రెడ్డి,చెదల లచ్చిరెడ్డి,తాల్లూరి కన్నారెడ్డి,కెచ్చెల దేవిశ్రీ ప్రసాద్ రెడ్డి,కెచ్చల చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహాసేన రాజేష్ కు పితృవియోగం

- ఫోన్ లో పరామర్శించిన ఎంపీ సానా సతీష్ బాబు
- నివాళులర్పించిన జిల్లా టిడిపి ప్రముఖులు



కాకినాడ.పెన్ పవర్ మార్చి 12 :పితృ వియోగంతో బాధపడున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మహాసేన రాజేష్ ని పార్లమెంట్ సమావేశాల కోసం ఢిల్లీలో ఉన్న రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఫోన్ లో పరామర్శించారు, వారి సూచనలమేరకు మాజీ జిల్లా పరిషత్ ప్రతిపక్ష నేత, తెలుగుదేశం పార్టీ కాకినాడ పార్లమెంట్ ఎన్నికల కోర్డినేటర్ తోట నవీన్,జిజిహెచ్ ఈ.సి. సభ్యులు మేకా లక్ష్మణమూర్తి ఉత్తరకంచి గ్రామంలో వారి స్వగృహం నందు రాజేష్ తండ్రి సరిపల్లి సాధూ సుందర్ సింగ్ కి ఘన నివాళులర్పించారు.

ఈ కార్యక్రమం లో మాజీ ఏ ఎం సి చైర్మన్ కొమ్ముల కన్నబాబు,ఇళ్ళ అప్పారావు, గ్రామ సర్పంచ్ మంతిన శ్రీను, మాజీ ఎంపీపీ కంచుమర్తి రాఘవ,కె. నల్లబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం తీరుపై వైసీపీ యువత పోరు





కాకినాడ.పెన్ పవర్ మార్చి 12: : యువతకు మేలు చేస్తానని చెప్పి గద్దెనెక్కి 9 నెలలు దాటినా వారికోసం ఎటువంటి హామీలు అమలు చేయ కుండా, అభివృద్ధి కార్యక్రమాలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న టీడీపీ కూటమి ప్రభుత్వంపై వైకాపా యువత పేరుతో పోరుకు దిగారు. బుధవారం కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా వైసీపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తమ నిరసన తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రామలింగేశ్వరరావు (రాజా) మాట్లాడుతూ గత తొమ్మిది నెలల కిందట అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమయిందని దుయ్యబట్టారు. అలాగే విద్యార్థులకు ఇవ్వవలసిన అమ్మ ఒడి, మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం, నిరుద్యోగ భృతి, డీఎస్సీ కానీ అమలు చేయలేదని కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఇటువంటి వాటిని ప్రశ్నించకుండా కొంతమంది ఆవిర్భావ సభలు పెట్టుకోవడం శోచయమని తెలిపారు. ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు తప్పా రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన చర్యలు తీసుకోవడంలేదని రాజా దుయ్యబట్టారు. తెలుగుదేశం ప్రభుత్వం ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేపడితే తమ అధినేత వైఎస్ జగన్ ఆదేశం మేరకు ప్రజలకు ఈ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై తమ నిరసన వినిపిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, వంగా గీత, తోట నరసింహం ముద్రగడ పద్మనాభం, నాయకులు దవులూరి దొరబాబు, రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, సుంకర శివప్రసన్న,జమ్మలమడక నాగమణి తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు కాకినాడ బాలా త్రిపుర సుందరి ఆలయం వద్ద ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండా ఎగురువేసి అనంతరము దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడ నుండి పెద్ద ఎత్తున కలెక్టర్ కార్యాలయమునకు బయలుదేరారు.అనంతరం అక్కడ తమ నిరసనను వ్యక్తం చేసి జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలికి వినతి పత్రం అందించారు.

## ద్వారక తిరుమలేశుని సన్నిధిలో పూజలు చేసిన జనసేన నేతలు





గోపాలపురం/ద్వారకాతిరుమల, పెన్ పవర్, మార్చి 12. గోపాలపురం నియోజకవర్గం లోని ద్వారకాతిరుమల లో కొలువైయున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో బుధవారం జనసేన నాయకులు పూజలు చేశారు. ఆ పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు ఆధ్వర్యంలో నాయకులు ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయం బయట ఈనెల 14వ తేదీలో పిఠాపురం చిత్రాలలో జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సువర్ణ రాజు మాట్లాడుతూ జనసేన సైనికులు వీర మహిళలు శుక్రవారం ఉదయం దేవరపల్లి వస్తే అక్కడ నుండి అంతా కలిసి సభా ప్రాంగణానికి చేరుకోవచ్చు అన్నారు. ప్రతి మండలానికి రెండు బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే విజయోత్సవ కార్యక్రమం కు వచ్చే ప్రతి ఒక్కరికి బస్సుతో పాటు భోజన వసతి సైతం కల్పించడం జరిగిందన్నారు. అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు చిర్ర బాలరాజు నేతృత్వంలో కార్యక్రమానికి సంబంధించి దిశా నిర్దేశం చేయడం జరుగుతుందన్నారు. అందరూ క్రమశిక్షణతో మెలుగుతూ ఎమ్మెల్యే బాలరాజు గారి సూచనలు సలహాలను పాటిస్తూ క్రమశిక్షణతో మెలగాలన్నారు. మన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను కొనసాగించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ పార్టీకి సంబంధించిన పలు ముఖ్య విషయాలను తెలియజేసే అవకాశం ఉందన్నారు. అలాగే దేవరపల్లి మండలానికి సంబంధించి జన సైనికులతో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ద్వారకాతిరుమల మండల జనసేన పార్టీ అధ్యక్షులు నరసింహమూర్తి, ఉపాధ్యక్షులు చిలుకూరి ఫణి, తరగల శ్రీనివాసరావు, తోటకూర నాగేశ్వరరావు, మహంకాళి, శేఖర్, పవన్ శివ, సురేష్, పెద్దిరెడ్డి బాలాజీ,పండు, దాసరి శేషారావు, కంబాల సత్తిబాబు, ఆకుల నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## యువత పోరు కార్యక్రమానికి తరలి వెళ్లిన మండల వైసీపీ నాయకులు

గోకవరం పెన్ పవర్ మార్చి 12 : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు విద్యార్థులు యువత పక్షాన నిలుస్తూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై నిరసనలు తెలుపుతూ కాకినాడ జిల్లా పార్టీ అధ్యక్షులు దాడిశెట్టి రాజా ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన యువత పోరు కార్యక్రమానికి గోకవరం మండలం వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున కార్లలో, బైక్ లలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల వైసీపీ నాయకులు మాట్లాడుతూ జగ్గంపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మాజీ మంత్రి తోట నరసింహం పిలుపు మేరకు యువత పోరు కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలి వెళ్లడం జరిగిందని తెలిపారు.ముందుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావించి నేటికి 15 సంవత్సరాలు అయిన సందర్భంగా స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం కాకినాడ సిటీ పార్టీ కార్యాలయం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు పార్టీ ముఖ్య నేతలతో కలిసి భారీ ఎత్తున ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కి వినతిపత్రం అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల పార్టీ అధ్యక్షులు పాటి రాంబాబు, సుంకర వీరబాబు, మాజీ సొసైటీ అధ్యక్షులు దాసరి చినబాబు, వైసిపి లీగల్ అడ్వైజర్ గుల్లా ఏడుకొండలు, బిజ్జి రాజు, బడితబోయిన చిన్ని బాబు, కే సుమంగళి,దంగెటి వెంకటరత్నం, ఇనకోటి సూర్యారావు, పెద్దిరాజు,లంజపల్లి కృష్ణ, పాల్గొన్నారు.



## వేలంక రామాలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో జ్యోతుల చంటిబాబు.





కిర్లంపూడి, పెన్ పవర్,మార్చి 12:కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, వైసీపీ నాయకులు కిర్లంపూడి మండల సీనియర్ వైసీపీ నాయకులు దోమాల గంగాధర్,వైసీపీ నాయకులు లక్ష్మణ్ దొర పాల్గొన్నారు.

ఈ సందర్భంగా చంటి బాబు ను వేలంక గ్రామ సర్పంచ్ రాయుడు స్వామి, ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో అడబాల శ్రీను, గండే కాసులు, శెట్టి శ్రీనివాస్, వై వెంకట్రావు, సొంటి పాము, దోమాల రాజా, దేవర దావీదు, వైభాల బాబ్జి, ఎం సతీష్ ఆలయ కమిటీ వారు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మెరుగైన సమాజం కోసం మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలి- మల్లాడి రాజేంద్ర




కాకినాడ.పెన్ పవర్ మార్చి 12: మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ వ్యాపకాలతో యువత తమ విలువైన జీవితాలు పాడు చేసుకోవద్దని కాకినాడ జనసేన నాయకులు, మల్లాడి రామారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ డా మల్లాడి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. తమ ట్రస్ట్ తరపున త్వరలో మత్తుపదర్థాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇటీవల కాలంలో మన సమాజంలో ఈ మత్తు పదర్థాల వాడకం పెరగడం వల్ల అనేక దుర్ఘటనలు జరుగుతున్నాయన్నారు. డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాలు ఎక్కడ ఉన్నా పోలీస్ శాఖకు వెంటనే సమాచారం ఇచ్చి నియంత్రించాల్సిన భాధ్యత మనపై ఉందన్నారు. క్షణికావేశంలోనే వీటి వ్యాపకానికి యువత గురౌతున్నారని, వారికి అవగాహన కల్పించి ఇటువంటి చెడు అలవాట్లు నుండి దూరం చేయడమే తమ ట్రస్ట్ ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ బిందు మాధవ్ హాజరవుతారని, ఈ మేరకు ఆయనను కలిసి కార్యక్రమ నిర్వహణ వివరాలు తెలియజేసారు.

# భూసార పరీక్ష ఫలితాలు,ఎరువులు వినియోగంపై రైతులు అవగాహన కలిగి ఉండాలి.





**కిర్లంపూడి, పెన్ పవర్,మార్చి 12:** భూసార పరీక్షలు, ఎరువులు వినియోగంపై రైతులకు అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో రైతులకు అవగాహనా సదస్సులు నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ, శాఖ అధికారిని జోకా అమృత తెలిపారు.

మండలంలో ఎస్ తిమ్మాపురం,బూరుగుపూడి,చి ల్లంగి గ్రామాల్లో భూసార పరీక్షా ఫలితాలపైనా, ఎరువులు వినియోగం పైనా రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగిందని ఏవో జోకా అమృత తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా రీసెర్చ్ సెంటర్ డిప్యూటీ డైరెక్టర్ హరి,ఏఓ సంజీవ్, సామర్లకోట భూసార పరీక్ష కేంద్రం ఎ ఓ, ఎన్ సుధా మాధురి, పలువురు అధికారులు రైతులకు శిక్షణ ఇచ్చారు. భూసార పరీక్షల అనంతరం ఫలితాలను ఆధారంగా చేసుకుని రైతులు తమ పొలాలలో ఎంతెంత మోతాదులో ఎరువులు వేయాలో రైతులకు విపులంగా వివరించారు.సమస్యాత్మక భూములు ఏమన్నా ఉన్నట్లయితే చౌడు భూములు,ఆమ్ల భూములు రైతులకు అక్కడ చేపట్టవలసిన యాజమాన్య తల గురించి తెలియజేశారు.రైతులు తప్పనిసరిగా తమ పొలాల్లో పచ్చిరొట్ట ఎరువులు వేయాలని, తద్వారా భూసారం పెరుగుతుందని తెలియజేశారు. ప్రస్తుత రోజుల్లో భూసారం చాలా తక్కువగా ఉంది కాబట్టి రైతులందరూ భూమిని సారవంతంగా చేసుకోవాలని, దానికి అనుగుణంగా మనకి దిగుబడి పెరుగుతుందని తెలియజేశారు.ప్రతి మూడు పంటలకు ఒకసారి భూసార పరీక్షలు చేయించుకోవాలని, దమ్ములో తప్పనిసరిగా ముడి జింకును ఎకరాకు 20 కేజీలు ప్రతి మూడు పంటలకు ఒకసారి వేయాలని వారు రైతులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడిఏ, ఎన్ దైవకుమార్, డి ఆర్ సి ఎ డి ఎ,మాధవి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా 15వ.వైసిపి ఆవిర్భావ దినోత్సవం



**వి.ఆర్.పురం పెన్.పవర్.మార్చి12:**మండలంలోని రేఖపల్లి గ్రామంలోబుదవారం వై.సి.పి మండల నాయకులు వై.యస్.ఆర్.సిపి మండల కన్వీనర్,మాదిరెడ్డి సత్తిబాబు ఆద్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరెడ్డి,విగ్రహం వద్ద వైసీపీ పార్టీ జండాను ఎగురవేసి,15వ.ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్బంగా మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు,జిల్లా నాయకులు బొడ్డు సత్యనారాయణ మాట్లాడుతూ వై.యస్.ఆర్.సిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి,పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అందించారని,ఇప్పుడు ఉన్న కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కనపెట్టారని,రాష్ట్ర ప్రజలు చూస్తున్నారని,రానున్న రోజులలో మళ్ళీ వై.యస్.ఆర్.సిపి విజయం ఖాయమని, వారన్నారు.ఈ కార్యక్రమం లో యస్.సి సెల్ రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య,జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలు,రాజుపేట ఉప సర్పంచ్ ముంజుపు రాము, వడ్డీగూడెం ఉపసర్పంచ్ కోట్ల శ్రీను,కార్యకర్తలు యస్.సి సెల్ నాయకులు చీమల కాంతారావు,మండల నాయకులు మామిడి బాలాజీ,కార్యకర్తలు ముత్యాల సుమన్,మడకం కన్నారావు,ముత్యాల రామారావు,బొడ్డు సంతోష్, పలివెల పవన్,వరక రాజేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో వైసిపి ఆవిర్భావ దినోత్సవం



**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 12:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం జగ్గంపేటలో ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి, మాజీ పార్లమెంటు సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తోట నరసింహం, తోట శ్రీ రాంజీ ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జగ్గంపేట నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కాకినాడలో జరిగే యువత పోరు కార్యక్రమానికి కార్లు, మోటార్ బైకులపై భారీ స్థాయిలో ర్యాలీగా బయలుదేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**గంగవరం, పెన్ పవర్, మార్చి 12:**గంగవరం మండలం నెల్లిపూడి లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంపచోడవరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ పార్టీ అని ఆమె అన్నారు కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నెల్లిపూడి అంబేద్కర్ సెంటర్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి ,అంబేద్కర్ లకు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి భారీ కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ అప్పలరాజు గంగవరం వైరాంబరం ఎంపీపీ లు పల్లాల కృష్ణారెడ్డి , ఆనంద్ జడ్పిటిసి బేబీ రత్నం, వెంకటలక్ష్మి, రంపచోడవరం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు తాతపూడి ప్రకాష్ వైస్ ఎంపీపీ రామ తులసి, గంగాదేవి, డి సి సి బి మాజీ డైరెక్టర్ వై వెంకటేశ్వరరావు నెల్లిపూడి ఎంపీటీసీ కనకలక్ష్మి మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు కె ఎస్ ప్రభాకర్ సర్పంచులు రమణమ్మ మరిడమ్మ మొల్లేరు సొసైటీ డైరెక్టర్ పిల్ల నాగేశ్వరరావు కొత్తాడ కామరాజు దొర మాజీ సర్పంచ్ సంకురు దొర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

# రోడ్డు నిర్మాణ పనులు అడ్డుకున్న స్థానికులు.

## ఎంపీపీ తోట రవి, తోట గాంధీ చొరవతో చేపట్టిన రహదారి పనులు





**కిర్లంపూడి, పెన్ పవర్, మార్చి 12:** రాజుపాలెం గ్రామం నుండి వీరవరం వెళ్ళే రహదారి నిర్మాణ పనులను స్థానికులు ఆపేందుకు ప్రయత్నం చేశారు. విషయం తెలుసుకున్న ఎంపిపి తోట రవి,తోట గాంధీ సంఘటనా స్థలానికి చేరుకుని వారితో పాటు సైట్ ఇంజనీర్ శ్రీనుతో కలిసి రహదారి నిర్మాణ ప్రదేశం అంతా పరిశీలించారు. వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో రోడ్డు పనులు నిలిచి పోయాయని,కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత జగంపేట ఎమెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అద్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ ఆద్వర్యంలో ఈ రోడ్డు మొదలు పెట్టడమే కాకుండా పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో గంధం ఈశ్వరరావు,పోకల దొరబాబు మాజీ ఎమ్ పి టీసి, గొడే దొరబాబు, సూరిబాబు తదితరులు ఉన్నారు.

# జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ పిలుపు



**రాజవొమ్మంగి పెన్ పవర్ మార్చ్ 12:** ఈనెల 14వ తేదీన పిఠాపురం లో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న జనసేన పార్టీ ఆవిర్భావ సభకు రాజవొమ్మంగి మండలం నుండి జనసేన పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో వెళ్లి సభను విజయవంతం చేయాలని పిలుపు బుధవారం రాజవొమ్మంగి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ప్రాంగణంలో జనసైనికులతో మండల ప్రధాన కార్యదర్శి పి వి ఎస్ అప్పారావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించరు ఈ సందర్భంగా జనసేన నాయకులు గుర్రం సాయి మీడియతో మాట్లాడుతూ జనసేన పార్టీ వీర మహిళ పాతర సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో రంపచోడవరం నియోజకవర్గంలో మర్చి 14న, 11 మండలాలకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాజవొమ్మంగి మండలానికి 5 బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని జన సైనికులు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కలిసే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు . జనసేన నాయకులు పసగడుగుల గోపికృష్ణ మాట్లాడుతూ ఆవిర్భావ సభకు వెళుతున్న వారందరికీ బస్సులలో మంచినీటి భోజన సదుపాయాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి పంచాయతీ ఇంచార్జి పరిశిక దుర్గా సుమంత్, పాడి వీరబాబు, రాజాని నాని బాబు, కర్రి అరవింద్, గూడుపు రాజు,బగ్గు కృష్ణార్జున, కడిమి ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# కరగపాడులో ఘనంగా విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవం



**గోపాలపురం, పెన్ పవర్, మార్చి 12.** మండలంలోని కరగ పాడు గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి, గణపతి, జాంబవంతుడు విగ్రహాల ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమం బుధవారం ఉదయం ఘనంగా జరిగింది. 10వ తేదీ నుండి ఈ మహోత్సవాలు జరుగుతూనే ఉండగా బుధవారం ఉదయం వేద పారాయణం, విఘ్నేశ్వరపూజ, గోపూజ, మండప పూజ అనంతరం శ్రీ గణపతి, జాంబవంతుడు,తో పాటు 21 అడుగుల శ్రీ అభయ ఆంజనేయ స్వామివారి విగ్రహాలనుఉదయం 10 గంటల 42 నిమిషాలకు వేదమంత్రోచ్చారణల మధ్య మేళ తాళాలు, భక్తజన సందోహంతో ప్రతిష్టించారు.మహోత్సవ కార్యక్రమం విద్వరణ్య ఆశ్రమం స్వామీజీ సాధు ప్రసాద్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం మహా పూర్ణాహుతి, జీవ కళన్యాసము, నేత్రో నిర్మలనం, కుంభ బలి, గో దృష్టి, సర్వదర్శనం, బూర్లు పోయుట, నీరాజన మంత్రపుష్పములు, ఆశీర్వచనం వంటి కార్యక్రమాలు పొన్నాడ వెంకట నారాయణ శర్మ కుమారులు పవన్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ, గ్రామ భక్తుల సహకారంతో భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధి సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. మారు మూల కుగ్రామంలో ఇటువంటి విగ్రహాలను ఏర్పాటు చేయడంతో చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. అలాగే గ్రామ ఆడపడుచులు, బంధువులు, స్నేహితులుతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మిన నాగలక్ష్మి నాగరాజు దంపతులు గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల సుబ్రమణ్యం కొవ్వూరు పాడు గ్రామ మాజీ సర్పంచ్ రంగరాజు గ్రామ ప్రముఖులు ఆకుల గంగారావు, గెల్లా శ్రీనుబాబు, తదితరులు పాల్గొన్నారు.

## భగవంతుని ఆశీస్సులు అందరి పైనా ఉండాలి.

-ప్రత్తిపాడు నియోజకవర్గం వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు.






**కిర్లంపూడి, పెన్ పవర్, మార్చి 12:** ఆ భగవంతుని ఆశీస్సులు ప్రతి ఒక్కరి పైనా ఉండాలని ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. బుధవారం కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ముద్రగడ గిరిబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ భగవంతుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలన్నారు. విగ్రహ ప్రతిష్టకు హాజరైన గిరిబాబు ను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులుకి గిరిబాబు ధన్యవాదాలు తెలిపారు.

గ్రామస్థులు చూపిస్తున్న అభిమానం ఎప్పటికీ మా కుటుంబం మరువ లేనిది అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

## జనసేన ఆవిర్భావ సభకు భారీగా తరలిరావాలని పిలుపు



**గంగవరం, పెన్ పవర్ ,మార్చి 12:**ఈ నెల 14న పిఠాపురంలో జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభకు మండలం నుండి అధిక సంఖ్యలో తరలి రావాలని జనసేన మండల కమిటీ అధ్యక్షుడు కే సిద్దు కోరారు. పవన్ కళ్యాణ్ అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. సభకు వచ్చే వారికి సౌకర్యంగా గంగవరం మండలం నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. జనసేన సిద్ధాంతాలు, లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ సభ ఎంతో కీలకమని పేర్కొన్నారు.

# అభివృద్ధి ప్రతి గ్రామానికి.. సంక్షేమం ప్రతి ఇంటికి చేరాలనే కొత్త ఆలోచనతో ప్రభుత్వం పనిచేస్తుంది

### పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



**కాకినాడ.పెన్ పవర్ మార్చి 12 :**అభివృద్ధి ప్రతి గ్రామానికి.. సంక్షేమం ప్రతి ఇంటికి చేరాలనే కొత్త ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ లు పనిచేస్తున్నట్లు రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

బుధవారం కాకినాడ రూరల్ నియోజకవర్గం పండూరు గ్రామంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్..కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, కుడా చైర్మన్ తుమ్మల బాబు, పౌరసరఫరాల అధికారులు ఇతర ప్రజాప్రతినితో కలిసి పాల్గొన్నారు.

తొలుత పండూరు గ్రామంలోని పౌరసరఫరాల శాఖకు సంబంధించి ఎండియు ఆపరేటర్ ఏ.చిట్టిబాబు పంపిణీ చేస్తున్న నిత్యవసర సరుకులు నాణ్యతను పరిశీలించారు. అనంతరం రచ్చబండ కార్యక్రమంలో పండూరు గ్రామస్తుల నుంచి సమస్యలు తెలుసుకున్నారు. పింఛన్లు మంజూరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు నిర్మాణం, కలుషితమైపోయిన పండూరు చెరువును బాగు చేయడంతో పాటు చుట్టూ వాకింగ్ ట్రాక్, స్మశాన వాటిక, తమ్మవరం భూములు వంటి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ఎంతవరకు ప్రజలకు చేరుతున్నాయో, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలను తెలుసుకునేందుకు రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేసేమన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి ప్రతి గ్రామానికి..సంక్షేమం ప్రతి ఇంటికి చేరాలనే కొత్త ఆలోచనతో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, గౌరవ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ లు పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. పండూరు గ్రామంలో ఉన్న 1,834 గృహాలకు గాను 1,682 బియ్యం కార్డుదారులకు దీపం-2 పథకం కింద నూటికి నూరు శాతం లబ్ధి పొందుతున్నారన్నారు. దీపం -2 పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందించమన్నారు. మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మహిళలకు సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో రోడ్లు, కాలువలు, పంచాయతీ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని మంత్రి తెలిపారు. గ్రామస్తులు కోరిక మేరకు వచ్చే ఏడాది వేసవి నాటికి పండూరు చెరువును ఆధునీకరించి గ్రామస్తులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడంతోపాటు వాకింగ్ ట్రాక్ ఉపాధి హామీ పథకం కింద ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటాన్నారని దినిలో భాగంగా పంచాయతీల అభివృద్ధికి చర్యలు చేపడం జరిగిందన్నారు. ప్రజలకు అవసరమైన తాగునీరు ఇతర అవసరతలను గ్రామపంచాయతీ ద్వారా ఒక ప్రణాళిక ప్రకారం పని చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం పై ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దన్నారు. ప్లాస్టిక్ బియ్యం అంటూ చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలకు పౌష్టికాహారాన్ని అందించాలనే లక్ష్యంతో ఫోర్టుఫైడ్ బియ్యాన్ని కలిపి అందిస్తున్నామన్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కిలో బియ్యానికి రూ.46.10పైసలు ఖర్చు చేస్తుందని దానిని ప్రతి ఒక్కరు సద్విని చేసుకోవాలని మంత్రి సూచించారు. పౌరసరఫరాల ద్వారా ప్రతినెల బియ్యంతో పాటు పంచదార, రూ.60లకే కందిపప్పును అందిస్తుందన్నారు. భవిష్యత్తులో రాగులు, ఇతర మిల్లెట్స్ కూడా ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.రాష్ట్రంలో తొలిసారిగా మే నెల నుంచి పాఠశాలలు తెరిచే సమయానికి సన్న బియ్యంతో మధ్యాహ్నం భోజనం పథకాన్ని అమలు చేయనున్నట్లు రాష్ట్ర మంత్రి మనోహర్ పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థులతో పాటు సంక్షేమ వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాల్లో ఈ సన్నబియ్యం అందించడం జరుగుతుందన్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం 1లక్ష 14వేల మెట్రిక్ టన్నులు రైతులు నుంచి కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో అధికార యంత్రం అహర్నిశలు కృషి చేస్తున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా 220 కోట్లు రూపాయలు ప్రతినెల పింఛన్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ఏప్రిల్ నుంచి కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు పంపిణీ చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని ఆయన తెలిపారు. అదేవిధంగా మే నెల లో రూ.9,600 కోట్లతో తల్లి వందనం పేరుతో 15 వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయతీలో ఒకేరోజు గ్రామసభ నిర్వహించి, గ్రామ సభ తీర్మానాలు చేసి ప్రతి గ్రామంలో కూడా సిమెంట్ రోడ్డు నిర్మాణం ప్రారంభించారని తెలిపారు. 2028 నాటికి ఇంటికి జలజీవన్ మిషన్ పథకం కింద కుళాయిలు ద్వారా తాగు నీరు అందివడం జరుగుతుందని తెలిపారు. మహిళల భద్రత విషయంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించేవారిని, సోషల్ మీడియాలో దుష్ప్రచారాలు చేసే వారి పైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ సందర్భంగా హెచ్చరించారు. మహిళలకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందన్నారు. చుక్కల భూముల సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. గతంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించినప్పటికీ మరొకసారి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పండూరు గ్రామ ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఆదర్శవంతమైన గ్రామంగా పండూరును తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ సందర్భంగా తెలిపారు. పదవ తరగతి పరీక్షల్లో 580 మార్కులు సాధించిన పండూరు గ్రామ విద్యార్థి లక్ష్మీ దుర్గను మంత్రి మనోహర్ ప్రత్యేకంగా అభినందించారు.కార్యక్రమంలో కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ప్రజలకు ఎంతవరకు చేరుతున్నాయి, ప్రభుత్వ పరిపాలనలో ప్రజలు మార్పు ఏమైనా కోరుకుంటున్నారా, ఇతర ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు పండూరు గ్రామంలో రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పండూరు గ్రామంలో చాలావరకు సమస్యలు పరిష్కరించడం జరిగిందని, ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామంలో మూడు సీసీ రోడ్లు నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గ్రామంలో ఇంకా సమస్యలు ఉన్నట్లయితే మంత్రి గారి దృష్టికి తీసుకువచ్చినట్లైతే వాటిని పరిష్కారం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. కాకినాడ రూరల్ నియోజకవర్గంలో వాకలపూడి, కాకినాడ రూరల్, పండూరులో గ్రామాల్లో మూడు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయగా ఈరోజు మంత్రి నాదెండ్ల మనోహర్ చేతులు మీదుగా ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చేందుకు సుమారుగా 500 కుట్టు మిషన్లు వచ్చాయని ఆయన తెలిపారు. పండూరు గ్రామంలో సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే నానాజీ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ ఎం.దేవులా నాయక్, డీఎస్వో ఆర్ఎస్.సత్యనారాయణ రాజు, పండూరు ఎంపిటిసి అనంతలక్ష్మి, కాకినాడ రూరల్ మండలం అధికారులు, గ్రామ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉమెన్ ఫ్రెండ్లీ అవార్డు కు ఎంపిక కావడం అభినందనీయం

సర్పంచ్ గుణ్ణం రాంబాబు



**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 12:**డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఉమెన్ ఫ్రెండ్లీ అవార్డు కు ఆలమూరు ఎంపిక కావడం అభినందనీయమని గుమ్మిలేరు గ్రామ సర్పంచ్ గుణ్ణం రాంబాబు వ్యాఖ్యానించారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్దకు బుధవారం ఆయన విచ్చేసి సర్పంచ్ నేలపూడి లావణ్య, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.మోక్షంజలిని పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఉమెన్ ఫ్రెండ్లీ అవార్డు పోటీలకు ఎంపిక కావడం గ్రామస్తుల అదృష్టం గా భావిస్తున్నానన్నారు. అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జాతీయ స్థాయిలో ఉమెన్ ఫ్రెండ్లీ అవార్డును దక్కించుకోవాలని ఆయన ఆకాక్షించారు. నాతి కుమార్ రాజా, వి.విజయ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సమాజ పురోభివృద్ధిలో "మహిళలదే" ప్రథమస్థానం.

పారా సంస్థ డైరెక్టర్ థామస్ పల్లెతానం.



**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 12:**నేటి సమాజంలో జాతి నిర్మాణం, సమగ్రత, సామరస్యత, శాంతి పెంపొందించడంలో మహిళలదే ప్రథమ స్థానమని ఐక్యరాజ్యసమితి మాజీ సభ్యులు, పారా సంస్థ డైరెక్టర్ థామస్ పల్లెతానం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ ఆవరణలో రావులపాలెం పారా సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా సర్పంచ్ నాతి లావణ్య కుమార్ రాజా అధ్యక్షతన బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మహిళలు ఒక అమ్మగా జన్మనిస్తుందని, భార్యగా బాధ్యతలను మోస్తుందని, ఓ అక్కగా కష్టాల్లో తోడు నిలుస్తుందని, చెల్లిగా స్నేహాన్ని చిలిపి అల్లర్లను పరిచయం చేస్తుందని, కూతురిగా ప్రేమను పంచుతుందని ఇలా ఎన్నో రకాలుగా మహిళలు ఏదో ఒకచోట తమ కర్తవ్యన్ని నిర్వర్తిస్తూనే ఉన్నారన్నారు. కనులు తెరిచిన క్షణం నుంచి బంధం కోసం, బాధ్యత కోసం, కుటుంబం కోసం, అందర్నీ కనుపాపలా తలచి, ఆత్మీయత పంచి, తనవారి కోసం అహర్నిశలు కష్టించి, వారిని సహించి, వారి భవిష్యత్తు గురించి, తన ఇంటిని నందనవనం చేసే స్త్రీ మూర్తికి పాదాభివందనమన్నారు. మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తూ, స్వయం సమృద్ధి సాధించిన సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. అలాగే మహిళా సాధికారతయే జాతి సాధికారతని, కుటుంబానికి, సమాజానికి, దేశాభివృద్ధికి మహిళల సేవ, త్యాగం కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పారా సంస్థ కోఆర్డినేటర్ జి.దుర్గ, కార్యదర్శి కె.మోక్షంజలి, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగలక్ష్మి, మహిళా పోలీస్ రత్నకుమారి, అంగన్వాడీలు, పలువురు మహిళలు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ పై ప్రమాదాల నివారణకు చర్యలు.

డిఎస్పి మురళీమోహన్.



**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 12:**216 ఏ జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు కొత్తపేట డివిజనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్.మురళీమోహన్ అన్నారు. మండల పరిధిలోని జొన్నాడ నుంచి మడికి వరకు 9 కిలోమీటర్ల మేర క్షేత్రస్థాయిలో ప్రమాద స్థలాలను సిఐ సిహెచ్.విద్యాసాగర్ తో కలిసి ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధి జాతీయ రహదారిపై 7 డివైడర్లు ఉన్నాయన్నారు. ఈ ప్రదేశాలలో పూర్తిస్థాయిలో ప్రమాదాలు అరికట్టేందుకు తీసుకోవలసిన చర్యలపై స్థానికుల నుండి సమాచారం సేకరిస్తున్నట్లు తెలిపారు. అలాగే చెముడులంక హైస్కూల్, చెముడులంక పరిధి, మడికి మార్కెట్ ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించామన్నారు. రాత్రులు జరిగే ప్రమాదాల నివారణకు పరిపూర్ణమైన విద్యుదీకరణ డివైడర్లు వద్ద ఏర్పాట్లు చేయాలని స్థానికులు అడిగారన్నారు. అలాగే చొప్పెల్ల నుండి మడికి వరకు సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారన్నారు. దీనిపై జాతీయ రహదారి అధికారులతో మాట్లాడతామని ఆయన తెలిపారు. అలాగే జొన్నాడ సెంటర్ వద్ద జాతీయ రహదారిపై ఫ్లై ఓవర్ నిర్మాణంలో జాప్యం పైన ఆయన ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ఎం.అశోక్, ఎస్.రాము, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**రాజవొమ్మంగి పెన్ పవర్ మార్చ్ 12:** రాజవొమ్మంగి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు రాజవొమ్మంగి స్థానిక గాంధీ బొమ్మ సెంటర్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ అనంత బాబు మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి రామకృష్ణ పిలుపు మేరకు వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్ రాజు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు గుర్తుచేస్తూ ఈ భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు పథకాలు అందించారని కొనియాడారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులకు స్వీట్స్ పండ్లు పంపిణీ జరిగింది.

ఈ కార్యక్రమానికి జడ్డింగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు బొడ్డు వెంకటరమణ, యువజన అధ్యక్షులు,నాగులపల్లి కుశరాజు, మండల ఉపాధ్యక్షులు, కనిగిరి దుర్గాప్రసాద్, కో ఆప్షన్ నెంబర్, అడపా కామేష్, సింగిరెడ్డి రవి, కనిగిరి వీరబాబు, ఆధ్యా రమేశ్, వార్డ్ మెంబర్, లక్ష్మి గుండేపల్లి జీవా, యువ నాయకులు, సాయి, అడిగర్ల గజ్జియా, ఆడ్లబోయిన నూకరాజు, అనపర్తి నాగు, తదితరులు పాల్గొన్నారు...

## జగ్గంపేట నుంచి 20వేల మందితో పిఠాపురం సభకు





జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్

**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 12:** జగ్గంపేట పరిణయ ఫంక్షన్ హాల్ లో జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభకు సంబంధించి జగ్గంపేట నియోజకవర్గ నాలుగు మండల జనసైనికులను సమాయత్తం చేయడానికి ఆవిర్భావ సభ జగ్గంపేట నియోజకవర్గం కోఆర్డినేటర్లు గాంధీ, శ్యాం సుధాకర్ రావు ఆధ్వర్యంలో జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పర్యవేక్షణలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్లు మార్చి 14న జరిగే ఆవిర్భావ సభకు నాలుగు మండల జనసైనికులతో విడివిడిగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆవిర్భావ సభకు భారీ జనాల్ని తరలించడానికి జనసైనికులకు దిశా నిర్దేశం చేశారు. కోఆర్డినేటర్ అయిన గాంధీ మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గంలో మొన్న 8 వ తారీఖున నిర్వహించిన నియోజకవర్గ స్థాయి మీటింగ్ అత్యంత అద్భుతంగా తుమ్మలపల్లి రమేష్ నిర్వహించారన్నారు. అలాగే నియోజకవర్గ ప్రజలను జనసైనికులను జనసేన కార్యకర్తలను ఆవిర్భావ సభకు తరలించడానికి నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ భారీ స్థాయిలో వాహనాలు ఏర్పాటు చేస్తున్నారు కాబట్టి జన సైనికులు అందరూ కూడా తుమ్మలపల్లి రమేష్ నాయకత్వంలో 14వ తారీఖున భారీ స్థాయిలో పిఠాపురం కదిలి రావాలన్నారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారి ఆవిర్భావ సభ ఒక పండగ వాతావరణంలో జరుపుకోవడానికి పవన్ కళ్యాణ్ ప్రతి ఒక్కరిని పేరుపేరునా ఆహ్వానిస్తున్నారన్నారు. అలాగే జగ్గంపేట నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో జన సైనికులు ఇంటింటికి వెళ్లి అందరిని ప్రజల్ని ఆహ్వానిస్తున్నారని ఆవిర్భావ సభకు జగంపేట నియోజకవర్గం నుంచి 20వేల మందితో హాజరవుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు అక్కల గాంధీ, శ్యామ్ సుధాకర్ రావు, మరిసే రామకృష్ణ, ఉలిసి అయిరాజు, సింగలూరి రాందీపు, గోకవరం మండల టౌన్ ప్రెసిడెంట్ మురళీకృష్ణ, అరినే రాజేష్, ఎంపీటీసీ దొడ్డ శ్రీను, ఎల్లపు దొరబాబు, సీనియర్ నాయకులు కంచే కోటీ, నల్లల శివ, గంధం ప్రభాకర్, కాకిలేటి బాబ్జి, డేగల విజయ్, శివరామకృష్ణ, మిరియాల గాంధీ, నాని, గంటా తేజ, సత్తి సోమరాజు, పితాని వీరబాబు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## నూకాలమ్మ జాతరకు ఆలయ కమిటీ సభ్యులు సమావేశం

**రాజవొమ్మంగి పెన్ పవర్ మార్చ్ 12:** ఏజెన్సీ ప్రాంతమైన రాజవొమ్మంగి గ్రామంలోని ఎన్నో ఏళ్ల నుంచి నూకాలమ్మ వారి జాతర నియమనిష్ఠలతో ఘనంగా నిర్వహిస్తారు ఉగాది రోజు మండలంలోని ఉన్న చుట్టుపక్క గ్రామస్తులు కలిసి అంగరంగ వైభవంగా దేవతకు పూజలు అందిస్తారు అనేక రకాల నృత్యాలతో ఆటపాటలతో ప్రజల్ని ఆకట్టుకునే విధంగా ఈ జాతర నిర్వహిస్తారు ఈ జాతరకు ఎటువంటి ఆటంకం కలగకుండా బుధవారం నాడు స్థానిక నూకాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు నాయకులు సలహాలు సూచనలతో ఈ జాతర నిర్వహించడం జరుగుతుందని రాజవొమ్మంగి, సర్పంచ్ అన్నారు



# నీటి కాసుల వ్యాధి (గ్లకోమ) పై అవగాహన సదస్సు..

45 సంవత్సరాలు దాటినతర్వాత విధిగా నేత్రపరీక్షలుచేయించాలి......జిల్లావైద్య ఆరోగ్యశాఖాధికారి డా. భాస్కరరావు





**కురుపాం, పెన్ పవర్, మార్చి - 12,** "సర్వేంద్రియానం నయనం ప్రధానం" ఈ సృష్టిలో మానవునికి అన్నిటికంటే అపురూపమైనది, ప్రాధాన్యత కలది దృష్టి. కంటి వెలుగు లేకపోవడం అనేది ఒక శాపం. ఈ రోజు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నేత్ర వైద్య విభాగం మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా గ్లకోమ వ్యాధి పై అవగాహన సదస్సు,నివారణ చర్యలు,నేత్ర పరీక్షలునేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికరి డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కంటి ఆరోగ్యం సంరక్షణపై అవగాహన పెంపొందించుకోవాలి. ముఖ్యముగా రక్త పోటు వున్నవారు గ్లకోమ పరీక్షలు చే యించుకోవడానికి ముందుకు రావాలనే ఉద్దేశంతో ప్రతి ఏడాది మార్చి 2 వ వారం వారోత్సవాలు ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుంది. నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాలు ప్రకారం అందత్వ కేసుల్లో 5 శాతం గ్లకోమ అంధత్వం ఆక్రమించి ఉన్నదని తెలుపుతుంది. మనదేశంలో 68 లక్షల మంది ఒకటి లేదా రెండు కళ్ళలో అంధత్వంతో బాధపడుతున్నట్టు, వీరిలో 10 లక్షల మంది రెండు కళ్ళు కూడా అంధత్వం వలన పూర్తిగా దృష్టి కోల్పోయారని అన్నారు. నేత్ర వైద్య నిపుణులు డా వెంకటేష్ మట్లాడుతూ వ్యాధి లక్షణాలు వున్నప్పుడు సకాలంలో సరైన చికిత్స పొందకపోవడం వలన, నిర్లక్ష్యం చేయడం వల్ల శాశ్వతంగా అంధత్వం పొందుతున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నేత్ర పరీక్షలు నిర్వహించారు. జిల్లాలో ఆప్తలమిక్ అధికారులు మరియు నేత్ర సహాయకులు ద్వారా నేత్రదానంపై అవగాహన సదస్సులు, ర్యాలీలు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా శ్యామల, డా విజయమోహన్ జిల్లా ఎన్ జి ఓ అధ్యక్షులు కిషోర్, నేత్ర వైద్య అధికారి శ్రీనివాసరావు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రామిస్ లాండ్ ట్రైబల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గిరిజన విద్యార్థులకు స్టేషనరీ మరియు పౌష్టికాహారం పంపిణీ




**అనంతగిరి పెన్ పవర్ మార్చి 12.**ప్రామిస్డ్ లాండ్ ట్రైబల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం అనంతగిరి మండలం కాశీపట్నం, కొత్తూరు లక్ష్మీపురం, పల్లం వలస, సరవాని పాలెం, బంగారం పేట, గంగవరం, దింస రాయి, అనంతగిరి, లక్ష్మీ పురం, బీసు పురం, మర్ధ గూడ, వెంకయ్య పాలెం, బల్య గూడ, కితలంగి గ్రామాలలో గల పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, టేబుల్ బుక్స్, పెన్నులు, పెన్సిల్స్, ఎరేజర్స్, వేరు శనగలు, చక్కీలు, బిస్కెట్స్, స్నానపు సబ్బులు, సుమారు 512 మంది పేద పిల్లలకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని ఆసంస్థ ప్రతినిధులు దీసరి దేము దమ్మ, ఉపాటి చిన అప్పారావు, తెలిపారు వీరితో ఆ సంస్థ సిబ్బంది దీసరి బుదు, రాజు, జన్ని సింహాద్రి స్వాభి అప్పలరాజు, పాంగి ప్రసాద్ సమర్ది కృష్ణ. పాల్గొన్నారు.

## పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అట్టలు, పెన్ను, ప్రిన్సి పాల్ కు అందజేసిన వీరేష్ చంద్ర దేవ్ సిబ్బంది..





**కురుపాం, పెన్ పవర్, మార్చి - 12,** పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలం దొరజమ్ము గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అట్టలు పెన్నులు పెన్సిల్స్ అందజేసిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ సిబ్బంది
ఈ సందర్భంగా విరేష్ చంద్ర దేవ్ పర్సనల్ సిబ్బంది కాదా చంటి, శేషు మాట్లాడుతూ వీరేష్ చంద్ర దేవ్ ఆదేశాలతో ఈనెల 17వ తేదీ నుంచి జరగనున్న పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు సిద్ధమవుతున్న నేపథ్యంలో అట్టలు, పెన్నులు, పెన్సిల్స్ ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు. బాగా చదివి 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు.
: శివ్వన్న పేట గిరిజన సంక్షేమ కళాశాల, పాఠ శాల లో విద్యార్థులకూ 16 ఫ్యాన్లు, 30 లైట్స్ ను వితరణ గా టిడిపి రాష్ట్ర కార్యదర్శి విరేష్ దేవ్ ఆదేశాల మేరకు సిబ్బంది కళాశాల ప్రిన్సిపాల్ సత్యవతి,సిబ్బంది కి అంద చేశారు.
ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ గణేష్, వార్డెన్ చక్రపాణి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత సివిల్స్ కోచింగ్ దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగింపు

ఇన్చార్జి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి జెసి డా.ఎం జె అభిషేక్ గౌడ



**పాడేరు,పెన్ పవర్ మార్చి 12.** అల్లూరి జిల్లా ఉచిత సివిల్స్ కోచింగ్ దరఖాస్తులు స్వీకరణ ఈనెల 15వ తేదీ వరకు పొడిగించామని ఐ.టి.డి.ఏ ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం.జె అభిషేక్ గౌడ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.గిరిజన అభ్యర్థుల అభ్యర్థన మేరకు దరఖాస్తులు గడువు పొడిగించడం జరిగిందని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సివిల్స్ శిక్షణను విద్యావంతులైన గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

## సంక్షేమశాఖ మంత్రి 1/70 చట్టం పై కట్టుబడి ఉన్నామని ప్రకటించడం నిజమేనా లేక ఆదివాసులను నమ్మించి మోసం చేయడమా..????

- ఏజెన్సీలో గిరిజనేతరులకు పక్కా గృహాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే శిరీష దేవి అసెంబ్లీలో ప్రస్తావించడం తగదు
- ప్రభుత్వం1/70 చట్టం సవరణకు కుట్రలో భాగమేనా..???
- ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ.




**పాడేరు,పెన్ పవర్ మర్చి 12** రాష్ట్ర శాసనసభలో రంప చోడవరం ఎమెల్యే మిరియాల శిరీషాదేవి గిరిజనేతరులకు పక్కా గృహాలు మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని చట్టసభలో మాట్లాడడం ఆదివాసులకు ఆదివాసీ హక్కులు,చట్టాలకు ద్రోహం చేయడమేనని, ఆదివాసుల హక్కులు, చట్టాలు జోలికిస్తే సహించేది లేదని ఏ.పీ గిరిజన సమాఖ్య హెచ్చరించింది.ఏ.పీ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ పత్రిక విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ 1952 ముందు నుండి రంపచోడవరం ఏజెన్సీలో నివసిస్తున్న గిరిజనేతరులకు పక్కా గృహాలు నిర్మించుకోవడం కోసం ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని రంపచోడవరం ఎమెల్యే శిరీషదేవి అడగడం పై 1/70 చట్టం ఉల్లంఘించడమే
అవుతుందన్నారు.1/70 చట్టం పై ఇటీవల శాసనసభ స్పీకర్ ప్రకటనకు వ్యతిరేకంగా ఆదివాసులు తిరగ బడ్డారని, దీనికి ప్రభుత్వం
దిగి వచ్చిందని,రాష్ట్ర ముఖ్యమంత్రి,గిరిజన సంక్షేమశాఖ మంత్రి 1/70 చట్టం రక్షణకై కట్టుబడి ఉన్నామని ప్రకటించడం నిజమేనా లేక ఆదివాసులను నమ్మించి మోసం చేయడమా అనీవారు ప్రశ్నించారు. ఆదివాసీ ప్రజాప్రతినిధి ఆదివాసీ హక్కులు,చట్టాలు నిర్వీర్యం చేసేవిధంగా మాట్లాడడం తగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం1/70 చట్టం సవరణకు కుట్రలో భాగమేనని అనుమానించాల్సి వస్తుందని. ఎమెల్యే శిరీషదేవి మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివాసులు రాష్ట్రంలో అనేక సమస్యలతో సతమతమవుతున్నారని జీఓ నెంబర్-3 చట్టబద్ధత కల్పించాలని ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆదివాసీ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.ఆదివాసుల సమస్యల పై మాట్లాడకుండా ఏజెన్సీ షెడ్యూల్ ఏరియాలో అక్రమంగా నివసిస్తున్న గిరిజనేతరులకు పక్కా భవనాలు నిర్మించాలని ప్రభుత్వానికి కోరడం1/70 చట్టం,పెసాచట్టాన్ని ఉల్లంఘించడమేనని తక్షణమే రంప చోడవరం ఎమెల్యే మిరియాల శిరీషదేవి ఆదివాసీ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో లక్ష్మణరావు,రాజు,చంటి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## హుకుంపేటలో విజయవంతంగా పాఠశాల సముదాయాల రెండవ సమావేశం





**పెన్ పవర్ మార్చి 12** హుకుంపేటలో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ రెండవ సమావేశం జరిగింది. అన్ని యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు 105 మంది ఈ సమావేశంలో పాల్గొన్నారు. అని కాంప్లెక్స్ ఛైర్మన్ కే సువర్ణ రాజు తెలిపారు. జిల్లా ప్రాజెక్టు అధికారి సమగ్ర శిక్ష డాక్టర్ స్వామి నాయుడు స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి హాజరై వాటి యొక్క ఉద్దేశాన్ని ఉపాధ్యాయులకు వివరించారు వాటి యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రతిష్టాత్మంగా ఈ సమావేశాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ చెల్లయ్య మరియు ఈశ్వరరావు పాల్గొని ఉపాధ్యాయులకు పలు సూచనలు తెలియజేశారు

## సికిల్ సెల్ ఎనీమియా కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి




**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మార్చి 12 :** సికిల్ సెల్ ఎనీమియా కేసులపై వైద్య అధికారులు స్వయంగా పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియా కేసులు వివిధ కారణాలతో భవిష్యత్తులో ముందడుగు వేయుటకు వెనుకంజ వేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ పరంగా వారికి అనేక ప్రయోజనాలు ఉన్నాయని, వాటిని వారు పొంది మంచి ఆరోగ్యం, భవిష్యత్తు పొందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. గర్భిణీ స్త్రీల నమోదులో జాప్యం జరగరాదని ఆయన అన్నారు. అభా ఐడి వెంటనే వచ్చే విధంగా చేయాలని ఆయన పేర్కొన్నారు. మొండెంఖల్లు తదితర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో శత శాతం ప్రసవాలు ఆసుపత్రిలో చేయడం పట్ల వైద్య అధికారులను జిల్లా కలెక్టర్ అభినందించారు. అసంక్రమిత వ్యాధుల సర్వే బాగా చేపట్టాలని అన్నారు. అందులో ఆర్ ఆర్ బీ పురం వైద్య అధికారి బాగా చేయడం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. భద్రగిరి, సాలూరు, కురుపాం ఆసుపత్రుల అదనపు భవనాల పనులు త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. జిల్లాకు ఐదు అంబులెన్స్ లు, ఒక సంచార ఎక్స్ రే యూనిట్ వచ్చాయని వాటిని త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు.
జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్ భాస్కర రావు మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న వైద్య ఆరోగ్య సేవలను వివరించారు.
ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారి ఎం వినోద్, డిప్యూటీ డి.ఎం.హెచ్. ఓ లు టి జగన్మోహన రావు, పద్మజ, ఆర్ బి ఎస్ కె జిల్లా సమన్వయ అధికారి పి ఎల్ రఘు కుమార్, సహాయ మలేరియా అధికారి సూర్యనారాయణ, మలేరియా కన్సల్టెంట్ రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సాగు, విక్రయం, రవాణా చట్ట రీత్యా నేరం

- ప్రజలకు పరివర్తన - అవగాహన సదస్సు.
- మండల వ్యవసాయధికారి ఎమ్ శ్రీనివాసబాబు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 12.**గంజాయి సాగు, విక్రయం, రవాణా చెయ్యటం చట్టరీత్య నేరమని, వాటి జోలికి పోకుండా ప్రజలు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలని మండల వ్యవసాయధికారి ఎమ్ శ్రీనివాసబాబు అన్నారు. మండలంలో గల బరడ పంచాయతీ బిమిడి గ్రామంలో జిల్లా కలెక్టరు ఆదేశాలతో రైతులు, మహిళా సంఘాలు, గ్రామ పెద్దల సమక్షంలో పరివర్తన - సద్దసును బుదవారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.. గంజాయి జోలికి పోవద్దని, గంజాయి కేసుల్లో ఇరుక్కుని జీవితాలను నాశనం చేసుకోవద్దని, గంజాయి సాగు చేయటం వల్ల జరిగే నష్టాలను ప్రజలు గూర్చి వివరించారు. ప్రజలకు ఆదాయాన్ని, ఆరోగ్యాన్ని ఇచ్చే సాంప్రదాయ పంటలు, వాణిజ్య పంటలు, కూరగాయ పంటలు సాగు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులందరిచేత గంజాయి సాగుచేయమని ప్రతిజ్ఞ చేయించారు. గంజాయికి ప్రత్యామ్నాయంగా మామిడి, జీడి మామిడి, సిల్వర్ ఓక్, కాఫీ, మిరియాలు, పసుపు, అల్లం వంటి పంటల సాగుకు ప్రభుత్వం మొక్కలు, విత్తనాలు ఇవ్వాలని రెట్కతులు కోరగా అవీ ఏర్పాటుకి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ ప్రతినిధులు అద్దు, బిస్నాథ్, వెంకట్ రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాడేరు నియోజకవర్గం నుండి ఆవిర్భావ సభకు సమన్వయకర్తగా గొర్లె వీర వెంకట్ నియామకం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి 12:** పిఠాపురంలో ఈనెల 14వ తేదీన నిర్వహించనున్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గం నుండి సమన్వయకర్తగా అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గొర్లే వీర వెంకట్ ను జనసేన పార్టీ అధిష్టానం నియమించింది. పాడేరు నియోజకవర్గం నుండి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలను సమన్వయ పరుస్తూ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు తరలించటం వంటి కార్యక్రమాలను వీరు నిర్వహించాల్సి ఉంటుంది. ఈ సందర్భంగా వీర వెంకట్ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం తనను ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు పాడేరు నియోజకవర్గం నుండి సమన్వయకర్తగా నియమించినందుకు పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, అలాగే పాడేరు అసెంబ్లీ, అరకు పార్లమెంట్ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ వంపురీరు గంగులయ్యకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని వారు ఇచ్చిన బాధ్యతలను అంతఃకరణ శుద్ధితో నిర్వహిస్తానని గొర్లె వీర వెంకట్ తెలిపారు.

# అమరావతి నిర్మాణానికి రూ.64వేల కోట్ల ఖర్చు

**విజయవాడ, మార్చి 12, పెన్ పవర్:** రాజధాని నిర్మాణానికి దాదాపు రూ.64వేల కోట్లు ఖర్చవుతుందని మంత్రి నారాయణ ఏపీ అసెంబ్లీలో ప్రకటించారు. రాజధాని నిర్మాణం కోసం బహుళ పక్ష ఏజెన్సీలు, భూములు అమ్మడం,లీజుల ద్వారా నిధులు సేకరిస్తామన్నారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల్లో బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి అడిగిన ప్రశ్నకు మంత్రి నారాయణ సమాధానమిచ్చారు.అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్(ఏజీసీ)లో ఇళ్లు,భవన నిర్మాణాలు,ట్రంక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, ఎల్పీఎస్ మౌళిక సదుపాయాల అభివృద్ధి కోసం 64,721.48 కోట్లు ఖర్చవుతుందని వివరించారు. .ఈ నిధులను వివిధ రూపాల్లో సేకరించి అమరావతి నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు.బహుళ పక్ష ఏజెన్సీలు, బ్యాంకుల నుండి లోన్ లు,కేంద్ర ప్రభుత్వం నుండి గ్రాంటులను పొందడం ద్వారా అమరావతికి నిధుల సేకరిస్తున్నామని చెప్పారు. రైతులకు అభివృద్ధి చేసిన ప్లాట్లను దశల వారీగా మూడేళ్లలో అప్పగించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.2019–24 మధ్య విధానపరమైన అనిశ్చితుల కారణంగా ఈ ప్రక్రియలో జాప్యం జరిగిందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు గారి మీద నమ్మకంతో 58 రోజుల్లోనే 34 వేల ఎకరాలు రైతులు ప్రభుత్వానికి ఇచ్చారని...ప్రపంచంలోనే టాప్ 5 రాజధానిగా అమరావతి ఉండాలని ముఖ్యమంత్రి గారు ఈ ప్రాజెక్ట్ డిజైన్ చేసారని చెప్పారు.రాజధాని నిర్మాణానికి అయ్యే ఖర్చులో ప్రపంచ బ్యాంకు,ఏడీబీ కలిసి 13,400 కోట్లు రుణం ఇస్తున్నాయని చెప్పారు. ఐఈచి బ్యాంకు 5 వేల కోట్లు లోన్ ఇస్తుందని, హడ్కో నుంచి 11000 కోట్లు రుణం రెండు మూడు రోజుల్లో వస్తుందని చెప్పారు.కేంద్రం గ్రాంట్ కింద మరో 1560 కోట్లు ఇస్తుందని అమరావతి లోపల భూములు అమ్మడం,లీజు ద్వారా అలాగే జాతీయ,అంతర్జాతీయ మార్కెట్ లో తక్కువ వడ్డీకి లోన్ తీసుకోవడం ద్వారా మిగిలిన నిధులు సమీకరిస్తామని మంత్రి నారాయణ అసెంబ్లీలో తెలిపారు.అమరావతిలో 106 ప్రభుత్వ,ప్రభుత్వేతర రంగ సంస్థలు తమ కార్యాలయాలు ఏర్పాటుచేసేందుకు సిద్దంగా



ఉన్నాయన్నారు. టెండర్ల ప్రక్రియ పూర్తయి పనులు ప్రారంభించేందుకు లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ లు ఇచ్చేందుకు అథారిటీ అనుమతి తీసుకుంటున్నట్లు మంత్రి నారాయణ చెప్పారు.అమరావతిలో ట్రంక్ రోడ్లు(మెయిన్ రోడ్లు) 165 అడుగులు,185 అడుగులతో రెండేళ్లలో పూర్తి చేస్తామని చెప్పారు. ఎల్పీఎస్ రోడ్లు మూడేళ్లలో పూర్తి చేస్తామని సగానికి పైగా నిర్మాణం జరిగిన అధికారుల భవనాలు ఏడాదిన్నరలో...మిగతావి రెండేళు ,,అసెంబ్లీ,సెక్రటేరియట్,హైకోర్టు నిర్మాణాలను మూడేళ్లలో పూర్తి చేస్తామని మంత్రి నారాయణ చెప్పారు.2014–19 మధ్యలో అమరావతిలో 131 సంస్థలకు 1277 ఎకరాలు కేటాయించగా....గత ఐదేళ్లలో జరిగిన పరిణామాలతో కొన్ని సంస్థలు వెనక్కి వెళ్లిపోయాయని అన్నారు.గతంలో కేటాయించిన మొత్తం 31 సంస్థలకు 629.3 ఎకరాలు కొనసాగిస్తుండగా, రెండు సంస్థలకు 5.5 ఎకరాలు వేరొక ప్రాంతాల్లో కేటాయిస్తున్నామన్నారు.మరో 16 సంస్థలకు గతంలో చేసిన కేటాయింపుల్లో మార్పులు చేయడంతో పాటు వేరొక చోట 48.74 ఎకరాలు కేటాయించామన్నారు.మరోవైపు 13 సంస్థలకు 177.24 ఎకరాలు గతంలో చేసిన కేటాయింపులు రద్దు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. మొత్తంగా 683.6 ఎకరాలను వివిధ సంస్థలకు కేటాయిస్తూ ఈనెల 10న జరిగిన కేబినెట్ సబ్ కమిటీ భేటీలో నిర్ణయం తీసుకున్నామని చెప్పారు.అమరావతి నిర్మాణానికి 30 వేల ఎకరాలు కావాలని జగన్ గారు ఇదే అసెంబ్లీ సాక్షిగా చెప్పారని ప్రభుత్వం మారగానే ప్లేటు ఫిరాయించి మూడు ముక్కలాట ఆడి ఎక్కడా రాజధాని చేయలేదన్నారు.గత ఐదేళ్లలో రాజధాని కి భూములిచ్చిన రైతులను నానా ఇబ్బందులు పెట్టారని శాడిజంతో కక్ష సాధింపుతో ఆర్ – 5 జోన్ చేసి 50 వేల మందికి ఒక సెంట్ భూమి ఇచ్చారని వారికి కూడా ప్రత్యామ్నాయాలు ఆలోచిస్తున్నామని చెప్పారు.వేరొక చోట స్థలం కేటాయించి అమరావతి భూములను రాజధాని కోసం తీసుకుంటామన్నారు.

# యాక్షన్.. రియాక్షన్...

**తిరుపతి, మార్చి 13, పెన్ పవర్:** వైసీపీ ప్రభుత్వం యాక్షన్‌కు ఇప్పుడు ఎన్ డీఏ ప్రభుత్వం రియాక్షన్. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చెలరేగిపోయి, తమను ఇబ్బంది పెట్టిన నేతల టార్గెట్‌గా పావులు కదుపుతున్నారనేది ఓపెన్ సీక్రెట్. వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులుగా పని చేసిన వారితో పాటు పార్టీని భుజానికెత్తుకుని.. అప్పటి ప్రతిపక్ష నేతలు చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్‌పై ఇష్టమొచ్చినట్లు మాట్లాడిన నేతలపై వరుస కేసులు బుక్ అవుతున్న పరిస్థితి. ఎవరికీ మినహాయింపు ఉండదన్నట్టుగా అడుగులు వేస్తోంది కూటమి ప్రభుత్వం.లేటెస్ట్‌గా మాజీ ఎంపీ విజయసాయికి ఏపీ సీఐడీ నోటీసులు ఇచ్చింది. రాజకీయ సన్యాసం తీసుకున్నప్పటికీ ఆయనను వదిలట్లేదన్న చర్చ జరుగుతోంది. కాకినాడ పోర్టు వాటాల బదిలీ ఇష్యూలో విచారణకు హాజరుకావాలంటూ విజయసాయిరెడ్డికి ఏపీ సీఐడీ నోటీసులు జారీ చేయడం హాట్ టాపిక్‌గా మారింది.మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ తర్వాత నెక్ట్స్ ఎవరు? అన్న ప్రశ్నకు సినీ నటుడు పోసాని కృష్ణమురళి అరెస్ట్‌తో సస్పెన్స్‌కు తెరదించినట్లు అయింది. ఇప్పుడు పోసాని తర్వాత ఉమ్మడి కృష్ణా లేదా రాయలసీమ నేతలు క్యూలో ఉండొచ్చన్న టాక్ వినిపిస్తుండగా.. ఎవరి ఊహలకు అందకుండా వైసీపీ మాజీ నేత విజయసాయిరెడ్డి కేసు తెరమీదకు వచ్చింది.కాకినాడ సీపోర్టు వాటాలను బలవంతంగా లాక్కున్నారనే ఆరోపణలపై గతేడాది డిసెంబర్‌లో విజయసాయిరెడ్డిపై కేసు నమోదైంది. ఈ కేసులో ఇప్పటికే ఈడీ విచారణను ఎదుర్కొన్న విజయసాయిరెడ్డికి ఇప్పుడు సీఐడీ నుంచి పిలుపు వచ్చింది.కాకినాడ సీపోర్టు యాజమాని కేవీ రావు ఫిర్యాదుతో విజయసాయిరెడ్డితో పాటు పలువురిపై కేసు నమోదైంది. అయితే ఈ విషయంపై దర్యాప్తు సంస్థలు ఫోకస్ చేయడంతో కాకినాడ పోర్టు వాటాలు దక్కించుకున్న అరబిందో కంపెనీ సీపోర్టు వాటాలను వెనక్కి ఇచ్చింది. పెద్దల సమక్షంలో రాజీ కుదిరినా, కేసు మాత్రం వాపసు తీసుకోకపోవడంతో సీఐడీ రంగంలోకి దిగింది. దాంతో వైసీపీ మాజీ నేతకు ఉచ్చు బిగించేలా అడుగులు వేస్తోందని అంటున్నారు.వాస్తవానికి కేసు రాజీ అయిన తర్వాత పోలీసు చర్యలు ఉండవని విజయసాయి భావించినట్లు చెబుతున్నారు. కానీ వాటాలు రిటర్న్ ఇవ్వడంతోనే ఇంకా ఇరికిపోయారన్న చర్చ జరుగుతోంది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు విజయసాయిరెడ్డి చంద్రబాబుపై అడ్డగోలుగా మాట్లాడారని.. టీడీపీ నేతలను తీవ్రంగా ఇబ్బంది పెట్టారని







కూటమి నేతలు చెబుతున్నారు. కాబట్టి రాజకీయాల్లో ఉన్నా లేకున్నా అడ్డగోలుగా వ్యవహరించినోళ్లను వదిలిపెట్టే ప్రసక్తే లేదంటున్నారు.కాకినాడ సీపోర్టు కేసే కాదు.. మాజీ స్పీకర్ కోడెల కేసు కూడా..విజయసాయిరెడ్డి మెడకే చుట్టుకునేలా కనిపిస్తోంది. 2019లో కోడెల శివప్రసాదరావు సూసైడ్ చేసుకున్నారు. కోడెల ఆత్మహత్య వెనక అప్పటి వైసీపీ ప్రభుత్వం వేధింపులు ఉన్నాయని టీడీపీ నేతలు ఆరోపించారు. అలా రాజకీయ రచ్చ నడుస్తూ వచ్చింది. ఇంతలోనే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కేసు మళ్లీ లైమ్‌లైట్‌లోకి వచ్చేసింది. కోడెల ఆత్మహత్య వెనక వైసీపీ మాజీ నేత విజయసాయిరెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఉన్నారని ఆరోపిస్తూ టీడీపీ నేతలు నరసరావుపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆరేళ్ల క్రితం నాటి కోడెల కేసు ఇప్పుడు మళ్లీ జీవం పోసుకుని ఏ మలుపు తిరుగుతుందోనన్న ఉత్కంఠ కొనసాగుతోంది. రాజకీయాలకు గుడ్‌బై చెప్పినప్పటికీ కాకినాడ పోర్టు వాటాల వ్యవహారం, కోడెల కేసు విజయసాయిరెడ్డికి తలనొప్పిగా మారే అవకాశం ఉంది.ఇక వైసీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగినట్లు ఆరోపిస్తోంది కూటమి. ఈ విషయంపై ఏపీ అసెంబ్లీలో చర్చ జరిగిన తెల్లారే ఏసీబీ విచారణకు ఆదేశిస్తూ ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది. ఆడుదాం ఆంధ్రా కోసం గత ప్రభుత్వం రూ.120 కోట్లు విడుదల చేస్తే..

అందులో మేజర్ అమౌంట్ పక్కదారి పట్టినట్లు అలిగేషన్స్ చేస్తున్నారు టీడీపీ నేతలు.ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం చేపట్టినప్పుడు ఏపీ స్పోర్ట్స్ మినిస్టర్‌గా ఆర్కే రోజా ఉన్నారు. ఆమె టర్మ్‌లోనే పెద్దఎత్తున స్కామ్ జరిగిందని ఆరోపిస్తూ వస్తున్నారు కూటమి నేతలు. ఇప్పుడు ఏసీబీ విచారణతో రోజా చుట్టూ ఉచ్చు బిగించే ప్రయత్నం జరుగుతోందన్న టాక్ వినిపిస్తోంది. రోజా కూడా వైసీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు, లోకేశ్, పవన్‌పై సెటైర్లు వేయడం వంటివి గుర్తు చేస్తున్నారు.ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ అప్పుడప్పుడు ప్రెస్‌మీట్లు పెడుతూ కూటమి ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ వస్తున్నారు. ఇలా గత సర్కార్ హయాంలో చెలరేగిన వారిపై వరుస కేసులు నమోదవుతూ వస్తున్నాయి. నెక్ట్స్ టార్గెట్ ఎవరో చూడాలి మరి.

# కనీస అవసరమైన ఆధార్ కార్డుకు దూరంగా గిరిజనులు

**గిరిజనుల అభ్యున్నతిపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది**

**అసెంబ్లీలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**

**అమరావతి: పెన్ పవర్:** సర్వేపల్లి నియోజకవర్గంలోని పైనాపురం పంచాయతీలో రెండు గిరిజన కాలనీలున్నాయి.. చిన్న సంఘం కాలనీలో 88 మందికి ఆధార్ కార్డులు, 60 కుటుంబాలకు రేషన్ కార్డులు లేవు, 19 మందికి అర్హత ఉన్నా పింఛన్ రావడం లేదని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. తోటపల్లిగూడూరు మండలం మాచర్లవారిపాళెం సచివాలయం పరిధిలో మాచర్లవారిపాళెం, మల్లికార్జునపురం ఉన్నాయి..రెండు గ్రామాల్లో కలిసి 180 మందికి ఆధార్ కార్డులు లేవు. ఆధార్ కార్డులు లేక అర్హత ఉన్నప్పటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు పేదలు దూరమవుతున్నారు. కలెక్టర్ తో పాటు ఐటీడీఏ అధికారులు, ఎంపీడీఓలు, సచివాలయ ఉద్యోగులతో సమీక్ష నిర్వహించాం. సచివాలయ ఉద్యోగులు ఐదేళ్లు కార్యాలయాలకు పరిమితమై ప్రజల సమస్యలపై దృష్టి పెట్టలేదు . పేదల కోసం ఒక్కో సచివాలయం పరిధిలో 11 మందికి ప్రభుత్వం ఉద్యోగాలిస్తే ప్రజల కనీస అవసరాలను పట్టించుకోరా..అని ప్రశ్నించాం. ప్రతి ఇంటికి వెళ్లి ఆధార్ కార్డులు లేని వారి వివరాలను సేకరించడంతో పాటు వారికి ఆధార్ నంబర్ జారీ అయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించాం. సర్వేపల్లి నియోజకవర్గంలో సుమారు 40 వేల మందికి పైగా గిరిజనులున్నారు..ఆధార్ కార్డులు లేని వారిలో 90 శాతం మంది గిరిజనులే . ప్రతి పంచాయతీ

పరిధిలో 100 శాతం మంది ఆధార్ కార్డులు పొందేలా లక్ష్యం పెట్టుకుని ముందుకెళు తున్నాం. అమాయకులు, నిరక్షరాస్యులైన గిరిజనులకు ప్రభుత్వం ఇచ్చిన భూములను కూడా పెద్దలు లాగేసుకుంటున్నారు. గత ఐదేళ్లలో గిరిజనులకు జరిగిన అన్యాయాలపై విచారణ జరిపి వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు.

# వాటాల కోసం ఎమ్మెల్యే డిమాండ్

**ఒంగోలు, మార్చి 13, పెన్ పవర్:** ఏపీలో కొందరు ఎమ్మెల్యేల వ్యవహార శైలి వివాదాస్పదంగా మారుతోంది. అనవసర విషయాల్లో జోక్యం వద్దు అంటూ సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అయినా సరే కొందరు ఎమ్మెల్యేలు పెడచెవిన పెడుతున్నారు. అధినేత ఆదేశాలను పట్టించుకోవడం లేదు. తాజాగా ఓ ఎమ్మెల్యే వ్యవహార శైలి వివాదాస్పదం అవుతోంది. తన నియోజకవర్గంలో జరుగుతున్న రామాయపట్నం పోర్టు పనుల్లో తనకు వాటాలు కావాల్సిందేనని ఆ ఎమ్మెల్యే తేల్చి చెప్పారు. అయితే అందుకు ఆ కాంట్రాక్టు సంస్థ నిరాకరించడంతో తన ప్రతాపాన్ని చూపుతున్నారు. పోర్టు నిర్మాణానికి తరలిస్తున్న కంకర, ఇసుక లారీలను అడ్డగిస్తున్నారు. తప్పుడు కేసులతో వేధింపులకు దిగుతున్నారు. ప్రతి ట్రిప్పునకు వెయ్యి ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఈ వివాదం సీఎం కార్యాలయానికి చేరింది. సీఎంవో నుంచి స్పష్టమైన ఆదేశాలు వచ్చిన ఆ ఎమ్మెల్యే వెనక్కి తగ్గడం లేదు. దందాను కొనసాగిస్తుండడం హాట్ టాపిక్ అవుతోంది.రామాయపట్నం పోర్టు నిర్మాణం పై దృష్టి పెట్టింది కూటమి ప్రభుత్వం. పనులను శరవేగంగా పూర్తి చేయాలని ప్రయత్నిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో పోర్టు నిర్మాణంలో దందా జరిగింది. అది పనులపై ప్రభావం చూపింది. ఆ పరిస్థితి లేకుండా చూస్తామని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. కానీ క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి లేదు. స్వయంగా టిడిపి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సరికొత్త దందాకు దిగినట్లు టిడిపి అనుకూల మీడియాలోనే ప్రచారం ప్రారంభమైంది. పోర్టు నిర్మాణ పనుల్లో తనకు వాటా ఇవ్వాలని ఇంటూరి గత కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే అందుకు సదరు కాంట్రాక్టు సంస్థ సమ్మతించలేదు. దీంతో ఇంటూరి తన ప్రతాపాన్ని చూపడం మొదలుపెట్టారు. భయపెట్టి అయినా సరే కాంట్రాక్టు సంస్థను దానికి తెచ్చుకునేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. పోర్టు నిర్మాణాల కోసం కంకర, ఇసుక తెస్తున్న లారీలకు అడ్డం పడ్డారు. నిర్మాణానికి అవసరమైన మెటీరియల్ వెళ్లకుండా చేయడం ద్వారా నిర్మాణ సంస్థను తన దారికి తెచ్చుకోవాలన్నది ఆయన లక్ష్యంగా కనిపిస్తోంది.వాటాల కోసం పెద్ద డిమాండ్లు తెరపైకి తెచ్చారు ఇంటూరి నాగేశ్వరరావు అవి వర్కౌట్ కాకపోయేసరికి.. నయా దందాకు దిగారు. కాదంటే ఒక్కో లారీ ట్రిప్పునకు వెయ్యి రూపాయల చొప్పున తనకు చెల్లించాలని డిమాండ్ చేశారు. అయితే సదరు సంస్థ ఒప్పుకోకపోవడంతో పోలీసులను అడ్డం పెట్టుకొని లారీలను రోడ్డుపై నిలిపివేయిస్తున్నారు. తప్పుడు కేసులు పెడుతున్నారు. పోర్టు పనులు ముందుకు సాగకుండా అరాచకం సృష్టిస్తున్నారు. అయితే జిల్లాలో జరుగుతున్న ఈ దందా గురించి ప్రకాశం జిల్లా నేతలు ముఖ్యమంత్రి కార్యాలయం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. చాలామంది ఇప్పటికే నేరుగా ఫిర్యాదులు చేసినట్లు సమాచారం. దీనిపై సీఎంఓ సీరియస్ గా స్పందించింది. జిల్లా యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. అయితే ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అరాచకం మాత్రం ఆగలేదని తెలుస్తోంది. దీనిపై సీఎం చంద్రబాబు ఎలా స్పందిస్తారో చూడాలి.

# తల్లికి వందనానికి కండిషన్లు...





**నెల్లూరు, మార్చి 13, పెన్ పవర్:** కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్ను శాసనసభలో పెట్టారు. సంక్షేమ పథకాలకు కేటాయింపులు చేశారు. అయితే లేనిపోని పథకాలపై దృష్టి పెట్టకుండా.. ప్రజలకు నేరుగా లబ్ధి చేకూర్చే పథకాలు, ప్రధానమైన వాటినే అమలు చేయాలని చంద్రబాబు ఒక నిర్ణయానికి వచ్చారు.కూటమి అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతోంది. పాలనతో పాటు సంక్షేమ పథకాలపై దృష్టి పెట్టింది కూటమి ప్రభుత్వం. అయితే తొలి మూడు నెలల సొంత శాఖలపై పట్టు సాధించేందుకు మంత్రులు ప్రయత్నించారు. అదే సమయంలో కూటమి ప్రభుత్వం అమరావతి రాజధానితో పాటు పోలవరం ప్రాజెక్టుపై దృష్టి పెట్టింది. మధ్యలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు పల్లె పండుగ వంటి కార్యక్రమాలు నిర్వహణపై ఫోకస్ చేసింది. అయితే పాలన వరకు ఒకే కానీ సంక్షేమ పథకాల విషయంలో మాత్రం వెనుకబడింది. దీనిని గుర్తించిన సీఎం చంద్రబాబు ప్రజల్లో ప్రభావితం చేసే సంక్షేమ పథకాల అమలుకు నిర్ణయం తీసుకున్నారు.కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్ను శాసనసభలో పెట్టారు. సంక్షేమ పథకాలకు కేటాయింపులు చేశారు. అయితే లేనిపోని పథకాలపై దృష్టి పెట్టకుండా.. ప్రజలకు నేరుగా లబ్ధి చేకూర్చే పథకాలు, ప్రధానమైన వాటినే అమలు చేయాలని చంద్రబాబు ఒక నిర్ణయానికి వచ్చారు. సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల అభిమానాన్ని చూరగొనాలని చంద్రబాబు స్ట్రాంగ్ గా డిసైడ్ అయినట్లు సమాచారం. ముఖ్యంగా తల్లికి వందనం పథకాన్ని అమలు చేసి.. కూటమి ప్రభుత్వం పట్ల ప్రజల్లో సానుకూలత మార్చుకోవాలని చంద్రబాబు భావిస్తున్నట్లు సమాచారం. దీనిపై ఇప్పటికే అంతర్గత సర్వేలు కూడా పూర్తి చేసిన చంద్రబాబు ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలోనే పథకాన్ని అమలు చేయాలని చూస్తున్నారు.వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అమ్మ ఒడి పేరిట పథకాన్ని అమలు చేసేవారు. ఇంట్లో ఒక పిల్లాడికి మాత్రమే పథకం వర్తింపజేశారు. ఏటా చదువుకు ప్రోత్సాహం కింద పదిహేను వేల రూపాయల మొత్తాన్ని అందించేవారు. అయితే తొలి సంవత్సరం వెయ్యి రూపాయలు కోత విధించారు. తరువాత ఏడాది రెండు వేల రూపాయలు తగ్గించేశారు. అయితే తాము అధికారంలోకి వస్తే ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంత మంది చదువుకు 15000 రూపాయల చొప్పున అందిస్తామని హామీ ఇచ్చారు చంద్రబాబు. ఇప్పుడు ఆ హామీ అమలు చేసేందుకు సిద్ధపడుతున్నారు. అయితే ఈ పథకం అమలు చేస్తే ప్రజల్లో ఒక రకమైన మార్పు ఖాయమని.. కూటమి ప్రభుత్వం పట్ల సానుకూలత కూడా వస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఇప్పటికే అభివృద్ధి పనులు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. గ్రామాల్లో మౌలిక వసతులకు పెద్ద పీట వేస్తూ పనులు చేపడుతున్నారు. ఇంకోవైపు అమరావతి రాజధాని నిర్మాణ పనులు ఊపందుకుంటున్నాయి. ఒకవైపు అభివృద్ధి చూపిస్తూనే.. ఇంకోవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తే పాజిటివ్ రావడం ఖాయమని చంద్రబాబు బలంగా నమ్ముతున్నారు. అందుకే ఎంత కష్టమైనా ప్రధాన సంక్షేమ పథకాలను అమలు చేయాలని చూస్తున్నారు. మరి ఇందులో ఎంతవరకు సఫలీకృతం అవుతారో చూడాలి.

# నష్టాల్లో ఐటీ స్టాక్స్...

**ముంబై మార్చి 13, పెన్ పవర్:** భారత ఐటీ కంపెనీల షేర్లు నష్టాల్లో ట్రేడ్ అవుతున్నాయి. అమెరికా మార్కెట్లు సోమవారం కుప్పకూలడంతో దేశీయ టెక్ స్టాక్స్ పై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతోంది. డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార టారిఫ్‌ల ప్రకటన, అమలుతో అమెరికాలో మాంద్యం వస్తుందనే కొత్త భయాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో అక్కడి స్టాక్ మార్కెట్లో పడిపోతున్నాయి. అలాగే అమెరికా మాంద్యంలోకి వెళ్లే అవకాశం ఉందా అన్న ప్రశ్నకు ట్రంప్ సమాధానం దాటవేయడం ఇన్వెస్టర్లను తీవ్ర భయాందోళనకు గురి చేస్తోంది. అగ్రరాజ్యంలో ఆర్థిక వృద్ధి మందగించిన క్రమంలోనే డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధానికి తెరలేపారు. ఈ క్రమంలో స్టాక్ మార్కెట్లపై తీవ్ర ప్రతికూల పడుతోంది. అమెరికా స్టాక్ మార్కెట్ల పని తీరుపైనే భారత ఐటీ స్టాక్స్ ఆధారపడి ఉంటాయి.అమెరికా వృద్ధి నెమ్మదించినట్లయితే భారత ఐటీ కంపెనీల రెవెన్యూ పడిపోతుంది. అందుకే భారత ఐటీ కంపెనీల షేర్లపై ప్రతికూల ప్రభావం పడుతుంది. మంగళవారం నాటి ట్రేడింగ్ సెషన్‌లో ఐటీ స్టాక్స్ నష్టాల్లో ట్రేడయ్యాయి. నిఫ్టీ ఐటీ సూచీ 2.2 శాతం తగ్గి 36,826 పాయింట్ల స్థాయికి పడిపోయింది. 2024, జులై తర్వాత ఈ స్థాయికి పడిపోవడం ఇదే తొలిసారి. నిఫ్టీ ఐటీ సూచీలో ఉన్న 10 స్టాక్స్ నెగిటివ్ గానే ట్రేడయ్యాయి. అత్యధికంగా ఇన్ఫోసిస్ కంపెనీ షేర్లు 3.2 శాతం మేర పడిపోయాయి. విప్రో, టెక్ మహీంద్రా, ఎల్ అండ్ టీ, కోఫోర్జ్ వంటి కంపెనీల షేర్లు 1 నుంచి 2 శాతం మేర క్షీణత నమోదు చేశాయి. ఫాక్స్ న్యూస్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ అమెరికాలో మాంద్యం ముప్పు పొంచి ఉందా? అని అడగగా.. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సమాధానం చెప్పలేదు. ఇన్వెస్టర్లంతా ట్రంప్ అనుసరిస్తున్న వాణిజ్య విధానాలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కెనడా, మెక్సికో, చైనా దేశాలపై ప్రతీకార సుంకాలు పెంచడం కన్స్యూమర్ డిమాండ్ తగ్గిస్తోంది. కార్పొరేట్ పెట్టుబడులు సైతం తగ్గుముఖం పడతాయి. ఈ ఆందోళన క్రమంలో అమెరికా స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలు నమోదు చేస్తున్నాయి.

3 నెలల్లో 20 శాతం తగ్గిన నిఫ్టీ ఐటీ సూచీ

అమెరికా ఆర్థిక వృద్ధి మందగమనం, మాంద్యం భయాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఐటీ స్టాక్స్ భారీగా అమ్మేస్తున్నారు. నిఫ్టీ ఐటీ సూచీ మూడు నెలల్లోనే దాదాపు 20 శాతం మేర పడిపోయింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల కోత ఆలస్యం చేస్తుందనే అంచనాలు సైతం ఐటీ స్టాక్స్ పై ప్రతికూల ప్రభావం చూపిస్తున్నాయి.

# పాంటింగ్ నేను ఓపెనింగ్‌కు రెడీ.. బ్యాటింగ్ ప్రాక్టీస్‌లో చాహల్ బిజీ




**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా లెగ్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ ప్రస్తుతం ఐపీఎల్ 2025 సీజన్ కు సిద్ధమవుతున్నాడు. టీమిండియాలో చోటు కోల్పోయినా ఐపీఎల్ లో చాహల్ అద్భుతంగా రాణిస్తున్నాడు. మరో 10 రోజుల్లో జరగబోయే ఐపీఎల్ లో సత్తా చాటేందుకు సిద్ధంగా ఉన్నాడు. మూడు సీజన్ లుగా రాజస్థాన్ రాయల్స్ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించిన ఈ లెగ్ స్పిన్నర్.. రానున్న సీజన్ కోసం పంజాబ్ కింగ్స్ తరపున ఆడనున్నాడు. ఇందులో భాగంగా బ్యాటింగ్ ప్రాక్టీస్ లో బిజీగా మారిపోయాడు. అదేంటి చాహల్ బ్యాటింగ్ ప్రాక్టీస్ చేయడం ఆశ్చర్యంగా అనిపించినా అసలు విషయమేంటో ఇప్పుడు చూద్దాం. పంజాబ్ కింగ్స్ తరపున తొలిసారి ఆడబోతున్న చాహల్ బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తూ షాక్ ఇచ్చాడు. సోమవారం(మార్చి 10) తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక పోస్ట్‌ను షేర్ చేశాడు. ఈ వీడియోలో చాహల్ బ్యాటింగ్ చేస్తూ కనిపించాడు. ప్రత్యర్థి బౌలర్, వికెట్ కీపర్‌తో బ్యాటింగ్ గురించి చర్చిస్తున్నాడు. తన ఇన్‌స్టాగ్రామ్ లో "పాంటింగ్ ఓపెనింగ్ స్లాట్ ఏమైనా ఖాళీగా ఉందా.. నేను సిద్ధంగా ఉన్నాను". అని సరదాగా రాసుకొచ్చాడు. చాహల్ బ్యాటింగ్ ప్రాక్టీస్, అతని పోస్ట్ కు నవ్వు తెప్పించే విధంగా ఉన్నాయి. 2025 ఐపీఎల్ సీజన్ లో బలంగా కనిపిస్తున్న పంజాబ్ కింగ్స్ కు సరైన ఓపెనర్లు లేరు. ఒక ఓపెనర్ గా ప్రబు సిమ్రాన్ సింగ్ ఉన్నా.. అతనితో పాటు మరో ఓపెనర్ లేకపోవడం విశేషం. ఈ నేపథ్యంలో చాహల్ పెట్టిన పోస్ట్ వైరల్ గా మారుతుంది. ఐపీఎల్ లో ఇప్పటివరకు అత్యధిక వికెట్లు పడగొట్టిన రికార్డ్ చాహల్ పేరిట ఉంది. 160 మ్యాచ్ ల్లో 205 వికెట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. యల్ చరిత్రలో 200 వికెట్లు పడగొట్టిన తొలి బౌలర్ గా సరికొత్త రికార్డు నెలకొల్పాడు. 2025 ఐపీఎల్ మెగా ఆక్షన్ లో చాహల్ ను రూ.18 కోట్లకు పంజాబ్ కింగ్స్ సొంతం చేసుకుంది. ఈ లెగ్ స్పిన్నర్ పై పంజాబ్ కింగ్స్ భారీ అసలు పెట్టుకుంది.

# స్మిత్, ఫిలిప్స్‌లను వెనక్కి నెట్టి.. ఐసీసీ అవార్డు సొంతం చేసుకున్న గిల్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా యంగ్ ప్లేయర్ శుభమాన్ గిల్ అరుదైన ఘనత సాధించాడు. ఫిబ్రవరి నెలలో ఇంగ్లాండ్ తో జరిగిన వన్డే సిరీస్?లో అద్భుతంగా రాణించడంతో బుధవారం (మార్చి 12) గిల్?ను ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు వరించింది. ఈ అవార్డు కోసం ఆస్ట్రేలియా బ్యాటర్ స్టీవ్ స్మిత్, న్యూజిలాండ్ బ్యాటర్ ఫిలిప్స్ పోటీ పడగా వీరిద్దరినీ టీమిండియా వన్డే వైస్ కెప్టెన్ వెనక్కి నెట్టి అవార్డు సింథమ్ చేసుకున్నాడు. ఫిబ్రవరి నెలలో గిల్ అత్యద్భుతంగా రాణించాడు. ఈ నెలలో ఐదు వన్డేలాడిన గిల్ 94.19 స్ట్రైక్ రేట్‌తో 406 పరుగులు చేశాడు. అతని యావరేజ్ 100 కి పైగా ఉండడం విశేషం. ఇంగ్లాండ్ పై భారత్ 3-0 తేడాతో సిరీస్ గెలుచుకోవడంలో గిల్ దే ప్రధాన పాత్ర. ఈ సిరీస్ వరుసగా మూడు వన్డేల్లో 50 కి పైగా స్కోర్లు చేశాడు. నాగ్‌పూర్‌లో జరిగిన తొలి మ్యాచ్ లో 87 పరుగులు.. రెండో వన్డేలో కటక్‌లో 60 పరుగులు.. చేసిన గిల్ అహ్మదాబాద్ వేదికగా జరిగిన మూడో వన్డేలో సెంచరీ బాదాడు. ఈ మ్యాచ్ లో కేవలం 102 బంతుల్లోనే 112 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ తో పాటు, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు సొంతం చేసుకున్నాడు.

గిల్ ఇదే ఫామ్ ను ఛాంపియన్స్ ట్రోఫీలోనూ కొనసాగించాడు. బంగ్లాదేశ్ తో జరిగిన తొలి మ్యాచ్ లో 101 పరుగులు చేసిన ఈ టీమిండియా ఓపెనర్.. ఆ తర్వాత చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ పై 46 పరుగులు చేశాడు. ఓవరాల్ గా ఫిబ్రవరి నెలలో గిల్ ఐదు ఇన్నింగ్స్ ల్లో ఒక సెంచరీతో పాటు మూడు హాఫ్ సెంచరీలు చేశాడు. గిల్‌కు ఇది మూడో ఐసీసీ పురుషుల ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు కావడం విశేషం. గతంలో 2023 జనవరి, సెప్టెంబర్‌లలో రెండుసార్లు ఈ అవార్డును గెలుచుకున్నాడు.

# ఆస్ట్రేలియా,ఇంగ్లాండ్ బాటలో ఐరిష్.. ఆఫ్ఘనిస్తాన్‌తో సిరీస్ రద్దు చేసుకున్న ఐర్లాండ్



**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ లో ఆఫ్ఘనిస్తాన్ కు మరో బ్యాడ్ న్యూస్. ఐర్లాండ్ క్రికెట్ ఆఫ్ఘనిస్తాన్ టూర్ ను రద్దు చేసుకుంది. ఆర్థిక కారణాలను చూపుతూ ఆఫ్ఘనిస్తాన్ తో జరగాల్సిన సిరీస్ ను రద్దు చేస్తున్నట్టు ఐర్లాండ్ క్రికెట్ ప్రధాన ప్రకటన చేసింది. సిరీస్ నుంచి తప్పుకొని ఐర్లాండ్ షాక్ ఇవ్వడం సంచలనంగా మారింది. చాలామంది రాజకీయ కారణాలే అని చర్చించారు. గతంలో ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా జట్లు ఆఫ్ఘనిస్తాన్ తో జరగాల్సిన సిరీస్ ను రద్దు చేసుకున్నాయి. మహిళా స్వేచ్ఛ, అమ్మాయిల విద్య, ఉద్యోగాలపై తాలిబన్ ప్రభుత్వం ఆంక్షలు విధించిన నేపథ్యంలో ఆ సిరీస్ ను బహిష్కరిస్తున్నట్లు క్రికెట్ ఆస్ట్రేలియా తెలిపింది.

ఇంగ్లాండ్ కూడా ఇదే కారణాన్ని చూపిస్తూ ఆఫ్ఘనిస్తాన్ తో సిరీస్ రద్దు చేసుకుంది. అయితే క్రికెట్ ఐర్లాండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ వారెన్ డ్యూట్రోమ్ ఆఫ్ఘనిస్తాన్‌తో ఆడకపోవడానికి ఆర్థికపరమైన కారణాలేనని స్పష్టం చేశారు. షెడ్యూల్ ప్రకారం ఐర్లాండ్ ఒక టెస్ట్, మూడు వన్డేలు, మూడు టీ20 మ్యాచ్ లు ఆడాల్సి ఉంది. రానున్న సమ్మర్ లో ఐర్లాండ్ బిజీ షెడ్యూల్ కారణంగా కూడా ఈ మల్టీ ఫార్మాట్ సిరీస్ రద్దు చేసుకున్నట్టు తెలుస్తుంది. మే 21 నుంచి ఐర్లాండ్ వెస్టిండీస్ తో మూడు వన్డేలు, మూడు టీ20 మ్యాచ్ లు ఆడనుంది. ఐర్లాండ్ వైదొలగడంతో ఆఫ్ఘనిస్తాన్ కు ప్రస్తుతం అంతర్జాతీయ మ్యాచ్‌లు లేకుండా పోయాయి.

ప్రస్తుత క్రికెట్ లో ఆఫ్ఘనిస్తాన్ అగ్ర శ్రేణి జట్లలో ఒకటిగా మారుతోంది. ఆ జట్టు సాధిస్తున్న పురోగతి అద్భుతం. 2024 టీ20 వరల్డ్ కప్ లో అగ్ర జట్లకు షాకిస్తూ సెమీ ఫైనల్ కు చేరుకుంది. ఇటీవలే ఛాంపియన్స్ ట్రోఫీలో ఇంగ్లాండ్ ను ఓడించి సెమీస్ రేస్ లో నిలిచింది. అంతకముందు భారత్ వేదికగా జరిగిన 2023 వన్డే వరల్డ్ కప్ లో సెమీస్ కు దగ్గరకు వచ్చింది.

# అల్లు అర్జున్ - అట్లీ.. సినిమా ఎలా ఉండబోతోందంటే?



శ్రియా శరణ్ తన తాజా ఇన్‌స్టాగ్రామ్ స్నాప్‌షాట్‌లలో అందాలను ఆరబోసింది






దేవియాని శర్మ యొక్క తాజా లుక్ సింప్లిసిటీ శక్తివంతమైనదని రుజువు చేస్తుంది

ఇటీవల కాలంలో పాన్ ఇండియా సినిమాల స్థాయి పూర్తిగా మారిపోయింది. ఇక మామూలు మాస్ కమర్షియల్ సినిమాలతో ప్రేక్షకులను ఆకట్టుకోవడం కష్టమవుతోంది. భారీ బడ్జెట్, విభిన్న కథ, ఊహించని మేకింగ్ స్టైల్ తప్పకుండ ఉండాలి. ముఖ్యంగా దర్శకులు ఇప్పుడు కథకు తగ్గట్లుగా కొత్త ప్రపంచాన్ని సృష్టించేందుకు ఎక్కువ సమయం కేటాయిస్తున్నారు. అదే రూట్లో మరో కాంబినేషన్ కూడా రెడీ అవుతోంది.

రాజమౌళి 'బాహుబలి' కోసం మహిష్మతిని సృష్టించాడని, ప్రశాంత్ నీల్ 'కేజీఎఫ్' లో గోల్డ్ ఫీల్డ్ మాఫియాను చూపించాడని, అదే ట్రెండ్ సలార్, దేవర సినిమాల వరకూ కొనసాగింది. ఇప్పుడు ఇదే తరహాలో అల్లు అర్జున్ - అట్లీ సినిమా కూడా రూపొందబోతోందనే టాక్ ఫిల్మ్ నగర్‌లో వినిపిస్తోంది. ఈ భారీ ప్రాజెక్ట్‌ను జూన్ లో లాంచ్ చేసి, 2026 ఆగస్ట్ లో రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. అంటే, ఈ సినిమా షూటింగ్ కోసం ఏడాది సమయం వెచ్చించబోతున్నారు. చూస్తుంటే అట్లీ ఇప్పటి వరకు చేసిన సినిమాలకు పూర్తిగా భిన్నంగా ఉండేలా, విభిన్నమైన స్క్రిప్ట్ సిద్ధం చేసుకుంటున్నట్లు స్పష్టమవుతోంది. పక్కా కమర్షియల్ మేకర్‌గా పేరు తెచ్చుకున్న అట్లీ, ఈసారి తన మార్క్ స్టైల్‌ను 'కేజీఎఫ్' లేదా 'దేవర' తరహాలో మాస్ లెవెల్‌కు తీసుకెళ్లబోతున్నట్లు తెలుస్తోంది. 'జవాన్'తో బాలీవుడ్‌ను శాసించిన అట్లీ, ఇప్పుడు టాలీవుడ్‌లో మునుపెన్నడూ లేని స్కేల్‌లో సినిమా చేయాలని పట్టుదలగా ఉన్నట్లు సమాచారం.

ఈ సినిమా గురించి బయటకు వస్తున్న అప్‌డేట్ ప్రకారం, ఒక కొత్త ప్రపంచాన్ని సెటప్ చేసేలా కథను డిజైన్ చేసినట్లు సమాచారం. కథలో కొత్త వాతావరణాన్ని రూపొందించేందుకు గ్రాండ్ సెట్స్, హైటెక్ విజువల్స్, యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో అట్లీ సినిమాను ప్లాన్ చేస్తున్నట్లు టాక్. బన్నీ కోసం హై ఇంటెన్సిటీ క్యారెక్టర్ డిజైన్ చేయడం మాత్రమే కాకుండా, స్టైల్, లుక్ పరంగా కూడా కొత్తగా కనిపించేలా ఫుల్ మేకోవర్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. పాన్ ఇండియా సినిమా కావడం వల్ల, ఇందులో తమిళ, హిందీ పరిశ్రమల నుండి సీనియర్ నటులను తీసుకోవడానికి కూడా స్క్రిప్ట్ రీ డిజైన్ జరుగుతోందని సమాచారం. ఇప్పుడు బన్నీ - అట్లీ కాంబినేషన్ కూడా అదే తరహాలో ప్రేక్షకులను ఊహించని దిశగా తీసుకెళ్లేలా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఫ్యూచరిస్టిక్ యాక్షన్ డ్రామా, ఒక రివోల్యూషనరీ కథ, పీరియాడిక్ యాక్షన్ డ్రామా అనే మూడు ప్రధాన కథాంశాలతో ఈ సినిమా ఉండొచ్చని ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది. ఈ సినిమా కోసం బడ్జెట్ పరంగా కూడా భారీ స్థాయిలో ఖర్చు చేయబోతున్నట్లు టాక్. బన్నీ క్రేజ్, అట్లీ ట్రాక్ రికార్డ్‌ను బట్టి ఈ సినిమా 400-500 కోట్ల బడ్జెట్‌తో రూపొందించే అవకాశం ఉందని సమాచారం. ఇప్పటికే 'పుష్ప 2'తో బన్నీ మార్కెట్ 1800 కోట్లకు పైగా వసూళ్లు సాధించే స్థాయికి వెళ్లింది. దీంతో, ఈ సినిమా తర్వాత ఇంకో మెట్టు పైకి వెళ్లేలా బన్నీ ప్లాన్ చేస్తున్నాడు. ఈ లెవెల్‌లో సినిమాకు హైప్ క్రియేట్ చేయాలంటే, కేవలం స్టోరీ, యాక్షన్ మాత్రమే కాకుండా, అట్లీ ప్రత్యేకమైన మాస్ కమర్షియల్ ట్రీట్మెంట్ కూడా ఉండాలి. మరి అట్లీ ప్లానింగ్ ఏ లెవెల్లో ఉంటుందో చూడాలి.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com